03-01Pg1exHMNWJQE:Layout 1 1/3/23 12:38 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 334, పేజీలు : 10+6 వెల : 6.50

**12న యువశక్తి బహిరంగసభ: పవన్**

**కెసిఆర్ పార్టీ ఆంధ్రలోకి వస్తే అభాసుపాలు: పేర్ని నాని** 5లో



## పెద్ద నోట్ల రద్దుపై సుప్రీం వి'భిన్న' తీర్పు

# సబబే.. కాదు!

### బెంచిలోని నలుగురు జడ్జిలు సమర్థించగా, సరికాదన్న ఒక్కరు



**నిర్ణయంలో చట్టపరమైన, రాజ్యాంగ పరమైన లోపాల్లేవు: ధర్మాసనం**

**ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ దాఖలైన 58 పిటిషన్లు**

**గెజిట్ నోటిఫికేషన్‌తో నోట్ల రద్దు న్యాయం కాదన్న జస్టిస్ నాగరత్న**

**న్యూఢిల్లీ, జనవరి 2:** 2016 నవంబరు 8న పెద్దనోట్లను రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ నిర్ణయం చెల్లుతుం దని ఐదుగురుసభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సోమవారం ప్రకటించింది. ఇక ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనంలో నలుగురు న్యాయమూర్తులు కేంద్ర ప్రభుత్వ నిర్ణ యాన్ని సమర్థిస్తే బెంచ్‌పై ఏకైక మహిళా న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న విభేదించారు. డీమోనిటైజేషన్ నిర్ణయంలో ఎలాంటి చట్టపరమైన, రాజ్యాంగ పరమైన లోపాలు లేవని ధర్మాసనం పేర్కొంది. కాకపోతే రద్దయిన రూ.500, రూ.1000 నోట్లు మార్పిడి చేసుకునేందుకు కల్పించిన 53 రోజుల విండో సహేతుకంగా లేదని సుప్రీంకోర్టు పేర్కొంది.
1978 డీమోనిటైజేషన్ సమయంలో రద్దు చేసిన నోట్ల మార్పిడికి 3 రోజుల సమయం ఇచ్చిన, దాన్ని మరో 5 ≫2

# ప్రత్యామ్నాయ స్థలాల్లో ఇళ్లు



**కోర్టు వివాదాలతో ఇళ్ల నిర్మాణం జరగని వారికోసం చర్యలు**

**గృహ నిర్మాణానికి రూ.6,543 కోట్లు**

**నాణ్యతపై ల్యాబ్‌లలో పరీక్షలు**

**సమీక్ష జరిపిన సిఎం జగన్**

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో కోర్టు వివిధ వలన నిలిచి పోయిన నిర్మాణం ఆగిన ఇళ్ళకు తక్షణం ప్రత్యామ్నయాలను వెంటనే చూడాలని ఏపీ సీఎం జగన్మో హనరెడ్డి తెలిపారు.ఆ ప్రాంతాల్లో ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో టిడ్కో ఇళ్ళు కాకుండా గృహనిర్మాణం కోసం రూ.6,543కోట్లు వ్యయం చేసినట్లు ఆయన అధికారుల నివేదికను అనుసరించి వెల్లడించారు.జగనన్న ఇళ్ళకు కీలకంగా విద్యుత్తు,మంచినీటి సదుపాయం, డ్రైనేజీ వ్యవస్థ కచ్చితంగా అందుబాటులో ఉండాలన్నారు.ఈ మూడు సదుపాయాలతో పాటు గృహాలను నిర్మించే ఆవాసిత ప్రాంతాల్లో ఒక ఊర్లో ఉండే అన్ని సదుపాయాలుం డాలన్నారు. గృహ నిర్మాణ శాఖపై సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.టిడ్కో ఇళ్ళ నిర్మాణం గురించి ఆయన అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో జగనన్న ఇళ్ళ నిర్మాణం మరింత వేగవంతగా, మంచి నాణ్యతతో జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హనరెడ్డి స్పష్టం చేసారు.ఇళ్ళ నిర్మాణ సందర్భంలో లబ్ది దారులతో అధికారులు అందుబాటులో ఉంటూ గృహం నిర్దిష్ట దశకు రాగానే విద్యుత్తును అందివ్వాలన్నారు.మనం ఇస్తా మన్న నిర్దిష్ట వ్యవధిలో లబ్దిదారులకు ఇళ్ళను అందిం చాలన్నారు.ఇళ్ళులేని వారందరికి ఇళ్ళు ఇవ్వడమే ఈ కార్య క్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మనం అనుకున్నట్లుగానే మొదటి ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్య వేక్షణను నిర్వహించాలన్నారు.లేఅవుటుల్లో పర్యటన సం దర్భంగా వెళ్ళిన అధికారులు ఇళ్ళ నిర్మాణంపై ప్రగతిని సమీ క్షించాలన్నారు.ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకునే అవ కాశం ఉంటుందని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు.ఇళ్ళ నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేస్తేనే లబ్దిదారులకు మనమీద నమ్మకం కలుగుతుందన్నారు.ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం,విద్యుత్తు.మురుగునీటి పారుదల అనుకూలత ఉండాలన్నారు.ఆప్షన్-3ని ఎంపిక చేసుకున్న లబ్దిదారులు ఇళ్ళ నిర్మాణంపై దృష్టి పెట్టాలన్నారు. వారికి లేఅవుట్లు వారిగా ప్రాధాన్యత పరంగా పనులు గుర్తించి. అనుకున్న సమయానికి ఆ పని పూర్తయ్యేలా చూడాలన్నారు. దీని వల్ల ఇళ్ళ నిర్మాణంలో చెప్పుకోగదగ్గ ప్రగతి కనిపిస్తోం దన్నారు.ఇళ్ళ నిర్మాణం నాణ్యతలో ఎలాంటి రాజీవద్దు అన్నారు.ప్రతి దశలోను నాణ్యతా నిర్ధారణ పరీక్షలు జరగాల న్నారు. ఇళ్ళ నిర్మాణంలో క్వాలిటీని నిరంతరం పాటించడ ానికి ఎస్ఎస్‌పీలను అందుబాటులో ఉంచాలన్నారు.గ్రామ సచివాలయాల్లో ఉన్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ సేవలను విస్తృతంగా వాడుకోవాలన్నారు. ఇళ్ళ నిర్మాణంలో క్వాలిటీ ప్రమాణాలు పాటించే విషయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ఇళ్ళు పూర్తయ్యే సరికి మూడు రకాల మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు. విద్యుత్తు, మంచినీరు, డ్రైనేజీ సదుపాయాలు తప్పని సరిగా ఉండాలన్నారు.మిగిలిన మౌలిక సదుపాయాలను వృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.ఈ పనులకు సంబంధించి ఇప్పటికే డీపీఆర్‌ల సిద్ధం అయ్యాయని సమావేశంల అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో డిసెంబర్ కల్లా 1,10,672 మంది మొదటి విడుత లబ్దిదారులకు టిడ్కో ఇళ్ళు అప్పగిస్తామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ఇప్పటికే 40,576 మంది లబ్దిదారులకు టిడ్కో ఇళ్ళను అప్పగించినట్లు వివరించారు.వచ్చే ఏడాది మార్చి నాటికి మరో విడుత టిడ్కో ఇళ్ళను 1,10,968మందికి అప్పగిస్తామన్నారు. మొదటి విడుతలో ఇళ్ళను అందించిన వారికి రిజిస్ట్రేషన్ దాదాపు పూర్తయిందన్నారు.పూర్తి మౌలిక సదుపాయాలతో టిడ్కో ఇళ్ళను అందించాలని,రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.పేదలకు ఇళ్ళ నిర్మాణంలో ఎటువంటి అవినీతికి.అవకతవకలకు తావు లేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. టిడ్కో ఇళ్ళ నిర్వహణ బాగుండాలన్నారు.టిడ్కో ఇళ్ళను పట్టించుకోకపోతే మురికివాడలుగా మారే అవకాశం ఉందన్నారు. అందువలన ఏ రకంగా ఇళ్ళను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలన్నారు.ఈ విషయంలో అధికారుల పూర్తి దృష్టి పెట్టాలన్నారు.అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంపై అధికారులతో మాట్లాడుతూ విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.దాదాపు 63 లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్తమవుతు న్నట్లు వివరించారు.విశాఖలో ఇచ్చిన 1.24లక్షలఇళ్ళ నిర్మాణం ప్రారంభానికి సిద్దమవుతున్నట్లు అధికారులు ≫2

## ఎయిర్‌పోర్టుల్లో నిలిచిన కార్గో సేవలు

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, విశాఖ, రాజమహేంద్రవరం సహా దేశంలోని 20 విమా నాశ్రయాల్లో సరకురవాణా సేవలు జనవరి1 నుంచి నిలిచిపోయాయి. అనుమతులను పునరుద్ధరించుకోవాలంటూ బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ ఆరునెలలు కిందట సూచించినప్పటికీ సంబంధిత అధికారులు తగిన రీతిలో స్పందించలేదు. దీంతో బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ సరకు రవాణా సేవలను ఆపేస్తున్నట్లు ప్రకటించింది.దీంతోసరకురవాణాకు తీవ్ర విఘాతం ≫2

# బిఆర్‌ఎస్‌లోకి మరికొందరు!



బిఆర్‌ఎస్‌లోకి రావెల కిశోర్‌బాబును ఆహ్వానిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

**రైతులకు ఉచిత విద్యుత్, దేశమంతా దళితబంధు**

**అధికారంలోకి వస్తే రెండేళ్లలో వెలుగు, జిలుగుల భారత్**

**విశాఖ ఉక్కును కేంద్రం అమ్మితే బిఆర్‌ఎస్ తిరిగి తీసుకొస్తుంది**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి2:** బిఆర్ఎస్ అంటే తమాషా కోసమో,దేశంలో ఒక మూల కోసమో,ఒక రాష్ట్రం కోసమో కాదని, బిఆర్ఎస్ ఈజ్ ఫర్ ఇండియా అని ఆ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. కచ్చితంగా లక్ష కి.మీ. ప్రయాణమైనా తొలి అడుగుతోనే ప్రారంభమవుతుందని, లక్ష్య శుద్ధి,సంకల్ప శుద్ధి ఉంటే సాధించలేనిదంటూ ఏమీ ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలో మానవ జీవితంలో అనేక పర్యాలయాఉ ఆ ఆవిషయాలు రుజువయ్యాయని వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఏపికి చెందిన మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు,మాజీ ఐఎఎస్ తోట చంద్రశేఖర్, మాజీ ఐఆర్ఎస్ చింతల పార్థసారథితో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా సిఎం కెసిఆర్ ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపిపై తీవ్రమైన విమర్శలు సంధించారు. ఇదే సమయంలో ఏపీ రాజకీయాలపై ప్రస్తావన చేశారు. మీది ప్రైవేటైజేషన్ విధానమైతే, మాది నేషనలైజేషన్ విధానమని అంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేస్తే తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ నేషనలైజ్ చేసి ప్రజలకు అందిస్తామన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే రెండేళ్లలో 24గంటల విద్యుత్‌ను ఇచ్చి వెలుగు జిలుగుల భారత్ చేస్తామన్నారు. దేశమంతా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని, బిఆర్ఎస్ అధికార మిస్తే దేశ మంతా దళిత బందు అమలు చేస్తామని పేర్కొన్నారు,, దేశం మొత్తం రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం అసాధ్యమేమీ కాదని, 1.45లక్షల కోట్లతో దేశమంతా రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వొచ్చని తెలిపారు.దేశంలో ఏటా 25లక్షల మందికి చొప్పున దళితబంధు ఇస్తామని, దేశంలో ఉన్న ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ≫5



తోట చంద్రశేఖర్‌ను బిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

## బిఆర్‌ఎస్ ఎపి సారథి తోట చంద్రశేఖర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి2:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్‌ను నియమిస్తూ బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు,తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటన చేశారు. రావెల కిశోర్ జాతీయ స్థాయిలో పని చేయాల్సిన వ్యక్తి అని తెలిపారు. పార్థసారథి సేవలు కూడా ఉపయోగించుకుంటామని తెలిపారు. బిఆర్ఎస్ విస్తరణ కోసం మంచి వజ్రాలు దొరికాయని భావిస్తున్నామని, వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంచి పనిని చేసుకుంటున్నామని తెలిపారు.
ఏపీలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా బిఆర్ఎస్‌లో చేరేందుకు ≫2



**వైకుంఠ ఏకాదశి వేళ....**

## స్వర్ణరథంపై శ్రీనివాసుడు

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియల్లో దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి సోమవారం ఉదయం బంగారురథంపై ఉభయదేవేరులతో కలసి ఊరేగారు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువే శ్రీనివాసుడుగా తిరుమలకొండపై ఆవిర్భవించాడనే పురాణాల కథనంతో స్వర్ణాభూషితఅలంకృతుడై ధగధగమెరిసే ఆభరణాలతో ఉదయం వేళ బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు భక్తుల గోవిందనామస్మరణల నడుమ స్వర్ణమయమైన రథం ఆలయం వద్దనుంచి బయలుదేరింది. భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ, పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు.దారుకుడు ఆయన సారధి. ఈ రథంమీద పయమినిస్తూన్న శ్రీమలయప్ప స్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు.

స్వర్ణరథాన్ని మహిళాభక్తులు లాగారు. ఈ స్వర్ణరథంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డుసభ్యులు,ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మం, జెఇఓ సదాభార్గవి, సివిఎస్ఓ నరసింహకిశోర్, మహిళాభక్తులు పాల్గొన్నారు. నేటి ఉదయం వైకుంఠద్వాదశి పర్వదినాన స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు.



## జోగయ్య దీక్ష విరమణ

**పవన్ అభ్యర్థనను ఆమోదించిన జోగయ్య**

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** కాపు రిజర్వేషన్ల సాధన కోసం దీక్షకు దిగిన మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్యకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఫోన్ చేసారు.ఆయన పక్కనే ఉన్న వైద్యులకు హరిరామ జోగయ్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.కాపు రిజర్వేషన్ల కోసం 85 ళ్ళ వయస్సులో జోగయ్య దీక్ష చేస్తున్నారని,ఆయన ఆమరణ దీక్షపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ ≫2

## రాష్ట్రమంతా 'ముక్కోటి' సందడి

**విజయవాడ, జనవరి2 ప్రభాతవార్త ప్రతినిధి:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. స్వామివారిని దర్శించుకోవడానికి తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు.వేకువ జామునే శ్రీమన్నారాయున్ని ఉత్తరద్వార దర్శనం చేసుకోవ డానికి భక్తులు తహ,తహలాడారు.ఆ వివిధ రూపాల్లో శేషశయున్ని సందర్శించి ఆధ్యాత్మికంగా తన్మయం చెందారు.అనంతనానంత అలౌకికాను భూతిని పొందారు.ఇహలోకంలో ఇంతకన్నా గొప్ప భాగ్యమేముంటందంటూ మురిసిపోయారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో వివిధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పలు దేవాల యాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దీంతో భక్తులు వైష్ణవాలయాలకు పోటెత్తారు. వేకువ జామునుంచే ఆలయాల వద్ద భారీగా వరుసలు కట్టారు.ఎక్కడెక్కడో కొండలపైన,చాటున వేంచేసి ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి. శ్రీనరసింహ స్వామిని భక్తులు సందర్శించుకున్నారు,ఎక్కడ ఏ రూపంలో నారాయణుడు అవతరించాడో,అక్కడ భక్తులు స్వామి అనుగ్రహం కోసం ఎదురుతెన్నులు కాచారు.ఆ ఆలయాల్లో స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం నిమిత్తం వేంచేయింపచేయించిన తరువాత ఆయనను దర్శించుకున్నారు.కృష్ణా జిల్లాల్లోని తిరుమలగిరి,వేదాద్రి,మంటాడ, విజయవాడ లబ్బీపేట, నందిగామ, పల్లగిరి, గుడివాడ, జగ్గయ్యపేటలో శ్రీవెంకటేశ్వరుని ఆలయాలు,చన్నకేశవ స్వామి ఆలయాల్లో భక్త జనసందోహంతో కలకలలాడాయి. గుంటూరు జిల్లాల్లోని చన్నకేశవస్వామి ఆలయాలు, సీతానగరం, మంగళగిరి ప్రాంత ≫2



**ఏకాదశి పర్వదినాన స్వామివారి ఉత్తరద్వార దర్శనం కోసం బారులు తీరిన భక్తజనం**



**ఎపిలో బిఆర్‌ఎస్‌ను గెలిపిస్తే**

## పోలవరం పూర్తిచేస్తాం

**తిరుమలలో సంచలనవ్యాఖ్యలు చేసిన తెలంగాణ మంత్రి మల్లారెడ్డి**



**తిరుమల, జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించలేదని, పోలవరం పూర్తికాలేదని అయితే ఆంధ్రలో బిఆర్ఎస్‌ను గెలిపిస్తే తెలంగాణలో కాళేశ్వరం తరహాలో పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని తెలంగాణ మంత్రి మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పార్టీకి దేశవ్యాప్తంగా మంచిస్పందనలభిస్తోందన్నారు. ఎనిమిది సంవత్సరాల కాలంలో తెలంగాణలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్‌పార్టీని ఆదరిస్తున్నారని, 2024లో ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్ఎస్ నుంచి 175నియోజకవర్గాలలో పోటీ చేయడం ఖాయమన్నారు. అంతేగాక విజయం సాధించడం కూడా ఖాయమనే నమ్మకాన్ని వ్యక్తంచేశారు మంత్రి మల్లారెడ్డి. ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్ఎస్ విస్తరణపై బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ గురిపెట్టారని, ఇవాళ రాష్ట్రానికి చెందిన పలువురు నేతలు, మాజీమంత్రి రావెల కిశోర్‌బాబుతోబాటు విశ్రాంత ఐఎఎస్ తోట చంద్రశేఖర్ తెలంగాణ భవన్‌లో కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశం ఇప్పటికీ రాజకీయ పార్టీలకు అస్తవ్యస్తంగా ఉందని, అయితే ఏపికి ప్రత్యేకహోదా ఇచ్చేదిలేదని పలు సందర్భాల్లో పార్లమెంట్ వేదికగా కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం స్పష్టంచేసిందన్నారు. అయితే తాము అధికారంలోకి వస్తే ఏపికి ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తిచేస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతోందన్నారు. అయితే పోలవరం ప్రాజెక్టు పూర్తి బిఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని మంత్రి మల్లారెడ్డి తిరుమలలో సోమవారం ఉదయం మీడియాతో సంచలన వ్యాఖ్యలు చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలేశుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్న మంత్రి ఆలయం వెలుపల సంచలన వ్యాఖ్యలు చేయడం రాష్ట్రఅధికార, ప్రతిపక్షపార్టీల్లో కలవర పెట్టేలా మారింది.



నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రిని అభినందించిన మంత్రులు బొత్స,రోజా,జోగి,ఆదిమూలపు

# సీఎం కార్యాలయంలో మంత్రుల సందడి

**విజయవాడ.జనవరి2.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ కార్యాలయంలో సోమవారం సందడి వాతావరణ నెలకొంది.నిన్న వివిధ కారణాల వలన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపని మంత్రులు ఈ రోజు సీఎం జగన్‌ను కలుసుకుని అభినందనలు తెలిపారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు,మిఠాయిలు, జ్ఞాపికలు అందించారు.మం త్రులు బొత్స సత్యనారాయణ, ఆర్కె రోజా, జోగి రమేష్, ఆదిమూలపు సురేష్‌లు సీఎం జగన్‌ను కలుసుకున్నారు.ఈ నూతన సంవత్సరం మన ప్రభుత్వంపై అనేక కీలక బాధ్యతలను ఉంచుతుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.పెన్షన్ వారోత్స వాలను ఘనంగా నిర్వహించడంతో పాటుగా,గడప,గడపకు కార్యక్రమాలను బాధ్యతగా పూర్తి చేయాలన్నారు. విపక్షనేత నిర్లక్ష్యం వలన చోటు చేసుకుంటున్న దురదృష్టకర సంఘటనల్లో బాధితులుగా ఉన్నవారిని మనం రాజకీయాలకతీతంగా ఆదుకోవాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులతో మానిటరింగ్ చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి,ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యనిర్వాహక ప్రధానకార్యదర్శిగా ఉన్న సమీర్ శర్మ సీఎం జగన్‌ను కలుసుకుని అభినందించారు. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించారు.



జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకున్న విద్యుత్తు సంస్థల అధికారులను అభినందిస్తున్న సీఎం జగన్

# జాతీయ స్థాయి అవార్డులు అభినందనీయం: సీఎం జగన్

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తును సమర్ధవంతంగా వినియోగిస్తున్న ఇంధనశాఖాధికారులను ఏపీ సీఎం వైఎస్ జగన్ అభినందించారు. విద్యుత్తు సమర్ధవినియోగంలో ఇంధన శాఖ మూడు జాతీయ స్థాయి అవార్డులను గెలుచుకుంది.డిల్లీలో తాజాగా జరిగిన 15వ ఎనర్షియా అవార్డుల ప్రధానోత్సవంలో ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డెవలప్‌మెంట్ విషయంలో ఏపీ దేశంలోనే అత్యుత్త_మ రాష్ట్రంగా నిలిచినందుకు పురస్కారాన్ని అందుకుంది.దేశంలోనే అత్యుత్తమ ట్రాన్స్‌మిషన్ యుటిలిటీగా ఏపీ ట్రాన్స్‌కో ఎంపికైంది. న్యూ, రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఉత్తమ పునరుత్పాదక అవార్డును గెలుచుకుంది.ఈ మూడు అవార్డులను ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ బి.శ్రీధర్, ఎన్ఆర్ఈడీసీఏపీ వీసీ,ఎండీ ఎస్.రమణారెడ్డి, ట్రాన్స్‌కో జెఎండీ(హెచ్ఆర్‌డి), ఐ,పృధ్వితే, ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పద్మాజనార్దన్ రెడ్డి తదితరులు సీఎం జగన్ చూపించారు.ఈ సందర్భంగా అధికారుల అసాధారణ ప్రతిభకు అవార్డులు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,ఏపీ ట్రాన్స్‌కో జేఎ ండీ విజిలెన్స్ బి.మల్లారెడ్డి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# సబబే.. కాదు!

రోజులకు పెంచినట్లు పేర్కొంది. నోట్ల రద్దుకు సవాలు చేస్తూ 58 వ్యాజ్యాలు దాఖలు కావడం విశేషం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదంటూ దీన్ని కొట్టివేయాలని పిటిషనర్లు కోరారు. ఇది జరిగిపోయిన నిర్ణయం కనుక, ఈ విషయంలో స్పష్టమైన ఉపశమనం ఇవ్వలేనప్పుడు కోర్టు ఈ వ్యవహారంపై నిర్ణయం తీసుకోరాదని ప్రభుత్వం వాదించింది. గడియారాన్ని వెనక్కి తిప్పడం లేదా పగలగొట్టిన గుడ్డును తిరిగి పూర్వపు స్థితి తీసుకురావడంలా ఉందని పేర్కొంది. జస్టిస్ ఎస్ ఏ నజీర్ ఆధ్వర్యంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం డిసెంబరు 7వ వాదనలు పూర్తి చేయగా, శీతాకాల సెలవుల విరామం తర్వాత తీర్పు ప్రకటించింది. విమర్శకులు డీమోనిటైజేషన్ పెద్దగా సక్సెస్ కాలేదని పేర్కొంటున్నారు. కానీ ఇది చక్కని నిర్ణయమని, నల్లధనం, ఉగ్రవాదులకు నిధులుఅందడం, నల్లధనం, పన్నుల ఎగవేతను నిరోధించడం ఈ నిర్ణయం వెనుక ప్రధానలక్ష్యాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వం నల్లధనాన్ని నియంత్రించేందుకు ప్రత్యామ్నాయాలను పరిశీలించలేదని కేంద్ర మాజీ ఆర్థికమంత్రి చిదంబరం పేర్కొన్నారు. ఆర్థిక విధానపరమైన నిర్ణయాలపై న్యాయవ్యవస్థ సమీక్షను అమలు చేయరాదన్న అభిప్రాయాన్ని ఆర్‌బిఐ తరపు న్యాయవాది కోర్టు ముందు వాదనలు వినిపించారు.

దీనిపై కోర్టు స్పందిస్తూ, ఆర్థిక నిర్ణయం అని చెప్పి న్యాయవ్యవస్థ తన చేతులు కట్టుకుని కూర్చోదన్నారు. పార్లమెంటులో ప్లీనరీ బిల్లు ఆమోదించిన తర్వాత చేయాల్సిందిపోయి ఒక గెజిట్‌నోటిఫికేషన్‌తో పెద్దనోట్లరద్దును అమలుకు తెచ్చారని జస్టిస్ నాగరత్న పేర్కొ న్నారు. 86శాతం చెలామణిలో ఉన్న కరెన్సీనోట్లు 500, వెయ్యిరూపాయల నోట్లను రద్దుచేయడం వివక్షతతో కూడినదని భావించవచ్చునేదన్నారు. దీనివల్లనే సామాజిక ఆర్థిక పరంగా కొన్ని వర్గాలకు తీవ్ర విఘాతం కలిగిందని ఆమె వాదించారు. ఇక నలుగురు న్యాయమూర్తులు తరపున జస్టిస్ బిఆర్‌గవాయ్ తీర్పునువదివారు. బెంచ్‌పై ఇతర న్యాయ మూర్తులు ఎస్ అబ్దుల్ నజీర్, ఎఎస్ బోపన్న, వి.రామసుబ్రహ్మణి యన్‌లు ఆర్థిక విధివిధానాలపై న్యాయ పరంగా పరిమితులైన సమీక్ష మాత్రమే ఉంటుందని చెప్పారు. నిపుణుల అభిప్రాయాలను కొట్టిపారేయలేమని, రికార్డులప్రకారంచూస్తే ఎలాంటి తప్పులు లోపాలు కనిపించలేదని, ఆర్‌బిఐ ఆరునెలలముందే సంప్రదించిన తర్వాతమాత్రమే నిర్ణయం ప్రకటించారని ధర్మాసనం వాదించింది. ఆర్‌బిఐ చట్టంప్రకారం ప్రభుత్వానికి అన్ని సిరీస్‌ల నోట్లు రద్దుచేసే అధికారాలు లేవని, కేవలం ఒక్కసిరీస్‌ను రద్దుచేసేందుకు మాత్రమే కాదని బెంచ్ వెల్లడించింది. అయితే ప్రభుత్వం ఆ నోటిఫికేషన్ విడుదలచేసిన తర్వాత మాత్రమే 2016లో పెద్దనోట్లరద్దుచేసిందన్నారు. ఆర్థిక విధివిధానాల్లో కోర్టు పరిధి పరిమితమే అయినప్పటికీ ఈ విధానం సవ్యంగాలేని వెతుకులాట లేదా ఆనాటి విధానంలోని ఉన్నది న్యాయవ్యవస్థవిధానని జస్టిస్ నాగరత్న అన్నారు. ప్రభుత్వంనుంచి కాకుండా ఆర్‌బిఐ సెంట్రల్‌బోర్డునుంచి ఈ పెద్దనోట్ల రద్దువిధానం అమలుకావాలని ఆమె సూచించారు. పార్లమెంటులో బిల్లు ఆమోదం లేకుండానోట్ల రద్దు ఎలా చేస్తారని, పార్లమెంటు అంటేనే ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమని జస్టిస్ నాగరత్న అన్నారు. పెద్దనోట్లరద్దులో కేంద్ర బ్యాంకు స్వతంత్ర విధానంతో లేదని ఆమె పేర్కొన్నారు. 86శాతం చెలామణిలో ఉన్న నోట్లను రద్దుచేయడంవల్ల ఆర్థిక సంక్షోభాన్ని తీసుకువచ్చిందని, నోట్ల కొరత తీవ్రంగా ఎదురయింద న్నారు. ఆర్‌బిఐ చట్టం కూడా ,చెలామణిలోని అన్నిసిరీస్‌ల నోట్లను రద్దుచేయవచ్చని ఎక్కడా చెప్పలేదన్నారు. అయితే పెద్దనోట్ల రద్దును తాము ప్రశ్నించడంలేదని, అందుకు చేపట్టిన విధానమే లోపభూయిష్టంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

# ప్రత్యామ్నాయ స్థలాల్లో ఇళ్లు

సీఎం జగన్‌కు తెలిపారు.అధికారులు త్వరలో నిర్మాణాన్ని ముందుగా చెప్పినట్లు అధికారులు ప్రారంభించి పూర్తి చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ళ నిర్మాణంలో ఎటువంటి అవినీతికి,అవకతవక లకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ల్యాండ్ సర్వేని పూర్తి చేయడంతో పాటే తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు.సర్వేకు సంబంధించి డేటా భద్ర తపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు,సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాల కల్పనతో పాటు మురుగునీటి పారుదల వ్యవస్థ,మంచినీటి సదుపాయం.అందుబాటులో విద్యా,వైద్యవంటి సౌకర్యాలు అత్యావసర ఏర్పాటు కావాలన్నారు.ఇటుకల తయారీ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ. 30,691కోట్లను వ్యయమవుతుందన్నారు. ఇందుకు అను గుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు. మొత్తంకాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ(అం డర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను,అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం, పారి శుధ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని . సీఎం జగన్ అన్నారు..ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు. కాలనీ లంటే ఇళ్ళు సమూహం ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్ళగా అభివృద్ధి చేయాలన్నారు.ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు. ఇవి ముమ్ముడు గ్రామాలు,నగరపంచా యతీలుగా అభివృద్ధి చెందే విధంగా చర్యలుండాలన్నారు.ప్రతి కాలనీలో విద్యాసంస్థ.విలేజ్ క్లినిక్, బస్‌టాప్,ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. మార్కెట్ నిర్మాణం ఉండాలన్నారు. ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, పుర పాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి వై.శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ఎస్‌సీఎస్ జి.సాయిప్రసాద్,ఇంధనశాఖ ఎస్‌సీఎస్ కె.విజయానంద్, ఏపీ టీడ్కో ఎండీసిహెచ్ శ్రీధర్. సీసీఎల్ఏ కార్యదర్శి ఇంతియాజ్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ జీ,లక్ష్మీషా, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎండి దీవాన్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్టుల్లో నిలిచిన కార్గో సేవలు

కలుగుతోంది. విశాఖ,విజయవాడల్లోని ఆస్పత్రులకు వచ్చే అత్యవసర మందులు ఆగిపోయి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.తక్షణం కార్గోసేవలు పునరుద్దరణ చేయాలని ఆయా ఫార్మసీ విభాగాలు అడుగుతున్నాయి.క్యాన్సర్ తదితర వ్యాధులకు కార్గో ద్వారా మందులు వస్తుంటాయి.ఈ పరిస్థితులు దృష్ట్యా బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ సరకు రవాణా సేవలను కొనసాగింపచేయాలని కోరుతున్నారు.

# బిఆర్‌ఎస్ ఎపి సారధి తోట చంద్రశేఖర్

సిద్దంగా ఉన్నారని కెసిఆర్ తెలిపారు. వీరి చేరికల సందర్భంగా సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ప్రసంగించారు. తోట చంద్రశేఖర్ వారి కర్తవ్య నిర్వహణలో పూర్తిగా విజయం సాధించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. వారు విజయం సాధిస్తారని, నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉందని తెలిపారు. సంక్రాంతి మరునాడు నుంచి తట్టుకోలేనంత ఒత్తిడి వస్తుందని,వండర్‌ఫుల్‌గా మనం పురోగమించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆశ్చర్యపరిచే చేరికలు త్వరలోనే ఉంటాయని, ఆదివారంనాడు చాలా సేపు మాట్లాడి ఒక పంథా వేసుకున్నామని, ఆ దిశగా పురోగమించేందుకు జాతీయ స్థాయిలో రావెల కిశోర్ పనిచేస్తారని తెలిపారు. చాలా గొప్పవారు కూడా ఫోన్లు చేశారని, ఏపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఫోన్లు చేస్తున్నారని, మీరు సిట్టింగ్ కదా అని అడిగితే మేం ఫిట్టింగ్ లేమని చెబుతున్నారని పేర్కొన్నారు. ఏపీలో పార్టీ బరువు,బాధ్యత చంద్రశేఖర్‌పై ఉంటుందని, వారికి పరిపాలన అనుభవం ఉందని, అవకాశం కలిగిందన్నారు. ఇక తడాఖా చూపించడమే తరువాయి అని కెసిఆర్ పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**3-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ
ద్వాదశి రా.10-40; కృత్తిక సా.05-49
శేష వర్జ్యం ఉ.07-00
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## చిరిగిన చొక్కాతో టిడిపి కేంద్రానికి దెందులూరు మాజీ ఎంఎల్‌ఎ చింతమనేని

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** దెందులూరు మాజీ ఎంఎల్‌ఏ చింతమనేని ప్రభాకర్ నాటకీయ పరిణామాల నడుమ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.తనపై పోలీసులు నిర్దాక్షిణ్యంగా దాడి చేసారని. ఇందుకు భారీ రిటర్న్ గిఫ్ట్ ఉంటుందని హెచ్చరించారు.చింతమనేని పుట్టిన రోజు మంగళవారం జరుగుతుంది. ఈ సందర్భంగా బ్లడ్ శాంపిల్స్ ఇచ్చేందుకు భారీగా తన అనుచరులతో ఏలూరు ఆస్పత్రికి వచ్చారు.అయితే అప్పటికే కాపునేత చోగొండి హరిరామ జోగయ్య ఆ ఆస్పత్రిలోకి చికిత్స నిమిత్తం పోలీసులు చేర్పించారు.చింతమనేని తన అనుచరులతో లోనికి తీసుకుని వెళ్తుండగా పోలీసులు కొద్ది సేపు ఆగాలని కోరారు.అయితే చింతమనేని వారి వాగ్వాదానికి దిగి లోపలకు అనుచరులతో దూసుకుని వెళ్ళేందుకు సిద్దపడటంతో తోపులాట జరిగింది.దీంతో ఆయన చొకా z చిరిగింది.పరిస్ధితి ఉద్రిక్తంగా మారడంతో చింతమనేని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఆయన కొద్ది సేపు పోలీసు స్టేషన్‌కు తరలించారు.అక్కడ కొద్ది సేపు ఉంచి వదిలేసారు.స్టేషన్ నుంచి చింతమనేని విజయవాడ శివారుల్లోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి చేరుకుని మీడియాతో మాట్లాడారు.తనపై దాడికి జగన్‌రెడ్డి కళ్ళలో ఆనంద చూడటానికి పోలీసులు పాల్పడ్డారన్నారు. పోలీసులు గుర్తు పెట్టుకోవాలని వారికి ఇంతకింత బదులిస్తానన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే చింతమనేనికి పట్టిన గతిపడుతుందనే అంశాన్ని ఉదాహరణగా చూపాలని పోలీసులు ప్రయత్నించారన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి నూకలు చెల్లాయని హెచ్చరించారు.

# జోగయ్య దీక్ష విరమణ

చేసారు.ఆయన ఆరోగ్య పరిస్దితి ఆందోళనకరంగా ఉందని అందువలన జోగయ్యతో ప్రభుత్వం చర్చలు చేపట్టాలని సూచించారు.అప్పటికి పాలకొల్లులో జోగయ్య దీక్షను పోలీసులు భగ్నం చేసి ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అయితే జోగయ్య వైద్యులకు సహకరించలేదు.ఆయనకు బలవంతంగా ద్రవాహారం ఇచ్చేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలకు సహకారం లభించలేదు.ఈ పరిణామాల తరువాత పవన్ ఫోన్లో ఇచ్చిన సలహాను అనుసరించి దీక్ష విరమించినట్లు సమాచారం.అయితే ఆయన ఆరోగ్య స్దితి సరిగ్గా లేకపోవడంతో పోలీసుల సమక్షంలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# రాష్ట్రమంతా 'ముక్కోటి' సందడి

ల్లోని వైష్ణవాలయాల్లోను,వెంకటేశ్వరస్వామి,చెన్నకేశవస్వామి ఆలయాల్లోను భక్తులు వేకువ జాము నుంచే స్వామివారిని దర్శించుకున్నారు.తిరుమలేశుని తొలిగడప దేవుని కడప ఆలయానికి భక్తులు పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుంచే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. వైకుంఠ ద్వారం వద్ద గరుడ వాహనంపై శ్రీవారు భక్తులను కటాక్షించారు. కోవిడ్ కొత్త వేరియంట్ వస్తుందనే సమాచారం నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ద్వారక తిరుమలలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్తర ద్వారం వైపు నుండి లభించిన స్వామి,అమ్మవార్లు ప్రత్యేక పూలంకృత శేషసయనులై భక్తులుకు దర్శనమిచ్చినట్లు తెలియవచ్చింది.ఈ సమాచారాన్ని అనుసరించిస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను భక్తులు భారీగా దర్శించుకుంటున్నారు. క్యూలైన్లన్నీ గోవింద నామ స్మరణలతో మారుమోగుతున్నాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. అర్ధరాత్రి దాటిన తర్వాత అర్చకులు శాస్త్రోక్తంగా వైకుంఠ ద్వారాన్ని తెరిచియుంచారు. సోమవారం తొలి గంటల నుంచి ప్రముఖుల దర్శనాలు ప్రారంభమయ్యాయి. లభించిన సమాచారాన్ని అనుసరించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే,ఏపీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఆర్కె రోజా,ఉషశ్రీ,మేరుగ నాగార్జున, తెలంగాణా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్, గంగుల కమాలకర్,శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తు జస్టిస్ రవీంద్రబాబు, జస్టిస్ రవినాథ్ తిల్హారి కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకున్నారు. 3 వేల మంది ప్రముఖులు వైకుంఠ ద్వార దర్శనానికి హాజరైనట్లు తితిదే చైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఉత్తర ద్వార దర్శనానికి ఉదయం 4 గంటల నుంచి సాధారణ భక్తులకు టోకెన్లు జారీ చేశారు. ముక్కోటి ఏకాదశి నేపథ్యంలో తిరుమలలో స్వర్ణరథోత్సవంతో సహా అనేక సంప్రదాయక ఉత్సవాలు చోటు చేసుకున్నాయి. అన్నవరంలోని సత్యనారాయణస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా సత్యనారాయణ స్వామిని ఉత్తరద్వారం దిశగా భక్తులు దర్శించుకుంటున్నారు శేషపానుపుపై సత్యనారాయణస్వాఇ అనంతలక్ష్మి సత్యవతి అమ్మవార్లు ఉత్తర ముఖంగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈ సందర్భంగా విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాదిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఉత్తర ద్వారం గుండా అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. సింహాచల వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు సిద్ధమైంది. పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. కోవిడ్ నియమాలు అనుసరించి భక్తులు దర్శనం చేసుకునేలా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవస్థాన చైర్మన్ సంచయిత గజపతి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులతో పాటు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడుతోంది. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ అధికారులు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఉదయం 3.30 గంటల నుంచే భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దరి ్శంచుకున్నారు. కోవిడ్ కారణంగా అధికారులు ఆలయంలో శంఖుతీర్ధం నిలిపివేశారు. 60 సంవత్సరాల వృద్ధులు, 10 సంవత్సరాల లోపు పిల్లలను గుడిలోకి అనుమతించలేదు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. లబ్బీపేట వెంకటేశ్వరస్వామి, జిల్లాల్లోని ముఖ్య ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా స్వామి వార్లను భక్తులు దర్శించుకుని తరిస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాల్లోని ద్వారక తిరుమల,కాళ్ళ,భీమవరంతో సమా వివిధ ప్రాంతాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా చేరుకున్నారు.మొత్తమ్మీద రాష్ట్రంలోని వైష్ణవాలయాలన్నింట భక్తుల రాకతో సందడి వాతావరణం నెలకొంది.

## వార్తాఫలం

**మేషం:** విదేశీ ప్రయాణ సూచనలున్నాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**వృషభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. మొండి బకాయిలు వసూలవుతాయి.

**సింహం:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు. గృహ యోగం.

**కన్య:** ఆలోచనలు ఫలిస్తాయి. ఆకస్మిక ధన యోగం. ప్రముఖులతో పరిచయం.

**తుల:** ప్రారంభించిన పనులు వాయిదా. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.


**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** దేవాలయాలు సందర్శిస్తారు. శత్రువులు మిత్రులవుతారు. ఖర్చులధికం.

**కుంభం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 66.53 కోట్లు
మరణాలు-66.98 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 173
మరణాలు - 2

**తెలంగాణలో**
తాజా కేసులు- 14
మృతులు -0

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:02/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 372633
2nd Prize Rs.7000/- 45170
3rd Prize Rs.3500/-
00111 04339 20110 25650 43376
43378 43917 52650 66927 90321
4th Prize Rs.200/-
1425 1525 1536 2078 4085 7148 7471
7594 7793 8930
5th Prize Rs.100/-
0437 1954 2221 2895 3814 4329 4552
5269 5665 8866
6th Prize Rs.50/-
0096 2022 3200 4809 6269 7470 9442
0567 2087 3407 5041 6345 7562 9513
0602 2147 3419 5274 6377 7720 9610
0624 2163 3450 5292 6439 7726 9675
0796 2475 3521 5295 6502 7851 9734
1059 2506 3655 5408 6649 7888 9822
1343 2512 3822 5518 6731 8014 9843
1432 2542 3842 5670 6805 8170 9899
1442 2594 3859 5683 6852 8193 9954
1551 2691 3965 5695 7031 8375 9964
1648 2716 3971 5744 7054 8684
1703 2771 4110 5746 7080 9120
1714 2981 4240 5945 7377 9220
1798 3028 4455 6191 7389 9289
1799 3032 4766 6261 7401 9314

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 829250
2nd Prize Rs.7000/- 41395
3rd Prize Rs.3500/-
10749 34572 37057 43543 43905
44709 46534 62778 79574 84654
4th Prize Rs.200/-
0582 1728 3752 4842 5487 5859 6987
6994 8521 8986
5th Prize Rs.100/-
1140 1336 1820 5015 5502 5686 5697
5917 6340 9840
6th Prize Rs.50/-
0013 0975 2352 3290 4684 6674 8634
0046 1065 2414 3319 4791 6737 8746
0063 1078 2605 3385 4811 6844 8866
0174 1271 2683 3387 4874 6947 8874
0283 1276 2746 3455 5115 7279 8910
0290 1473 2789 3531 5213 7307 8925
0291 1474 2796 3554 5453 7340 9067
0363 1796 2850 3982 5700 7452 9456
0445 1829 2880 4067 5835 7579 9546
0535 1897 3004 4070 5903 7682 9748
0614 2018 3026 4205 6008 7735
0817 2143 3069 4320 6049 7853
0871 2230 3070 4499 6461 7879
0921 2278 3114 4537 6566 8088
0936 2291 3276 4583 6629 8347

## ROSA DEER ROYAL MONDAY
DrawDate on:02/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 281112
2nd Prize Rs.7000/- 25000
3rd Prize Rs.3500/-
02237 04846 14216 37716 37911
39708 44307 74690 80697 95862
4th Prize Rs.200/-
1215 1696 4511 5101 5621 6020 6472
7713 8731 9481
5th Prize Rs.100/-
1051 1584 1921 3777 4890 5485 5695
5717 8158 9730
6th Prize Rs.50/-
0211 1923 3463 4695 5797 7389 8903
0286 1933 3667 4807 5939 7396 8960
0523 1940 3714 4850 5996 7475 8994
0539 2078 3870 4873 6015 7916 9172
0661 2248 3943 4915 6283 7949 9331
0688 2413 4074 5056 6284 8106 9448
0720 2414 4081 5148 6600 8192 9453
1152 2431 4108 5291 6674 8387 9743
1174 2496 4332 5302 6695 8582 9808
1512 2511 4404 5469 6721 8672 9914
1528 2603 4501 5533 6908 8708
1563 2661 4531 5535 6986 8821
1572 3019 4563 5624 7280 8832
1759 3036 4664 5647 7329 8863
1814 3369 4675 5765 7353 8864

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 916720
2nd Prize Rs.7000/- 04465
3rd Prize Rs.3500/-
00133 07886 10911 18595 29938
36901 46229 71824 83215 87736
4th Prize Rs.200/-
0295 0792 0954 2774 3323 7721 7923
8699 9016 9842
5th Prize Rs.100/-
1563 2113 3196 3367 3865 4006 5766
6360 7654 8560
6th Prize Rs.50/-
0054 1422 2738 4941 6136 7827 8956
0082 1570 2872 4966 6157 7993 9001
0198 1626 3177 5137 6271 8129 9155
0449 1729 3419 5167 6318 8148 9248
0471 1746 3474 5225 6374 8238 9421
0796 1782 3582 5229 6389 8322 9439
0808 1916 3973 5288 6424 8472 9481
0927 1942 4148 5443 6775 8530 9516
0971 1945 4190 5630 6891 8539 9585
0997 2000 4340 5697 6984 8549 9665
1076 2042 4490 5714 7306 8551
1298 2060 4496 5892 7342 8569
1323 2379 4646 5895 7354 8713
1359 2471 4856 6004 7591 8778
1417 2495 4931 6121 7667 8937

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:02/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 156167
2nd Prize Rs.7000/- 25343
3rd Prize Rs.3500/-
05639 29354 38624 40776 49767
68301 76809 89379 89830 97770
4th Prize Rs.200/-
0715 2892 3626 3953 4751 6001 6756
7066 8102 9439
5th Prize Rs.100/-
0659 0689 1653 1983 2216 3435 3636
5905 7721 9855
6th Prize Rs.50/-
0093 1763 3061 4762 5921 7274 9255
0213 1989 3200 4764 5974 7530 9358
0495 2063 3462 4851 5975 7552 9368
0571 2131 3468 4915 6030 8036 9406
0744 2187 3603 5152 6114 8213 9429
0767 2198 3638 5173 6224 8242 9535
1123 2315 3641 5228 6229 8294 9576
1156 2440 3671 5398 6358 8312 9589
1158 2480 3690 5447 6536 8402 9639
1185 2517 3943 5498 6587 8668 9752
1340 2567 4245 5563 6619 8815
1392 2579 4268 5576 6654 9177
1622 2623 4597 5656 6723 9178
1644 2844 4609 5708 6982 9228
1749 2851 4659 5804 7259 9229

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 523425
2nd Prize Rs.7000/- 01758
3rd Prize Rs.3500/-
13258 14704 17849 18218 22513
37503 55966 66573 77410 97237
4th Prize Rs.200/-
2599 3703 4629 4636 6922 7040 8364
8698 9074 9637
5th Prize Rs.100/-
0368 0703 3194 5248 6562 6587 7540
7603 9050 9271
6th Prize Rs.50/-
0034 1375 3458 4683 5958 7463 9170
0094 1412 3490 4702 5960 7555 9183
0174 1837 3506 4730 6009 7557 9219
0211 2072 3513 4848 6022 7728 9258
0412 2091 3540 4925 6107 7746 9312
0414 2346 3581 5029 6150 7814 9354
0463 2400 3593 5053 6406 7869 9373
0729 2577 3653 5148 6451 7924 9439
0835 2664 3826 5229 6565 7938 9641
0889 2723 4171 5326 6640 8052 9736
0993 2755 4222 5343 6733 8189
1025 2967 4364 5370 6767 8266
1167 2980 4418 5449 6862 8575
1311 3088 4425 5628 7036 8790
1333 3184 4545 5703 7255 8996

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:02/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 276245
2nd Prize Rs.7000/- 38076
3rd Prize Rs.3500/-
21904 33013 51699 59172 59244
59710 60737 64154 65184 84599
4th Prize Rs.200/-
1615 1998 2347 2408 2944 4250 4503
5075 8462 8772
5th Prize Rs.100/-
1914 3909 4707 7703 8089 8139 8617
9066 9075 9672
6th Prize Rs.50/-
0023 1842 3419 4417 5394 7625 9207
0030 1951 3428 4460 5457 7802 9411
0038 2258 3586 4479 5638 7835 9469
0049 2259 3625 4491 5806 7853 9556
0086 2702 3765 4497 5845 7941 9587
0349 2712 3810 4509 6155 8013 9601
0357 2787 3820 4727 6465 8077 9805
0739 2870 3854 4756 6644 8186 9853
0755 2896 4027 4769 6817 8369 9900
0876 2910 4040 4804 7056 8417 9996
0900 2940 4078 4807 7113 8463
0949 3039 4118 4906 7145 8580
0986 3082 4155 4915 7149 8680
1420 3165 4233 5042 7187 8962
1831 3324 4370 5218 7377 9194

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 341985
2nd Prize Rs.7000/- 30327
3rd Prize Rs.3500/-
00480 06609 33808 48226 52017
55331 78011 78618 79380 92458
4th Prize Rs.200/-
0412 2028 3387 5362 5470 5948 6056
6305 8054 9082
5th Prize Rs.100/-
0209 3501 4006 6668 6930 7792 8052
8587 9716 9814
6th Prize Rs.50/-
0100 1896 3717 4478 5824 7178 8912
0142 1915 3809 4499 5940 7380 8949
0457 1950 3923 4512 6113 7402 9138
0788 2365 3977 4660 6157 7562 9419
0856 2408 3985 4778 6311 7642 9441
0885 2410 3986 4893 6477 7770 9470
1082 2597 4013 4920 6485 7771 9481
1126 2768 4040 5090 6515 7876 9514
1400 2791 4188 5118 6682 7931 9591
1414 2854 4201 5190 6685 8024 9908
1690 3046 4316 5203 6757 8370
1706 3125 4392 5236 6809 8396
1722 3166 4415 5322 6864 8817
1725 3270 4458 5347 7058 8823
1763 3397 4461 5563 7069 8873

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:02/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 435707
2nd Prize Rs.7000/- 28219
3rd Prize Rs.3500/-
09720 26395 28618 42867 50465
53724 54790 62984 63044 94949
4th Prize Rs.200/-
1553 1587 2827 4720 4886 5801 6327
7127 7834 9808
5th Prize Rs.100/-
0268 0432 2134 3216 5319 5901 6304
7614 8876 9268
6th Prize Rs.50/-
0137 1421 3456 5265 6619 7818 9356
0227 1639 3765 5417 6669 7850 9444
0313 1699 3771 5431 6724 7866 9540
0323 1746 3831 5477 6816 7895 9655
0384 1963 3852 5730 6923 7899 9668
0424 1988 3967 5841 6975 8031 9779
0551 2108 4277 5866 7221 8205 9858
0852 2512 4376 5910 7339 8433 9888
0954 2531 4491 5930 7449 8578 9933
1155 2721 4605 5971 7451 8585 9984
1210 2903 4727 6090 7629 8694
1246 3020 4731 6108 7678 8762
1270 3222 4835 6262 7741 9045
1341 3293 5092 6437 7752 9066
1411 3404 5194 6508 7781 9169

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 665389
2nd Prize Rs.7000/- 53147
3rd Prize Rs.3500/-
11469 12084 22962 26482 43060
50658 56669 64687 81275 93422
4th Prize Rs.200/-
0608 0773 3740 4989 5390 5818 6929
7180 7632 8846
5th Prize Rs.100/-
0441 1188 1599 1811 2512 4164 5731
5893 8432 8852
6th Prize Rs.50/-
0066 1060 2414 3977 5737 7013 8783
0123 1103 2799 4111 5753 7226 8844
0138 1131 2813 4306 5761 7229 8984
0196 1242 2837 4360 5966 7476 9125
0442 1370 2931 4517 5975 7564 9290
0492 1433 2941 4542 6111 7690 9452
0523 1580 3002 4583 6312 7765 9527
0633 1677 3061 4717 6486 8057 9540
0636 1815 3069 4822 6581 8216 9559
0654 1863 3079 4900 6692 8314 9849
0673 1956 3180 5054 6777 8341
0692 1978 3347 5136 6895 8553
0729 2073 3435 5234 6909 8574
0733 2193 3702 5396 6939 8603
0787 2282 3773 5433 6994 8630

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:02/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 564218
2nd Prize Rs.7000/- 75341
3rd Prize Rs.3500/-
18200 29254 31363 42662 53452
53568 64715 75803 86715 97304
4th Prize Rs.200/-
0896 1234 2354 3176 5788 6479 6644
6937 7619 8154
5th Prize Rs.100/-
0939 2938 3868 4676 5188 5858 6926
7156 7502 9099
6th Prize Rs.50/-
0001 1643 3428 5081 6224 7606 9131
0051 2012 3539 5118 6397 7800 9162
0195 2053 3690 5166 6474 7838 9287
0211 2167 3691 5192 6615 8060 9302
0317 2431 3722 5298 6654 8140 9424
0342 2489 3741 5367 6790 8213 9440
0357 2520 3861 5372 6960 8221 9739
0385 2580 3927 5396 7007 8449 9742
0545 2890 4166 5699 7120 8525 9935
0667 3093 4349 5740 7264 8528 9961
0834 3214 4371 5785 7347 8714
1094 3282 4391 5795 7363 8990
1119 3327 4449 5915 7421 9008
1202 3371 4459 6128 7428 9089
1337 3407 4630 6203 7586 9116

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 952240
2nd Prize Rs.7000/- 17129
3rd Prize Rs.3500/-
17646 28927 39354 41664 52334
63150 63590 74311 85471 96558
4th Prize Rs.200/-
0627 1074 2633 3294 3520 5061 6398
7885 8275 8625
5th Prize Rs.100/-
2631 4347 4682 4736 4778 5222 5990
5995 6016 8757
6th Prize Rs.50/-
0353 1520 3342 5271 6836 7970 8987
0453 1541 3393 5481 7007 7977 9110
0714 1647 3418 5698 7029 8017 9115
0719 1699 3803 5848 7108 8174 9391
0744 2216 3942 5887 7151 8210 9528
0778 2289 4115 5931 7174 8256 9570
0823 2481 4276 6092 7241 8334 9580
1135 2490 4358 6302 7308 8510 9766
1163 2579 4373 6333 7422 8556 9953
1272 2637 4389 6342 7458 8663 9954
1291 2882 4421 6441 7482 8673
1367 2908 4512 6675 7549 8765
1389 3023 4693 6682 7561 8836
1398 3028 4856 6731 7756 8884
1471 3122 4925 6766 7874 8892

03-01Pg3exHMNWJQER:Layout 1 1/3/23 11:51 PM Page 1





# పరమపవిత్రం..వైకుంఠద్వార దర్శనం!

## తెల్లవారుజామున 2.15గంటలకే ప్రముఖులకు 'వైకుంఠ'దర్శన భాగ్యం

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు రాజ్యాంగపదవులలోని పలువురు ప్రముఖులు, సినీ, రాజకీయ, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో తిరుమలకు చేరుకోవడంతో సోమవారం వేకువజామున 2.15గంటలకే పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం కల్పించారు. ఆదేసంఖ్యలో సామాన్యభక్తులు భారీగా కొండకు రావడంతో అందరికీ సమయం ప్రకారం, సాఫీగా మోక్షమార్గంలో శ్రీనివాసుడి మూలవిరాట్టుతో పాటు వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా పక్కటి ఏర్పాట్లు చేపట్టడంతో తొలిరోజు వైకుంఠ ఏకాదశి పర్వదినం ప్రశాంతంగా ముగిసింది. సోమవారం వేకువజామున 1.05గంటలకు ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనాలు, ప్రత్యేక నివేదనలు ఏకాంతంగా ముగించిన ఆలయ అర్చకులు అనంతరం వేదమంత్రోచ్ఛారణ నడుమ వైకుంఠద్వారాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత రాజ్యాంగపదవులోని సుప్రీం కోర్టు, రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులు, పలు రాష్ట్రాల గవర్నర్లు, ఎంపిలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సినీ ప్రముఖులు ఇలా సుమారుగా 4వేలమందికిపైగా ప్రముఖులు బంగారువాకిలి ముందు రాములవారి మేడ వరకు లఘువిధానంలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇన్ఛార్జి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, ఇన్ఛార్జి అదనపు ఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఆలయ అధికారులు ఆలయంలోపల ఉండి ప్రముఖులందరికీ, సామాన్యభక్తులకు జయవిజయుల వరకు అనుమతించి మహాలఘులో సంతృప్తికర దర్శనాలు చేయించారు. సోమవారం ఉదయం 6గంటల నుంచి అర్ధరాత్రి 12.30గంటలు వరకు నిరంతరాయంగా సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించారు. ఒక్కరోజే 65వేలమంది వరకు భక్తులు స్వామి వారిని దర్శించుకోగలిగారు.

**పవిత్రమార్గంలో భక్తితో పరవశించిన ప్రముఖులు:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియల సందర్భంగా సోమవారం వేకువజామున 2.15గంటల నుంచి ఉదయం 6గంటల వరకు కలియుగవైకుంఠం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలను ప్రముఖులకు కల్పించారు. తెల్లవారుజామున 1.50గంటలకు బంగారువాకిలి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరిచారు. అనంతరం తెల్లవారు జామున 2.15గంటల నుంచి తిరుమలకు చేరుకున్న న్యాయమూర్తులు, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు, బోర్డు సభ్యులు వారివారి కుటుంబాలతో కలిసి వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం హారతి బిన మహాలఘుదర్శనం కల్పించారు. నూతన సంవత్సరం ఆరంభమైన కొన్ని గంటల్లోనే సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం రావడంతోవేలసంఖ్య భక్తులు భక్తిభావంతో పవిత్రంగా దర్శనం చేసుకున్నారు.మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషాశ్రీచరణ్, తెలంగాణ మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు,ఎంపి రాజ్యసభ రవిచంద్ర, రాజ్యసభ సభ్యుడు బీదమస్తాన్ రావు, తెలంగాణ బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్, సినీనటుడు రాజేంద్రప్రసాద్,మాజీప్రధాని దేవేగౌడ కుమారుడు రేవన్నగౌడ్ తదితరులు వైకుంఠద్వార దర్శనంతో పులకించారు.

**చక్కటి ఏర్పాట్లతో అందరికీ ఆనందం:** తిరుమలలో వైకుంఠ ఏకాదశి ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని ప్రముఖులు, సామాన్యభక్తులకు కల్పించిన సౌకర్యాలపై సోమవారం టిటిడి అధికారులు వైకుంఠం-1,2, క్యూకాంప్లెక్స్‌లు, ఆలయంలోపల క్యూలైన్లు పరిశీలించారు. భక్తులు స్వచ్ఛంగా ఎవరికి ఎక్కడ నుంచి అనుమతిస్తున్నారని సూచిక బోర్డులు ఏర్పాటుతో మరింత ప్రశాంతంగా సాగింది. భక్తుల తాకిడి ఉన్న ప్రాంతాల్లో కోవిడ్ నిబంధనలు అమలుచేయాలని, అన్నప్రసాదం, లడ్డూ వితరణ శాలల్లో భక్తులు భౌతిక దూరం పాటించేలా చూడాలని ఈఓ అధికారులకు ఆదేశించారు. ఆయా రోజుల్లో దర్శన టిక్కెట్లు, టోకన్లు కలిగిన భక్తులు సమయానికి తిరుమలకు చేరుకుని దర్శనం చేసుకోవాలని కోరారు.

# ఆలయాలలో 'ముక్కోటి'కాంతులు

## భక్తులు, అతిధులతో శ్రీకాళహస్తి కిటకిట

**శ్రీకాళహస్తి,జవవరి 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఓ వైపు భక్తులు మరో వైపు అతిధులతో కిట కిట లాడింది. అధికారులు ఊహించని రీతిలో భక్తులు వచ్చారు.అలాగే అతిధులు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు విచ్చేశారు. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాల్ని ఏర్పాటు చేయటంలో ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, హరియాదవ్ వెంకటమునిలు చక్కగా పర్యవేక్షించారు. విశేష సంఖ్యలో శాసనసభ్యులు, జ్యూడిషియల్ శాఖకు చెందిన సుమారు 70 మంది జడ్జిలు వచ్చినట్లు సమాచారం. వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు.వార్త దిన పత్రిక ఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితునితో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఎన్ఆర్ఐ కమిటి ఎపి సలహాదారు నాగార్జున్ రెడ్డి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి స్వాగతం ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాగా హైదరాబాదుకు చెందిన మల్లారెడ్డి డీమ్డ్ యూనివర్శిటి నిర్వాహకులు మల్‌రెడ్డి మల్లారెడ్డి కుటుంబసమేతంగా హాజరై పూజలు జరిపించుకున్నారు. ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద జరిపించుకున్నారు. ఆలయంలో దర్శనం చేసుకున్న వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. కాగా న్యాయశాఖకు చెందిన పలు ప్రాంతాలకు చెందిన జడ్జిలు వచ్చారు.సినీ నటుడు నటకిరీటి రాజేంద్ర ప్రసాద్,సిని డైరెక్టర్ అనిల్ రావెల పూడి వారికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. వారికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు.కాగా గుంటూరు జిల్లా పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకటరోశయ్య,అనంతపురం జిల్లా రాప్తాడు ఎంఎల్ఏ కాపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,రాజ్యసభ సభ్యుడు మోపిదేని వెంకటరమణ,పీలేరు శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం ఏర్పాట్లు ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

**ఎటు చూసినా భక్త జనమే:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం సాధారణంగానే భక్తులతో కిట కిట లాడుతుంది. రాహుకేతుదోష నివారణ పూజలు, అభిషేకాలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది.అలాంటిది సోమవారం ముక్కోటి ఏకాదశి రావటంతో తిరుమలేశుని దర్శనానికి వచ్చిన అతిదులు ఇక్కడకు రావటంతో అతిదులతో ఆలయం కిటకిట లాడింది. ఎటు చూసినా భక్తజనమే శివనామస్మరణే అన్నట్లు మారింది. వచ్చిన అతిథులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముఖ్యంగా తెలుగురాష్ట్రాల నుంచిఅతిథులు రావటంతో ఏర్పాట్లలోఅధికారులు సిబ్బంది సతమతమయ్యారు.ఒక దశలో మూడవకాలాభిషేకం కూడా ఆలస్యమైంది.

**గొబ్బెమ్మ దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారు గొబ్బెమ్మగా పట్టణ భక్తులకు దర్శనం ఇవ్వటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షణలోగ్రామోత్సవం జరిపారు. స్థానికుల నుంచి హారతులందుకున్నారు.



## శేషవాహనంపై స్వామి, యాళివాహనంపై దేవేరి దర్శనం

**శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసంలో సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పండగలకు నిలయమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఒక్కొక్క ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండగకు ముందు వచ్చే ఆరుద్రనక్షత్రంలో స్వామికి వేడి నీళ్ళ అభిషేకాలు, ముక్కోటి ఏకాదశి ఎంతో ప్రధానమైనది.ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి సోమవారం రావటంంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జాము నుంచి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. సోమవారం కావటంతో పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, తెలుగురాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో అతిధులు హాజరయ్యారు. అయితే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని చక్కగా ముస్తాబులు చేశారు.విద్యుత్ దీపాలతో కళ్ళు జిగేలు మనిపించే విధంగా తీర్చి దిద్దారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేశారు.బోయిలు స్వామి అమ్మవార్లను మోసుకుంటూ వాహనాల మండపం వద్దకు తీసుకొచ్చారు. ఇక్కడ స్వామి వారిని బంగారు శేష వాహనంపై ప్రతిష్టించారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని బంగారు యాళివాహనంపై ప్రతిష్టించి మేళ తాళాలు మంగళవాయిద్యాలతో గ్రామంలో ఊరేగించారు.ఈ ఉత్సవానికి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉత్సవాన్ని ధర్మకర్తల మండలి ఛైర్మెన అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. బోర్డు సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి, సుమతి, ప్రత్యేకాహానితులు ఎంపి శ్రీదేవి,జూలుగంటి సుబ్బారావు,నరసింహారాజు, సుబ్బరాయులు,లక్ష్మీపతి రెడ్డి వెంటరాగా టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,రాజా,శేఖర్, ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ వెంటరాగా గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎఎస్ఐ జనార్థన్‌నాయుడు, వెంకటేశ్వర్లు బందోబస్తును పర్యవేక్షించారు.

**30వేల మంది దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరాలయం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. ఓ వైపు అతిధులుమరో వైపు భక్త జనంతో భోళాశంకరుడు వరాలిచ్చాడు. అధికారులు అందించిన సమాచారంమేరకు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం ఈ నేపథ్యంలో దేవాదాయశాఖ కొత్తగా విధించిన నిబంధన మేరకు రూ.200, రూ.50 ప్రవేశ టిక్కెట్లును సుమారు 4వేలమంది కొనుగోలు చేసి ప్రవేశించారు. కాగా రాహుకేతుదోషనివారణ పూజలు సుమారు 2500జరిగాయి. ఇక అభిషేకాలు 45, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 16 జరిగినట్లు వివరించారు.



## టిటిడి ఇఒగా ధర్మారెడ్డి పూర్తిస్థాయి బాధ్యతలు

**తిరుమల,జనవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** వ్యక్తిగత కారణాలతో సెలవు పై వెళ్ళిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సెలవులు పూర్తికావడంతో సోమవారం సాయంత్రం తిరిగి పూర్తిస్థాయి ఇఒగా ఆలయంలో బాధ్యతలు చేపట్టారు. టిటిడి ఇఒ(అదనపు బాధ్యతలు) అనిల్‌కుమార్‌సింఘాల్ నుంచి ధర్మారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

# చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డ కామాంధుడు

### ఉలిక్కి పడ్డ వీరఘట్టం మండలం
### రంగంలోకి దిగిన పోలీస్ బృందం
### కామాంధుడిపై పోక్సోచట్టం కింద కేసు నమోదు



స్థానికంగా విచారిస్తున్న డిఎస్‌పిలు హర్షితచంద్ర కృష్ణారావు, పోలీసులు

**వీరఘట్టం, జనవరి 2 ప్రభాతవార్త** చట్టాలకు ఎంత పదును పెట్టినా కామాంధుల అఘాయిత్యాలకు అంతులేకుండా పోతోంది. మనుషులు మానవ మృగాలుగా మారి కర్కశకంగా వ్యవహరిస్తూ సభ్యసమాజం తలదించుకునేలా చేస్తున్న తీరు ఒళ్లు గగుర్పొడిపిస్తోంది. ఎన్నో సంఘటనలు జరుగుతున్నా శిక్షలు అనుభవిస్తున్నా చలనం లేకుండా పోతోంది. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం కిమ్మి గ్రామంలో అభం శుభం తెలియని తొమ్మిదేళ్ళ మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన 49 సంవత్సరాల గురాన గౌరినాయుడు అనే కామాంధుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీంతో వీరఘట్టం మండలం ఒక్క సారిగా ఉలిక్కి పడడమే కాకుండా మరో మారు వార్తపుటల్లో చోటుచేసుకుంది.. సమాచారం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగి అతనిని అదుపులోకి తీసుకొని పోక్సోచట్టం కింద కేసు నమోదు చేశారు. కుటుంబీకులు అందించిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి వివరాలు వెల్లడించారు. ఆదివారం రాత్రి 7గంటల సమయంలో బాలిక గ్రామ సమీపంలో వున్న నాగావళి నది ఒడ్డుకు బహిర్భూమికి వెల్లడంతో అక్కడ మాటువేసి వున్న మానవమృగం బాలికతో మాటామంతి కలిపి, మాయమాటలు చెప్పి నది ఒడ్డున ఎవరూ లేని ప్రాంతంలో అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలికకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఇంటికి వెల్లి కుటంబీకులకు విషయం తెలపడంతో వెంటనే కుటుంభసభ్యులు 100 కాల్ చేసి విషయం తెలియపర్చి 108 వాహన సాయంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. బాలిక కిమ్మి గ్రామంలో ఉన్న పాఠశాలలో నాల్గోతరగతి చదువుతోంది. లైంగిక దాడికి పాల్పడ్డ కామాంధుడు ఈ బాలికకు తాత వరుస అవుతాడని గ్రామస్తులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న దిశా డిఎస్‌పి హర్షిత చంద్ర, పాలకొండ డిఎస్‌పి జివి.కృష్ణారావు, ఎస్ఐ ఎం.హరిక్రిష్ణ జరిగిన సంఘటనపై ఆరాతీస్తున్నారు. ముందుగా గ్రామస్తుల ద్వారా సమాచారాన్ని సేకరించారు. జరిగిన ప్రదేశానికి వెళ్లి గాలించారు. కుటుంభసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ హరిక్రిష్ణ తెలిపారు. సంఘటనపై డిఎస్‌పి కృష్ణారావు సోమవారం పాలకొండ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను, వారి తల్లిదండ్రులను విచారణ చేపట్టారు. అదేవిధంగా బాలికకు మంచి వైద్యం అందివ్వాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. తప్పుచేసిన ఎంతవారినైనా వదిలేది లేదని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో మహిళలను, బాలికలను ఒంటరిగా బయటకు పంపకూడదని పోలీస్ వర్గాలు సూచించారు.

# సిఎం జగన్ దగ్గరకు చేరిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పంచాయతీ



**విజయవాడ,జనవరి2, ప్రభాత వార్తప్రతినిధి:** నెల్లూరు రూరల్ వైకాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యవహారం సీఎం జగన్ కార్యాలయానికి చేరింది. ఇటీవల వివిధ సంక్షేమ కార్యక్ర మాల సభలో అధికారుల అసంతృప్తి వ్యవహారం సంచలనం రేకెత్తించింది. మంత్రి పదవి దక్కని నేపథ్యంలో కొంత కాలం నుంచి కోటంరెడ్డి అసంతృప్తితో ఉన్నారు.అయితే ఇటీవల ఆయన తన అసంతృప్తిని అధికారులపై వెల్లగక్కుతున్నారు.ఆయన వ్యవహారంపై సీరియస్ అయ్యారనే ప్రచారం విస్తృతంగా వచ్చిన దశలో సోమవారం మధ్యాహ్నం ఆయన సీఎం జగన్‌ను కలిసారు.ఆయనకు పుష్ప గుచ్ఛాన్ని ఉంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల జరిగిన సమావేశాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్రీధర్‌రెడ్డి పలు విమర్శలు చేసారు. తన నియోజకవర్గంలో పరిధిలో 2700ల పింఛన్లు తొలిగించడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వ ఆర్ధిక కార్యదర్శి రావత్‌పైనా పలు విమర్శలు చేసారు.తన నియోజవర్గంలో రోడ్లు సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేస్తూ సొంత ప్రభుత్వంపైనే విమర్శలు చేసారు.పొట్టెపాలెం వద్ద వంతెన నిర్మాణానికి నిధుల కొరత ఉందన్నారు. మురుగు కాలవ సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదని అసహనం వ్యక్తం చేసారు.ఈ నేపథ్యంలో తనతో మాట్లాడేందుకు సీఎం జగన్ ఆయన్ను పిలిపించారు. ఎందుకు విమర్శలు చేయాల్సి వచ్చిందో జగన్‌కు ఏమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వివరించారు .ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఏదీ ఆపడంగాని ఎవ్వరికి తగ్గి ంచేది లేదని తెలిపారు.సాంకేతికంశాల కారణంగా కొందరికి నోటీసులు అధికారులు ఇచ్చారని,ఆయా అంశాలు పరిష్కారం కాగానే,తిరిగి వాటిని చెల్లిస్తున్నారని సీఎం జగన్‌కు వివరించారు.వాస్తవాలపై తేట తెల్లం చేసుకోకుండా విమర్శలు దిగడం సరికాదని కోటంరెడ్డికి సీఎం జగన్ నచ్చచెప్పారంటున్నారు.మిమ్మల్ని గడప,గడపకు ఎందుకు వెళ్ళమంటున్నాను.ఇటువంటి అంశాలను పరిష్కరిం చడానికే అని సీఎం

## కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖ కాకినాడ క్షేత్ర కార్యాలయ ప్రచార అధికారిగా శ్రీరామమూర్తి కందాళ నియామకం



**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర సమాచార ప్రసార మం త్రిత్వశాఖ కాకినాడ క్షేత్ర కార్యాల ప్రచార అధికారిగా ఐఐఎస్ శ్రీరామమూర్తి కందాళ నియమితులయ్యారు.ఆ మేరకు కేంద్ర సమాచార ప్రసార మంత్రి త్వశాఖ ఉత్తర్వులు జారీచేసారు. ప్రస్తుతం విజయవాడ లోని సమాచార కార్యాలయంలో మీడియా అండ్ కమ్యూనికేషన్ అధికారిగా కందాళ బాధ్య తలు నిర్వహిస్తున్నారు.మూర్తి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఉభయ గోదావరి జిల్లా ప్రచార అధికారిగా ఆయన ఇకపై వ్యవహరిస్తారు. గతంలో గుంటూరు– కృష్ణా జిల్లా క్షేత్ర ప్రచార అధికారిగా ఈయన బాధ్య తలు నిర్వహించారు.భారత ప్రభుత్వ కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్(సిబిసి) పనిచేస్తుంది. ఏపీలో శ్రీకాకుళం,విశాఖపట్టణం, కాకినాడ, గుంటూరు,నెల్లూరు,కడప,కర్నూలులో ఈ కార్యాలయాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అంటే మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేసే బాధ్యతను ఈఈ కార్యాలయాలు నిర్వర్తిస్తుంటాయి. ప్రచార చిత్రాల ప్రసారం ద్వారా సమావేశాలు,ఎగ్జిబిషన్లు తదితర మార్గాల్లో గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ పథకాల వివరాలను చేరవేస్తుంటారు.



గీతా సారాంశం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్

## గణనాధుని సేవలో బిజెపి ఒబిసి జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్

**కాణిపాకం, జనవరి 2 ప్రభాతవార్త:** బిజెపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ సోమవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈసందర్భంగా చిత్తూరు ఓబీసీ నాయకులు జి.షణ్ముగం తెప్పించిన గీతాసారాంశం పుస్తకాలను లక్ష్మణ్ చేతుల మీదుగా భక్తులు పంపిణీ చేశారు. ఈయన వెంట జిల్లా బిజెపీ నాయకులు రామచంద్రుడు, కెవి.చంద్రమోహన్, జగదీశ్వరనాయుడు, చిట్టిబాబు, అట్లూరి శ్రీనివాసులు, ఐరాల మండల అధ్యక్షుడు కుమార్, గోకుల్ యాదవ్, పెరుమాళ్ళ సుబ్బారెడ్డి,రామభద్ర, చందు, రవి తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎపి గ్రంథాయల పరిషత్ ఛైర్మన్ శేషగిరిరావు

## పేదవాడి ప్రాణాలంటే చంద్రబాబుకి చులకన

### ఎపి గ్రంథాయలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు

**సచివాలయం, జనవరి2, ప్రభాతవార్త:** పేదవాడి ప్రాణాలంటే చంద్రబాబుకి చులకన అని ఏపీ గ్రంథాయల పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ ఇరుకు సందుల్లో చంద్రబాబు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలు ఎక్కువ మంది వచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. కందుకూరు ఘటన మరువక ముందే గుంటూరులో కార్యక్రమం చేయాల్సిన అవసరం ఏముందన్నారు. అది కూడా పప్పు, బెల్లాల పంపకం కోసం చంద్రబాబు వచ్చాడంటే పలు అనమానాలు వస్తున్నాయని దీనిపై రాష్ట్రప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కానుకల పేరుతో మహిళలకు ఆశ చూపించారని, ప్రజలు ఇబ్బందులు పట్టించుకోకుండా కార్యక్రమం చేపట్టారన్నారు. చంద్రన్న కానుకల కోసం మహిళలు ఆశగా పరుగులు తీస్తుంటే డ్రోన్ ఫోటోలు బాగా వస్తాయని అక్కడే ఉన్న టీడీపీ నేతలు, నిర్వాహకులు మౌనంగా ఉండిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఊపిరి ఆడక వారి ఆర్తనాదాలతో ఆ ప్రాంతం మారుమోగిందని చివరకు పోలీసులు రంగప్రవేశం చేయడం వల్ల పంపిణీని నిలిపివేసి బాధితులను ఆస్పత్రికి తరలించారన్నారు. చంద్రబాబుకు ప్రజలపై అంత ప్రేమ ఉంటే కరోనా సమయంలో బయటకి వచ్చి ఉండాల్సిందన్నారు. పక్క రాష్ట్రంలోకి వెళ్లి దాక్కుని ఇప్పుడు అధికారం కోసం ప్రజల్లో తిరుగుతూ నరమేధం సృష్టిస్తున్నారని మండిపడ్డారు.

## తొక్కిసలాట ఘటనపై సిఎం జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరులో ఒక రాజకీయ పార్టీ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మహిళలు మృతి చెందిన ఘటనపై సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. ప్రాణాలతో చెలగాటమాడే రీతిలో ఆ రాజకీయపార్టీ అమాయక ప్రజలను నమ్మించి బలిగొనడం దారుణమన్నారు.నెల్లూరు జిల్లా కందుకూరు విషాదఘటన తరువాత కూడా ఏ మాత్రం ప్రశ్చాత్తాపంలేకుండా ఆపార్టీ నేత మళ్లీ ఇరుకైన ప్రాంతంలో కానుకల పంపిణీ పేరిట ఈ ఘోర ఘటనకు పాల్పడ్డారన్నారు.ఆయన రాక్షసత్వాన్ని చూస్తుంటే ఇలాంటి వారుకూడా ఉంటారా? అన్పిస్తోంది.పైపెచ్చు బాధితులకు సాయం అందిస్తున్న ప్రభుత్వానికి మానవత్వం లేదంటూ ఎదురు ప్రచారం చేస్తున్నాడన్నారు.ఈ ఘటన తనను కలిచివేసిందన్నారు.కాలమే అతనికి గట్టి గుణపాఠం చెబుతుందన్నారు. గుంటూరు ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.మృతుల కుటుంబాలకు రూ.రెండు లక్షలు, గాయపడిన వారి కుటుంబాలకు రూ.50వేలు అందిస్తామన్నారు. ఆ మేరకు అధికారాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## వైఎస్సార్సీకి కన్నెగంటి రాజీనామా

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గానికి చెందిన వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు కన్నెగంటి జీవరత్నం ఆ పార్టీకి రాజీనామా చేసారు.అదే పార్టీకి చెందిన నర్వనేని మురళీతో కలిసి ఆయన మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనల్లో పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్నప్పటికి స్థానిక నాయకత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదని వెల్లడించారు.తమతో పనిలేనందున పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.కన్నెకంటి జీవరత్నం స్థానికంగా వివిధ కోర్టుల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు.పార్టీలో తన కన్నా వెనుక వచ్చిన వారికి ప్రాధాన్యతను ఇస్తూ తనను విస్మరిస్తున్నారని కన్నెకంటి స్థానిక నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఎందరికో నామినేటేడ్ పదవులు ఇచ్చి, తన విషయంలో కనీసం ఆలోచనచేయలేదని వ్యాఖ్యానిస్తూ వచ్చారు.పార్టీ కార్యకలపాలకు కొంతకాలం నుంచి దూరంగా ఉంటున్న కన్నెగంటి సోమవారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.






## ఎర్రచందనం అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ అరెస్టు

**తిరుపతి,జనవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఎర్రచందనం అక్రమరవాణా చేస్తున్న అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ మురుగన్‌తో బాటు మరో వాంటెడ్ స్మగ్లర్ మేఘవర్ణంను టాస్క్‌ఫోర్స్ అరెస్టుచేసినట్లు ఎస్‌పి చక్రవర్తి వెల్లడించారు. సమాచారంతో సిఐ రామకృష్ణ బృందం శ్రీకాళహస్తి మార్గంలో వాహనాలను తనిఖీ చేయగా టిఎన్‌పాళెం బీట్ కరకంబాడి అటవీపరిధిలో వాహనాల్లో వస్తున్న అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ తమిళనాడు తిరువళ్లూరు జిల్లా సోలవరం పి.మురుగన్,రేణిగుంట టిఎన్‌పాళ్యెం ఎస్.మేఘవర్ణం పట్టుబడినట్లు తెలిపారు.18 ఎర్రచందనం దుంగలు, మినీ లారీ. కారు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి చక్రవర్తి తెలిపారు.

## కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించిన టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి





**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల విశేషాలు, చరిత్ర, స్వామివారికి జరిగే ఉత్సవాలు, సేవలను వివరిస్తూ ఆంగ్ల దినపత్రిక ముద్రించిన "తిరుమల ది సెవెన్ హిల్స్ ఆఫ్ సాల్వేషన్"కాఫీ టేబుల్ పుస్తకాన్ని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సోమ వారం ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈ కార్యక్రమంలో ఇన్ఛార్జి అదనపు ఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసిం హకిశోర్ పాల్గొన్నారు.

3-1Pg4 :Layout 1 1/3/23 11:48 PM Page 1



వార్త

ప్రముఖ రాజకీయ పక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.

-డి. టోక్విల్లి

# మద్యాన్ని పారద్రోలే మార్గమేలేదా?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్ని లక్షల కుటుంబాలు మద్యం రక్కసి కోరల్లో చిక్కుకొని చితికి పోతున్నాయో పాలకులకు తెలియందికాదు. కోట్లాది మంది ప్రజల ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం తెలియనివారు లేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు అన్నిటికంటేముఖ్యంగా ప్రమాదాలకు మద్యం ప్రధాన కారణాల్లో ఒకటి అనేది వాస్తవం. వాస్తవంగా మానవజాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృత సందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ యేడాదికియేడాది మహాత్ముని వర్ధంతులు, జయంతులు క్రమం తప్పకుండా ఎంతో అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహించి పెంచి పోషిస్తున్నారంటే ఏమనుకోవాలి. మద్యం తాగండి, తాగించండి, ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు.సంపాదనకు ఎన్నో మార్గాలు ఉంటాయి. వ్యక్తులకు కానీ, సంస్థలకు కానీ అందులో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రభుత్వాలపై మరెంతో బాధ్యత ఉంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం, వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యానికి ప్రజాధనాన్ని నీళ్లల్లా ఖర్చుపెడుతూ మరొక పక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునేవిధంగా పాలకులే వ్యవహరిస్తుంటే ఎవరిని నిందించాలి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు, తదితర నేరాల్లో తొంభైశాతంపైగా మద్యం మత్తులో ఉన్నవారే అనే విషయం ప్రజలకు తెలియందికాదు. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులోకానీ,అంతకుముందు ఆ తర్వాత జరిగిన, జరుగుతున్న అత్యాచారాల్లో, హత్యల్లో కూడా నిందితులు మత్తులో తూగుతున్నవారే. ఇక ప్రమాదాల విషయాన్ని చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలితీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. హైదరాబాద్ నగరంలో ఆంగ్ల సంవత్సరాది రోజు వేడుకల్లో భాగంగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మద్యంమత్తులో కారు అతివేగంగా నడుపుతూ అదుపుతప్పి పాదచారులపైకి దూసుకువెళ్లింది. డివైడర్‌ని ఢీకొట్టి పల్టీలు కొట్టిన సంఘటనలో ఇద్దరుపాదచారులు చనిపోయారు. ఇక ఢిల్లీలో కొత్త సంవత్సరం వేళ జరిగిన సంఘటన అందరి హృదయాలను ద్రవించివేస్తున్నది. తప్పతాగిన కొందరు ఇష్టారాజ్యంగా కారును నడుపుతూ స్కూటీపై వెళ్తున్న ఒక యువతిని ఢీకొట్టారు. ఆమె కారు కింది భాగంలో ఇరుక్కుపోయింది. కనీసం ఏం జరిగిందో చూసే పరిస్థితిలో వారు లేరు. అలాగే దాదాపు నాలుగు కిలోమీటర్లు కారు కిందనే ఆ యువతిని ఈడ్చుకుంటూ పోయారు.తీవ్రమైన గాయాలతో మధ్యలోనే ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. యువతి శరీరాన్ని ఈడ్చుకువెళ్తున్న దృశ్యాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం ఐదుగురిని అరెస్టు చేశారు. డిసెంబరు 31తేదీ రాత్రంతా మద్యం తాగి కారు నడిపారనే సమాచారం తమకు ఉందని పోలీసువర్గాలు వివరించాయి. మృతిచెందిన యువతికి నలుగురు చెల్లెల్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారని, తండ్రి మరణించారని, ఆ ఇంటికి ఆమెనే ఆధారమని పోలీసువర్గాలు చెబుతున్నాయి. అంతేకాదు ఆ యువతిని తమకారు ఢీకొన్న విషయం మాత్రమే తమకు తెలుసునని,కానీ ఆమె కారుకింద ఇరుక్కుపోయిందనే విషయం తమకు తెలియదని నిందితులు చెప్తున్నట్లు పోలీసువర్గాలు వివరిస్తున్నాయి.దేశంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతూనే ఉన్నాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతంకాకుండా పటిష్టమైనచర్యలు తీసుకుంటామని పాలకులు ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నారు. ప్రమాదాల్లో శాశ్వతంగా అంగవికలురై కుటుంబ సభ్యులకు భారమై,దుర్భరంగా జీవితం సాగిస్తున్న లక్షలాది మంది అభాగ్యులు ఎందరోఉన్నారు. రోడ్లు అభివృద్ధి చెందే కొద్దీ ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. వాస్తవంగా చూస్తే రోడ్లతోపాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో కూడిన వాహనాలుకూడా కేవలం మద్యం తాగి నడపడం వల్ల మృత్యుకూపాలుగా మారుతున్నాయి.ఇన్ని అనర్థాలకు మూలమైన ఈ మద్యాన్ని పారద్రోలేందుకు పాలకులకు మనసు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం.మద్యపాన నిషేధం అమలు, ఆచరణలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో నిషేధించకుండా కేవలం కొన్నిరాష్ట్రాల్లోనే నిషేధిస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన. అదివాస్తవమే కావచ్చు.అక్కడి నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రాలకు మద్యాన్ని తరలించవచ్చు. మొన్న మద్యనిషేధం అమలులో ఉన్న బీహార్‌లో కూడా కల్తీ మద్యం తాగి ఇరవై మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. కానీ ఈ మద్యనిషేధం అనేది ఎక్కడో ఒక దగ్గర మొదలు కావాలి. దశలవారీగా తగ్గిస్తామని హామీలిచ్చిన పెద్దలే యేడాదికేడాది మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ప్రధాన ఆదాయవనరుగా మార్చుకోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

రాజకీయవేత్త అంటే ఉపన్యాసాలు పేదవారికి, ఉపకారాలు తనవారికి చేసేవాడు.



యస్వీజోగారావు

## ప్రజావాక్కు



### రాజకీయ ప్రలోభాలు

పార్టీ సిద్ధాంతాలను అనుసరించి ఒక పార్టీ నుంచి ఎన్నికై, ఆ తర్వాత మరో పార్టీలో చేరడం ప్రజాతీర్పును కాలరాసినట్లే అవుతుంది. అదిఅనైతికం, అప్రజాస్వామ్యం. ఒకవేళ పార్టీ మారాల్సిన పరిస్థితి వస్తే తాను గెలిచిన పార్టీకి, శాసనసభత్యానికి రాజీనామా చేయడం కనీస ధర్మం. ప్రజలు ఎంతో విశ్వాసంతో ఓటు వేస్తారు. వారిని కాదని ప్రలోభాలకు లొంగిపోయి, పార్టీలు మార్చడం ప్రజలను మోసం చేసినట్లే అవుతుంది. ఇది ఏ ఒక్క పార్టీని వేలెత్తి చూపడం కాదు. ప్రస్తుతం మనదేశంలోని రాజకీయ పార్టీలు ఇదే పద్ధతిని అనుసరించడంతో దేశంలోఅయోమయ పరిస్థితినెలకొంది. కాళ్లు నొప్పులుపుట్టే విధంగా ఊరూరు తిరిగి, వేల రూపాయలను పెట్టి ఓటర్లను కొనడం కన్నా, స్టార్ హోటల్లో కూర్చొని గెలిచిన అభ్యర్థికి లక్షలు పోసి తనవైపునకు తిప్పుకోవడం సులభమైనపని. అందుకే కొందరు ఈ పద్ధతిని ఎంచుకొంటున్నారు. అడ్డంగా దొరికిపోయినవాళ్లు దొంగలు. చాకచక్యంతో వ్యవహరించి దొరకనివాళ్లు దొరలు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఇలా ఎందుకు జరుగుతోంది?

ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉంది. కొన్నిరాష్ట్రాలలో అయితే రెండోసారి, మూడోసారి, ఏడోసారి ఇలా వరుసగా గెలుస్తూవస్తోంది. అక్కడి బిజెపి ప్రభుత్వాలు పాలనలో వైఫల్యం చెందుతున్నా ఎన్ని తప్పులు చేస్తున్నా తమను ఎన్ని తిప్పలు పెడుతున్నా ప్రజలు భరిస్తున్నారు. బిజెపికి తప్ప మరో పార్టీకి అవకాశం ఇవ్వడం లేదు. బిజెపినే నమ్ముకుంటున్నారు. పాలకులుగా మళ్లీ మళ్లీ వారినే ఎన్నుకుంటున్నారు. ఇందుకు గల కారణాలేమిటో ప్రతిపక్ష పార్టీల వారు ఆలోచించుకోవాలి. ముమ్ముందు ఇలాజరగకుండాజాగ్రత్త పడాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

ప్రభుత్వాలు మారినా, పథకాలు మారినా ప్రభుత్వ ఆస్పత్రుల తీరు మారడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్యపరికరాల కొరత, వైద్యుల్లో సమయపాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, దేశాలు అవలంభిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకు రావాలి.

-ఎస్.రామారావు, శ్రీకాకుళం జిల్లా

### ఎవరిని మభ్యపెడుతున్నారు?

రాజధాని కాకపోతే విశాఖను రాష్ట్రంగా ప్రకటించాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అంటున్నారు. మరి మూడు రాజధానుల తీర్మానాన్నిఎందుకు ఉపసంహరించుకున్నారు? అందుకు మంత్రిగా ధర్మాన కూడా బాధ్యులేకదా? అభివృద్ధి చేసిన హైదరాబాద్ వదులుకున్నాం అన్ని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అది మీ నిర్వాకం కాదా? సుదీర్ఘకాలం మంత్రిగా ఉండి మీరు శ్రీకాకుళం జిల్లాకు ఒకపరిశ్రమనైనా ఎందుకు తీసుకు రాలేకపోతున్నారు?విశాఖరాజధాని అయితేనరసన్నపేటకు ఒరిగేదేముంది? అమరావతి రాజధానిగా వద్దు అనుకుంటే అక్కడే ఎందుకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారు? అక్కడు సచివాలయం, హైకోర్టు ఎందుకు కొనసాగుతున్నాయి? కర్నూలు న్యాయరాజధాని అనికర్నూలు ప్రజలను రెచ్చగొట్టి అభాసు పాలయ్యారు! ఇలాంటి దివాలాకోరు ఆలోచనలతో ప్రజలను మభ్యపెట్టాలనుకుంటే భంగపాటు తప్పదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ముష్కరమూకలపై ఉక్కుపాదం మోపాలి

మూడుదశాబ్దాల పాటు ఉగ్రవాదుల ఆగడాలతో రావణకాష్టంలా రగిలిన కశ్మీర్ లోయలో ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలను వెనక్కి రప్పిస్తూ త్వరలోనే అక్కడ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కశ్మీరీ పండిట్ వర్గానికి చెందిన ప్రభుత్వఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని కొన్ని ఉగ్రవాద సంస్థలు దాడులు చేస్తుండడం తిరిగి పాత పరిస్థితులు పునరావృతం అవుతున్నట్లు అనిపిస్తోంది. 56మంది ఉద్యోగులపేర్లతో ఈ ఉగ్రవాదసంస్థలు ఒకహిట్‌లిస్ట్‌ను విడుదల చేయగా కాశ్మీరీ పండిట్ల కుటుంబాలలో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### శంఖుస్థాపనలతో ప్రజాధనం వృథా!

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలు దగ్గర పడుతుండడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జనాన్ని తరలించి, భారీ సభలు నిర్వహించి మరీ శంఖుస్థాపనలు చేస్తున్నారు. అయితే గత మూడున్నరసంవత్సరాలుగా శంఖుస్థాపనలు చేసిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా పురుడుపోసుకున్న దాఖలాలు లేవు. గత ప్రభుత్వంలో మొదలు పెట్టి తుదిదశకు వచ్చిన వాటిలో కొన్నింటిని మాత్రమే పూర్తిచేసి అదీతమ ఘనకార్యంగా ప్రచారం చేసుకుంటున్నారు. పూర్తి చేయవలసినవి చాలా ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. ఇక బడ్జెట్ కేటాయింపులు లేకుండా శంఖుస్థాపనలుచేయడం కేవలం అప్పులు తెచ్చుకోవడానికే అంటే అతిశయోక్తికాదు.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రచార ఆర్భాటాలకే ప్రభుత్వ పథకాలు పరిమితమా?

**భారతదేశంలో 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ ఉత్పత్తిలో మిల్లెట్లకు ప్రపంచ కేంద్రంగా మారడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లలో అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికిపైగా సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగిన చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతుకు సరైన విత్తనం ఇవ్వడం లేదు. రైతులకు విత్తనం అందుబాటులో లేక సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు. మిల్లెట్స్ సంవత్సరం 2023 సురక్షితమైన, స్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా సామూహిక ఉద్యమాన్ని ప్రారంభించాలని పౌర సమాజం అలాగే ప్రభుత్వం ఆకాంక్షించాలి.**

**డా.ముచ్చుకోట సురేష్‌బాబు**

ప్రపంచవ్యాప్తంగా 70 కంటే ఎక్కువ దేశాల మద్దతుతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించడానికి ప్రధాన మంత్రి దార్శనికత, చొరవ దారి తీసిందని జబ్బలు చరుచుకుంటున్నారు. సుస్థిర వ్యవసాయంలో మిల్లెట్ల ముఖ్యమైన పాత్ర, స్మార్ట్ సూపర్‌ఫుడ్‌గా, దాని ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడంలో ఇది సహాయపడుతుందని కేంద్ర ప్రభు త్వం భావిస్తున్నది. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ 2023ని ప్రారంభించేందుకు ఐక్యరాజ్యసమితి, ఆహార, వ్యవసాయ సంస్థను అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా గుర్తించడంలో సభ్య దేశాలు అందించిన మద్దతుకు కేంద్ర ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. మిల్లెట్‌లు మానవులు పండించే తొలి పంటలలో ఒకటి. పోషకాల ముఖ్యమైన మూలం అని తెలియచేసిన ప్రధాన మంత్రి, భవిష్యత్తు కోసం దీనిని ఆహార ఎంపికగా మార్చాలని నొక్కి చెప్పారు. ఆహార భద్రతకు సంబంధించిన సవాళ్లను ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ, శతాబ్దానికి ఒకసారి వచ్చే మహమ్మారి అలాగే ప్రపంచవ్యాప్తంగా తలెత్తుతున్న సంఘర్షణలను ప్రస్తావించారు. వాతావరణ మార్పు ఆహార లభ్యత ఎలా ప్రభావితం చేస్తుందో ఆయన స్పష్టం చేశారు. తృణధాన్యాలు ప్రపంచ ఉద్యమం ఆహార భద్రత దిశలో ఒక ముఖ్యమైన ముందడుగు అని గుర్తుచేస్తూ, చిరుధాన్యాలు సులభంగా పెరగగలవని, వాతావరణాన్ని కరవును తట్టుకోగలవని ప్రధాని మంత్రి తెలియచేశారు. మిల్లెట్లు సమతుల్య పోషకాహారం అందిస్తాయని, సహజ వ్యవసాయ విధానాలకు అనుగుణంగా తక్కువ నీరు అవసరమని అన్నారు. మిల్లెట్స్ పండించడం రైతులకు, సమాజానికి అలాగే వాతావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. వాస్తవానికి తృణధాన్యాల వినియోగం గత పది సంవత్సరాలుగా దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాలు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు ఆహారంగా ఉండేవి. పది సంవత్సరాల కిందట 8.6 లక్షల హెక్టార్లలో తృణధాన్యాలు పండించేవారు. ఇప్పుడు కేవలం 1.86 లక్షల హెక్టార్లకు పరిమితమయింది. ఫార్మార్స్ ఇంట్రెస్ట్ గ్రూప్ అలాగే రాష్ట్రాల మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. దేశంలో రెండు విడతలుగా 25 కోట్ల సాయిల్ హెల్త్ కార్డ్స్ ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా రైతులకు ఎంత మేరకు ఉపయోగపడుతుందో తెలుస్తూనే ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క భూసార పరీక్ష చేపట్టని రాష్ట్రాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో సేంద్రియ కర్బనం పూర్తిగా తగ్గింది. పర్యావరణ వ్యవస్థ అనగా భౌతికవ్యవస్థలు లేదా జీవ క్రియలకు అస్థిరత, అసమానత, హాని లేదా అసౌకర్యం కలిగించే విధంగా కలుషితాలను పర్యావరణంలోకి విడుదల చేయడాన్ని కాలుష్యం అంటారు. జాతీయ మట్టి సర్వే- భూ వినియోగ ప్రణాళిక సంస్థ స్థానిక సాగు భూములు, తీరుతెన్నులు, వాతావరణ పరిస్థితులను బట్టి ఏయే పంటలు సాగు చేసుకుంటే ఫలితం బాగుంటుందని సూచనలు ఇస్తున్నారు. ఈ మధ్యవారు ప్రచు



రించిన నివేదికలో తెలుగురాష్ట్రాల్లో భూముల్లో సేంద్రియ కర్బనం అడుగంటిందని, ఇప్పటికైనా ప్రభుత్వం, రైతులు జాగ్రత్తపడి సేంద్రియ కర్బనాన్ని కనీసం 0.7 కైనా పెంచుకోకపోతే భూములు సాగు యోగ్యం కాకుండా పోతాయని హెచ్చరించారు. భూమిని నమ్ముకోవడం అంటే, పంట భూములు, ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం చేస్తూ సేంద్రియ కర్బనాన్ని పెంపొందించుకోవడం. భూమి ఆరోగ్యానికి సేంద్రియ కర్బనం ఒక ముఖ్య సూచిక. మన భూముల్లో 0.5 శాతం కన్నా సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడం కష్టసాధ్యమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే రసాయనిక ఎరువులకు పూర్తిగా స్వస్తి పలికి ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ఆచరిస్తున్న కొందరు రైతులుమాత్రం 2.0 శాతం వరకు పెంచుకోవడం సాధ్యమేనని నిరూపిస్తున్నారు. తక్కువ ఖర్చుతో, స్వల్పకాలంలోనే సేంద్రియ కర్బనాన్ని పెంచుకునే అనేక మార్గాలున్నాయని సూచిస్తున్నారు. శ్రమ తక్కువ ఫలితం ఎక్కువగా ఉండాలని రైతులు భయంకరమైన గడ్డి మందుల వినియోగం చేపడుతున్నారు. కలుపు మొక్కల నివారణకు కూలీలు దొరకడం కష్టసాధ్యం. అలాగే దొరికినా ఎక్కువ కూలీ అడగడంతో గిట్టుబాటు కాక సంవత్సరం వరకు కలుపు రాకుండా ఉండడానికి గడ్డి, తుంగ, పార్థీనియం, పూలగడ్డి, గారభ తదితర నివారణకు ప్రత్యామ్నాయం లేక భూమి నిస్సారమైపోతుంది. వ్యవసాయం ఏక పంటగా మారితే మన ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆహార వైవిధ్యాన్ని పెంచడానికి తృణధాన్యాలు మంచి మార్గమని సూచించినా ప్రయోజనం లేదు. రైతులకు ప్రోత్సాహకాలు అలాగే మంచి విత్తనం, కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. గ్రామాల్లో పాడి తక్కువై, జొన్న, సజ్జ, రాగి, కొర్ర పంట తక్కువైంది. మానవులు పండించిన తొలి పంటలలో మిల్లెట్‌లకు అద్భుతమైన చరిత్ర ఉంది. గతంలో అవి ఒక ముఖ్యమైన ఆహార వనరుగా ఉండేవి. అయితే వాటిని భవిష్యత్తు కోసం ఆహార ఎంపికగా మార్చడం ఈ కాలపు అవసరం. ఈ శతాబ్దానికి సంభవించిన మహమ్మారి సంఘర్షణ పరిస్థితులను అనుసరించి ఆహార భద్రత ఇప్పటికీ ఆందోళన కలిగిస్తుంది. వాతావరణ మార్పు, ఆహార లభ్యత కూడా ప్రభావితం చేస్తుంది. అటువంటి సమయంలో మిల్లెట్లకు సంబంధించిన ప్రపంచ ఉద్యమం ఒక ముఖ్యమైన దశ. ఎందుకంటే తృణధాన్యాలు పెరగడం సులభం. వాతావరణాన్ని తట్టుకోగలవు. కరవును తట్టుకోగలవు. చిరుధాన్యాలు వినియోగదారునికి, సాగుదారునికి, వాతావరణానికి మేలు చేస్తాయి. ప్రజలకు, వినియోగదారులకు సమతుల్య పోషణ అందిస్తాయి. ఈ పంటల సాగు ద్వారా రైతులకు భూమి సారవంతమవుతుంది. అలాగే పర్యావరణానికి ప్రయోజనం చేకూరుస్తాయి. ఎందుకంటే వాటికి తక్కువ నీరు అవసరం. సహజ వ్యవసాయ విధానాలకు అనుకూలంగా ఉంటుంది. వ్యవసాయం ఏక పంటగా మారితే, అది మన ఆరోగ్యం, భూముల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. భారతదేశంలో 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ ఉత్పత్తిలో మిల్లెట్లకు ప్రపంచ కేంద్రంగా మారడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లలో అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికిపైగా సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగిన చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతుకు సరైన విత్తనం ఇవ్వడం లేదు. రైతులకు విత్తనం అందుబాటులో లేక సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు. మిల్లెట్స్ సంవత్సరం 2023 సురక్షితమైన, స్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా సామూహిక ఉద్యమాన్ని ప్రారం

# కృష్ణా ప్రాజెక్టులపై చిన్నచూపు!

**జె.వానుము**

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై మరోసారి రాజకీయ దుమారం రేగుతున్నది. ప్రధానంగా కృష్ణా నదీ ప్రాంతంలో ఎపి చేపడుతున్న పలు ప్రాజెక్టుల నేపథ్యంలో ఇప్పుడు మళ్లీ చర్చకు ఆస్కారం కలిగింది. తెలుగు రాష్ట్రాల మధ్య ఈ పంచాయతీలు ముదురుతున్నాయి. తొలి నాళ్లలో తెలుగురాష్ట్రాల్లో సిఎంల మధ్య సంబంధాలు బాగానే నడిచినా, కొంతకాలంగా సఖ్యత ఆనవాళ్లు కనిపించడం లేదు. ఇదిలావుండగా రాష్ట్రాల మధ్య వివాదాలను, తగాదాలను పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నది. కావాలనే రెండు రాష్ట్రాల జుట్లు ముడేసి రాజకీయ చదరంగం ఆడుతున్నది. తద్వారా రాష్ట్రాల సాగునీటి ప్రయోజనాలను దెబ్బతీస్తున్నది. ప్రధానంగా తెలంగాణ సాగునీటి అవసరాలు నెరవేర్చడం లేదు. కృష్ణా జలాల వివాదం పరిష్కారానికి బ్రిజేష్‌కుమార్ కమిషన్ వేసి 15ఏళ్లు. అయినా నేటికీ కొలిక్కి రాలేదు. ఆ కమిషన్‌ను పరిష్కారం చేయనివ్వకుండా కేంద్రప్రభుత్వం అడ్డుపడుతున్నది. స్వార్థరాజకీయాల కోసం తాత్సారం చేస్తున్నది. అపెక్స్ బోర్డులో కేంద్ర సాగునీటి శాఖమంత్రితోపాటు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ, సభ్యులూ ఉండి ఒత్తిడి చేస్తున్నా, పరిష్కారాన్ని చూపడంలోకేంద్రం చొరవ అంతంతే. మరోవైపున రాష్ట్రంలోని బిజెపి తన బాధ్యతను మరిచింది. కేంద్రంపై ఒత్తిడి చేయకుండా దుందుడుకు విమర్శలుచేస్తున్నది. నాలుగేళ్లగా కృష్ణా జలాల పంపిణీ ఆంధ్రా, తెలంగాణకు కేటాయించడానికి నిర్ణయించిన విషయం కూడా పెండింగ్‌లోనే ఉన్నది. కృష్ణా బేసిన్‌లో మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలు పూర్తిగా ఉన్నాయి. బచావత్ ట్రిబ్యునల్ 1976, మేలో చేసిన అవార్డ్ ప్రకారం తెలంగాణకు 299 టిఎంసిలు, ఆంధ్రాకు 512 టిఎంసిలు కేటాయించారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కనీసం తెలంగాణకు



300 టిఎంసిలైనా అవార్డ్ చేయాల్సి ఉంది. ఏళ్లుగా తీర్పు ఇవ్వకపోవడంతో మహబూబ్‌నగర్‌లో నాలుగు ప్రాజెక్టులు కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్‌తోపాటు పాలమూరు ఎత్తిపోతల, ఆర్డీఎస్ విస్తరణ, ఆలంపూర్ లిఫ్ట్, పులిచింతల, ఎడమ కాలువ, నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ ప్రాజెక్టుల నిర్మాణాలు మొదలెట్టారు. వీటికి ఎలాంటి ఆటంకాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం రీడిజైన్ పేరుతో కాళేశ్వరం, సీతారామసాగర్, పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టులను చేపట్టింది. కాగా సర్కారు దృష్టి గత మూడేళ్లుగా కాళేశ్వరంపైనే ఉంచి పనులు సాగిస్తున్నది. పాలమూరు ఎత్తిపోతలకు రూ.85వేల కోట్లు వ్యయం చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.6వేలకోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. దీనికితోడు డిండి ప్రాజెక్టు రూ.5,600కోట్లతో శ్రీకారంచుట్టారు. శ్రీశైలం సొరంగమార్గం ద్వారా నల్గొండకు నీరివ్వాల్సి ఉండగా, 43 కిలోమీటర్ల టన్నెల్‌కుగాను 10 కిలోమీటర్ల మేర పనులు ఇంకా పూర్తికాలేదు. ఏళ్లుగా కాలయాపన చేస్తూ అలాగే ఉంచేశారు. సొరంగమార్గం పూర్తయితే గ్రావిటీ ద్వారా నల్గొండ జిల్లాకు 5.5లక్షల ఎకరాలకు నీరిచ్చేఅవకాశం ఉంది. టన్నెల్‌ను పూర్తిగా తవ్వకపోవడంతో ప్రభుత్వం రూ.10వేల కోట్లు అదనపు భారాన్ని మోయాల్సి వస్తున్నది. దీంతో సొరంగాన్ని త్వరితగతిన పూర్తిచేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రైతు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పూర్తయిన ప్రాజెక్టుల బ్రాంచ్‌కెనాళ్లు, ఫీల్డ్ కెనాళ్లు తవ్వని నేపథ్యంలో పూర్తి ఆయకట్టు సాగులోకి రావడంలేదు. తద్వారా వేల కోట్లు పెట్టుబడితో ప్రాజెక్టులు కట్టినా ప్రజాప్రయోజనాలు నెరవేరడంలేదు. ఏళ్లతరబడి పెండింగ్‌లో పెట్టడం మూలంగా రాష్ట్రాల మధ్య తగాదాలు పెరుగుతున్నాయి. ఒకవైపు మెట్ట ప్రాంతాల రైతులు, ప్రజలు నీరువస్తుందనే ఆశతో ఎదురుచూస్తూ నిరాశకు గురై వలసలు పోతున్న దుస్థితి. రుణగ్రస్తులైన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి. కృష్ణానదిపై చేపట్టిన ప్రాజెక్టులు, లిఫ్టులు సత్వరమే పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# బలహీనవర్గాల విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే

**తండ సదానందం**

విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను చదును చేయాలని సమాజ పరివర్తనే లక్ష్యంగా, విద్య ద్వారానే బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమని తలచి, 18వ శతాబ్దపు మధ్య యుగపుకాలంలోనే విద్యాప్రాముఖ్యతను గ్రహించి విద్యాభివృద్ధికోసం, సమాజం మార్పుకోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు మహాత్మాజ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతులు. ఆ రోజుల్లో విద్య నుంచి దూరం పెట్టబడిన వారు శూద్రులు, దళితులు, స్త్రీలు. వీరికి సంబంధించిన విద్యపై ఎన్నో కఠినమైన ఆంక్షలు విధించడం జరిగింది. స్త్రీల విద్యపై నిషేధం, బాల్యవివాహాలు, అంటరానితనం, మూఢనమ్మకాల వంటి సామాజిక రుగ్మతలపై ప్రజలను చైతన్యపరచడానికి, ఆ క్రమంలో బ్రాహ్మణీయ ఆధిపత్యకులాల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ధైర్యంగా ప్రాణాలను పణంగాపెట్టి నిలబడి, బలహీనవర్గాలకు ముఖ్యంగా స్త్రీలకు విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే. భర్త మహాత్మ జ్యోతిబాపూలే నుండి విద్య నేర్చుకుని ఎన్నో ఆటంకాలు, అవరోధాలు హత్యాప్రయత్నాలు చేసినప్పటికీ వెనుకడుగు వేయకుండా స్త్రీల విద్య అభివృద్ధికి కృషిచేసిన దారిదీపం, విద్యక్రాంతి రేఖ సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయి పూలే 1831 జనవరి మూడో తేదీన దక్షిణ మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయాగావ్ నీ అనే చిన్న పల్లెటూరిలో కండోజీనేవారే పాటిల్, లక్ష్మీబాయి పుణ్యదంపతులకు మాలికులంలో జన్మించారు. వారి తండ్రి కండోజీ చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన తగాదాలను పరిష్కరిస్తూ కష్టాల్లో ఉన్న నిరుపేదలకు, నిస్సహాయులకు సహాయం చేస్తూ, ప్రజలందరిచే గౌరవింపబడేవారు. నిర్భాగ్యులకు, నిస్సాయులకు సావిత్రిబాయి పూలే ఇల్లు ఆశ్రయం కల్పించేది. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్న చందంగా సావిత్రిబాయి చిన్నప్పటి నుంచి అల్లరి, చలాకీగా ఉంటూ బాల్యం నుండే సమాజసేవ, నాయకత్వ లక్షణాలు తండ్రి నుండి అలవర్చుకుంది. చిన్నప్పటి నుండి తల్లి దండ్రులకు వారి పనులలో సహాయం చేస్తూ ధైర్యంగా, నిర్భయంగా ఉండేది. క్రీస్తు శకం 1840లో 9 సంవత్సరాల సావిత్రిబాయి పూలే వివాహం 13 సంవత్సరాల జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది. సావిత్రిబాయి మనస్తత్వం, స్నేహశీలి, కలుపుగోలు మనిషి కావడం చేత అత్తవారింట అందరి మనసులను దోచుకుంది. జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేలు స్నేహితులుగా పెరిగారు. ఇద్దరు కూడా ఒకరి అడుగుజాడల్లో ఒకరు నడుస్తూ కష్టనష్టాలలో పలుపంచుకుంటూ ఆదర్శ భార్యభర్తలుగా నిలిచారు. బాధితులకు పీడితులకు సహాయంగా ఉంటూ ప్రజలను చైతన్యవంతులను చేసేవారు. అందరికీ చదువును అందించే దిశలో ముందుండేవారు. ఆనాడు సమాజంలోని దళితులు, పీడితుల జీవితాలలో వెలుగు నింపేందుకు అవసరమైన చదువును అందించే ఉద్యమం మొదలుపెట్టారు. అపారమైన మేధస్సు, పనిచేసే స్వభావం కలిగిన జ్యోతిబా పూలే పుస్తకాలు చదువుకోవడం అలవాటు చేసుకున్నాడు. అప్పుడే స్త్రీలకు చదువు తప్పనిసరి అన్న విషయాన్ని గుర్తించాడు. ఆయన ఆలోచనలన్నీ స్త్రీలచదువు పట్ల కొనసాగాయి. ఆక్రమంలోనేసావిత్రి ని కూడా చదివించా లని అనుకున్నారు.



నేడు సావిత్రిబాయి పూలే జయంతి

చదువుకోవాలని ఆమెతో ప్రస్తావించగా మొదట ఆమె నిరాకరించినప్పటికీ మనిషి చదువులేకపోతే అసంపూర్ణంగా ఉంటాడన్న విషయాన్ని గుర్తించింది. ప్రతి ఆడపిల్లకు చదువు అవసరం. ఆ రోజుల్లో చదువుకోడం సాధ్యమయ్యేదికాదు. ఎన్నో తర్జనభర్జనల అనంతరం ఆమె ఇంట్లోనే చదువుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. స్త్రీ విద్యా అవశ్యకతను అనుభవపూర్వకంగా గుర్తించిన పూలే 1848లో స్త్రీల కోసం పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. స్త్రీ విద్య పాపం అనుకునే బ్రాహ్మణీయ భావజాలంపై పోరాటం మొదలుపెట్టారు. ఆరోజుల్లో స్త్రీలజీవితం కష్టాల కడలి. స్త్రీల పట్ల నీచమైన అభిప్రాయాలను కలిగి ఉండేవారు. సకల అరిష్టాలకు స్త్రీ మూలం అని నమ్మేవారు. ఇలా స్త్రీల పట్ల నీచమైన అభిప్రాయాలను కలిగి ఉండటాన్ని సావిత్రిబాయి పూలే గ్రహించింది. బ్రాహ్మణీయ అగ్రకుల ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటానికి విద్యను ఆయుధంగా చేసుకుంది. జ్యోతిబాపూలే తోడుగా స్త్రీవిద్య కోసం, స్త్రీ సంక్షేమం కోసం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం అడుగు ముందుకు వేసింది. చదువు నేర్చుకునే క్రమంలో ఆమె ఎన్నో పుస్తకాలు చదివి ఎంత దారుణ స్థితిలో ఉందో అర్థం చేసుకుంది. సమాజంలోని వివక్షతలకు చలించిపోయిన సావిత్రిబాయి మనసులో సమాజం కోసం ఏదో ఒకటి చేయాలన్న కోరిక దృఢంగా బలపడసాగింది. ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలి అనుకుంది. స్త్రీలకు విద్యాగ్రంథాన్ని పూయాలనుకుంది. 1848లో ఒక పాఠశాల స్థాపించాక, 1851లో పూణెలో అమ్మాయిల కోసం మరో స్కూలు ప్రారంభించారు. అనతికాలంలోనే పాఠశాలలన్నీ ప్రగతి పథంలోకి రావడం వల్ల ప్రజలు నెమ్మదినెమ్మదిగా పిల్లలను పాఠశాలకు పంపించడం మొదలు పెట్టారు. ఇలా మెల్లమెల్లగా పూలేదంపతులు 18 స్కూళ్లను ప్రారంభించారు. సావిత్రిబాయి పూలే చేస్తున్నటువంటి బృహత్తర కార్యాన్ని ప్రశంసించాల్సిందిపోయి, సహించలేక బాలికలకు చదువా? కింది కులాల వారు చదువుకుంటే ఆర్థికవ్యవస్థ తారుమారు అవుతాయని, వాళ్లు జ్ఞానవంతులవుతారని భయం. ఎన్నో బాధలను, కష్టనష్టాలను ఎదుర్కొంటూ పూలే దంపతులు స్కూళ్లను కొనసాగించారు. ఆత్మహత్య చేసుకోబోతున్న కాశీభాయి అనే వితంతు మహిళను కాపాడి పురిటి నొప్పుల్లోనే యశ్వంతరావు అనే కుమారుడ్ని దత్తత తీసుకొని పెంచి పెద్దచేశారు. 1876-77లో మహారాష్ట్రలో భయంకరమైన కరవువచ్చి తిండిలేక ప్రజలంతా ఆకలితో చస్తున్న సందర్భంలో సత్యశోధక్, సమాజ్ అనే సంస్థ ద్వారా అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. సావిత్రిబాయి పూలేఒక మంచి ఉపాధ్యాయులు మాత్రమేకాకుండా, సమాజ సేవిక మాత్రమే కాదు మంచి కవయిత్రి కూడా. ఆమె రచించిన మొత్తం ఆరుపుస్తకాలు అందులో రెండు కావ్య సంగ్రహాలు. ఆమె రచించినటువంటి కావ్య పుష్పాలు అనే సంపుటి చాలా గొప్పది. కులం, మతం పేరుతో సాగించే దురాచారాలు, దళితులపై, మహిళలపై జరిపిన అవమానాలు, అత్యాచారాల నుండి పీడితులను విముక్తి చేయడం కొరకు ప్రజలకు విద్యాబోధన ప్రారంభించారు. తన సొంత జీవితాన్ని పట్టించుకోకుండా సమాజం పట్ల బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించిన వారు సావిత్రిబాయి పూలే దంపతులు. 1897లో పూణెలో ప్లేగ్‌వ్యాధి ప్రబలంగా వచ్చింది. జీవితాంతం ఇతరుల బాగుకోసం అలుపెరుగక పోరాడిన సావిత్రిబాయి పూలే ప్లేగ్ వ్యాధి సోకి మృత్యువుతో పోరాడలేక 1897 మార్చి 10వ తేదీన తుదిశ్వాస విడిచింది. ●

# కెసిఆర్ పార్టీ ఆంధ్రాలోకి వస్తే అభాసుపాలు కాక తప్పదు: పేర్ని నాని



**విజయవాడ.జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కేసీఆర్ పార్టీ ఆంధ్రాలోకి వస్తే అభాసుపాలు కావడం ఖాయమని ఏపీ సమాచార ప్రసారశాఖ పూర్వపు మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) జోస్యం చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ ఆంధ్రాలో పోటీ చేయడానికి వస్తే ఒరిగేదేమి ఉండదన్నారు.రాష్ట్రంలో ప్రజాశాంతి పార్టీ నాయకుడు కేఏ పాల్‌కుడా 175 స్ధానాల్లో పోటీ చేసాడన్నారు.ప్రజలు ఎటువంటి తీర్పు ఇచ్చారో తెలిసిందేనన్నారు.కరెంటు దొంగ కేసీఆర్ రాష్ట్రంలోని వస్తే ప్రజలు అంత అమాయకులు కాదన్నారు.ఎలా గుణపాఠం చెబుతారో ఎదురు చూడమనండి వ్యాఖ్యానించారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు,మంత్రులపై విరుచుకుని పడ్డారు. తెలంగాణా మంత్రులు ఏపీని ఏం ఉద్దరిస్తారని ప్రశ్నించారు.శ్రీశైలం.నాగార్జునసాగర్‌ల నుంచి దొంగ కరెంట్ తీసుకుంటున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ ఏపీలో పోటీ చేయడంలో తప్పు లేదన్నారు. కేఏపాల్ కుడా ఏపీలో పోటీ చేసారు.చాలా కలలు కన్నారు.ఏమైంది.అంత కన్నా ఘోరంగా బిఆర్ఎస్ పరిస్ధితి ఉంటుందన్నారు.తెలంగాణా మంత్రులు సిగ్గు లేకుండా మాటా ్లడుతున్నారన్నారు.మోడీ.అమిత్‌షా ఎప్పుడొస్తారోనన్నారు. తెలంగాణా మంత్రులు భయంతో ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేసారు.ఏపీకి ద్రోహం చేసింది తెలంగాణా నేతలేనన్నారు.ఏపీని తెలంగాణా నేతలే వెన్నుపోటు పొడుతుసున్నారని ఆరోపించారు.ఏపీ చెందిన ఆస్తులు పంచారా?,డబ్బులిచ్చా ్చరా? విద్యుత్తు బకాయిలు చెల్లి ంచారా? అని పలు ప్రశ్నలు సంధించారు.రాష్ట్రంపై విషం కక్కుతున్న బీఆర్ఎస్‌లోకి వెళ్ళాలనుకునే నేత ఏలాంటి గతి పడుతుందో చూడండన్నారు.తెలంగాణా మంత్రి మల్లారెడ్డికి పిచ్చిపట్టిందన్నారు.ఆయన పార్టీ ఏపీలో 175 స్ధానాల్లో పోటీ చేసి గెలుస్తామని కోతలు కోస్తున్నాడన్నారు.పనిపాటా లేని అయిదారుగురు కేసిఆర్‌ను కలిసి రాగానే ఆ పార్టీ ఇక్కడ బలపడుతుందా అన్నారు.ఆ పార్టీలోకి చేరతారని ప్రచారం జరుగుతున్న నాయకులు పరిస్ధితి అందరికి తెలుసునన్నారు.రాష్ట్ర ్టంలో కందుకూరు పరిణామంతో చంద్రబాబు మారలేదన్నారు.గుంటూరు ముగ్గురు మహిళలను ఆశ చూపించి మీటింగ్ రప్పించి చనిపోవడానికి కారణంగా మారాడన్నారు.ఇప్పుడు అతని అనుకూల మీడియా చంద్రబాబును పక్కకు తప్పించి ఇదంతా ఎన్ఆర్ఐ సంస్ధ పని ప్రచారం చేస్తున్నాయన్నారు.చంద్రబాబుకు 2024 చివరి ఎన్నికలన్నారు,తమ పార్టీ ఏపీ సంక్షేమానికి శ్రమిస్తుందని,రాష్ట్రానికే పరిమితమై పనిచేస్తోందన్నారు.

# దక్షిణ మధ్య రైల్వే అదనపు జిఎంగా ఉదయ్‌కుమార్‌రెడ్డి



**గుంతకల్లు రైల్వే, జనవరి 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరనల్ మేనేజర్‌గా పి.ఉదయ్‌కుమార్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న అరుణ్‌కుమార్ జైన్‌కు పూర్తి స్ధాయి జనరల్ మేనేజర్‌గా పదోన్నతి రైల్వే బోర్డు కల్పించిన విషయం విధితమే. దీంతో గత కొన్నిరోజులుగా ఖాళీగాఉన్న దక్షిణ మధ్య రైల్వే అదనపు జిఎంగా ఉదయ్‌కుమార్ రెడ్డిని నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఉదయ్‌కుమార్‌రెడ్డి నేపథ్యం : యూనియన్ పబ్లిక్ సర్విస్‌కమిషన్ 1983లో నిర్వహించిన స్పెషల్ క్లాస్ రైల్వేఅప్రెంటీస్ ద్వారా రైల్వేలో ప్రవేశం పొందిన ఆయన బీహార్‌లోని జమల్పూర్‌లో ఇండియన్ రైల్వే ఇన్స్ట్యూట్ ఆఫ్‌మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ (ఇర్మీ)లో తన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని 1986లో ఐఆర్ఎస్ఎంఈ క్యాడర్‌లో ఆగ్నేయ రైల్వే జోన్‌లో ఎఎంఈగా తన కెరీర్‌ను ప్రారంభించారు. బెంగుళూరు రైల్వే రిక్రూట్‌మెంట్‌బోర్డు చైర్మన్‌గా, దక్షిణ మధ్య రైల్వే లాలాగూడ వర్క్‌షాప్ చీఫ్ వర్క్‌షాపు మేనేజర్‌గా, సదరన్ రైల్వే, తిరుచిరాపల్లి డిఆర్ఎంగా, చీఫ్‌వర్క్‌షాప్ ఇంజినీర్‌గా, చీఫ్ మెకానికల్ ఇంజినీర్‌గా, ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ చీఫ్ ప్లానింగ్ ఇంజినీర్‌గా, ముఖ్య పరిపాలన అధికారిగా వివిధ హోదాల్లో పనిచేశారు. దేశ విదేశాల్లో నాయకత్వ, స్ట్రాటజిక్ తదితర అంశాలపై శిక్షణపొందిన విశేషం, నైపుణ్యాం, అనుభవంగల అధికారిగా గుర్తింపు పొందారు.

# దిశ ఎన్‌కౌంటర్ కేసుపై హైకోర్టులో విచారణ

## ● నిందితుల ఎన్‌కౌంటర్ బూటకమని హతుల తరపు న్యాయవాది వాదనలు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:**దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన దిశ హత్యాచార కేసులో నిందితుల ఎన్‌కౌంటర్‌పై జస్టిస్ సిర్పూర్‌కర్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఁపై హైకోర్టులో సోమవారం విచారణ సాగింది. ఈ విచారణలో ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన నిందితుల తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ వృందా గ్రోవత్ తన వాదనలు వినిపించారు. నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ బూటకమని ఆమె వాదించారు. ఈ ఎన్‌కౌంటర్ బూటకమని, పోలీసులు కావాలనే కాల్చిచంపి, కట్టుకథ అల్లారఁని ఆమె హైకోర్టుకు తెలిపారు. పోలీసు కస్టడీలో వున్న నలుగురు నిందితులను సీన్ రీ కన్‌స్ట్రక్షన్ పేరిట షాద్‌నగర్‌కు సమీపంలోని చటాన్‌పల్లికి తీసుకువెళ్లి అక్కడ కాల్చి చంపారని ఆమె వాదించారు. నిందితుల విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు అభ్యంతకరంగా, అమానవీయంగా వుందని కార్వేల్ తెలిపారు. సిసిటివిలో లారీని చూసిన లారీ యజమాని శ్రీనివాస్ రెడ్డి మొదట నిందితులను గుర్తు పట్టారని పోలీసులు తెలిపారని, కానీ కమిషన్ విచారణ స మయంలో దీనికి విరుద్దంగా పోలీసు లు వాంగ్మూలం ఇచ్చారని ఆమె హైకోర్టు దృష్టికి తెచ్చారు. కీలకమైన విషయంలో పోలీసులు పరస్పరభిన్నంగా వాంగ్మూలాలు ఇవ్వడం గమనించాలని ఆమె తెలిపారు.
నిందితులను పోలీసులు కోర్టుకు అప్పగించాల్సి వుండగా ఏకపక్షంగా అన్యాయంగా కాల్చి చంపడం దారుణమని, ఈ విషయంలో పోలీసులపై చర్యలు తీసుకోవాలని, ఇ ందులో పాల్గొన్న పది మంది పోలీసులపై హత్యానేరం కింద కేసులు నమోదు చేయాలని ఇదే సమయంలో ఎన్‌కౌంటర్‌లో మరణించిన నలుగురి కుటుంబాలను ఆదుకోవాలని ఆమె కోరారు. నిందితుల తరపున ఆమె వాదనలు సోమవారం ముగిశాయి.
ఈ విషయంలో ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించాల్సి వుంది.
ప్రభుత్వం తరపు న్యాయవాది తన వాదనలను ఈ నెల 23వ తేదీన వినిపించ నున్నారు.
దీంతో ఈ కేసును హైకోర్టు జనవరి 23వ తేదీకి వాయిదా వేసింది.

# గుంటూరు తొక్కిసలాట ఘటనలో ఎన్ఆర్ఐ శ్రీనివాసరావుపై కేసు నమోదు

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు తొక్కిసలాట ఘటనలో ఎన్ఆర్ఐఉయ్యూరు శ్రీనివాసరావుపై పోలీసులు కేసు నమోదు చేసారు.ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుసుకున్నట్లు సమాచారం. ప్రవాస భారతీయుడు ఉయ్యూరు శ్రీనివాస్ నేతృత్వంలోని ఉయ్యూరు ఫౌండేషన్ గుంటూరు సదాశివ నగర్‌లోని వికాస్ హాస్టల్ మైదానంలో చీరల పంపిణీ, చంద్రన్న సంక్రాంతి కిట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఆదివారం టీడీపీ అదినేత చంద్రబాబు రాక సందర్భంగా భారీగా జనాన్ని ఆకర్పించే క్రమంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.అయితే చంద్రబాబు ఆలస్యంగా ఈ కార్యక్రమానికి రావడంతో పాటుగా పంపిణీని ఓ వాహనంపై నుంచి ఇచ్చే ఏర్పాట్లు చేసారు.చీరలు పంపిణీ ఆరంభమవుతుందనే హడావిడితో మహిళలు ముందుకు తోసుకుని రావడంతో అక్కడ కొందరు కిందపడటం వారిపై వెనుకవారు దూసుకుని నడవడంతో ముగ్గురు మహిళలు మరణించారు.పలువురు స్త్రీలు గాయపడ్డారు.ముందు పార్టీ కార్యక్రమంగా ఈ పంపిణీ వ్యవహారంపై ప్రచారం జరిగినా దుర్ఘటన అనంతం వ్యవహారం ఎన్ఆర్ఐ సంస్ధకు సంబంధించిందిగా టీడీపీ నేతలు వెల్లడించారు.దీంతో పోలీసులు ఉయ్యూరు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# రైతుల ఖాతాల్లో రూ.265.18 కోట్లు

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** రైతు బంధు కింద 265.18 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ఐదవ రోజు సోమవారం రాష్ట్రంలోని 1,51,468 మంది రైతులకు చెందిన 5,30,371.31 ఎకరాలకు సంబంధించి నిధులు విడుదల చేశామన్నారు. రైతుల కళ్లలో ఆనందమే కేసీఆర్ లక్ష్యమని చెప్పారు. ఎనిమిదేళ్లలో రాష్ట్రంలో వ్యవసాయ రంగ స్వరూపమే మారిపోయిందని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ పథకాలు చారిత్రాత్మక మైనవన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు చూసి దేశంలోని యావత్తు రైతాంగం భారతీయ రాష్ట్ర సమితి వైపు చూస్తోందన్నారు.

# ఎపి, టిఎస్ మధ్య మరో వివాదం

## సంగమేశ్వరం టూర్‌కు బ్రేక్

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** విద్యుత్ బకాయిలు, పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామా లు, శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి, కృష్ణా జలాల నీటి కేటాయింపులు, ఉమ్మడి ఆస్తుల విభజన తదతర అంశాలపై ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య వివాదాలు నడుస్తుండగా, తాజాగా మరో వివాదం తెరముందుకు వచ్చింది. కృష్ణా నదిలో ప్రయాణీకులను సంగమేశ్వరానికి తరలించే విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన బోటు నిర్వహాకుల మధ్య ఈ తాజా వివాదం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూలు జిల్లా సోమశిల దగ్గర కృష్ణా నది మధ్యలోనే ఇరు రాష్ట్రాల బోటు నిర్వహాకుల వివాదం చెలరేగి పడవలపై కొట్టుకోవడానికి సిద్ధం కావడంతో ఉద్రిక్త పరిస్థితుల చోటు చేసుకున్నాయి. తెలంగాణ బోట్లను సోమశిల నుండి సిద్ధేశ్వరం వరకే నడపాలని ఆంధ్రప్రదేశ్ బోటు నిర్వహకులు, సంగమేశ్వరం గుడికి రావద్దని తెలంగాణ బోటు నిర్వహకులకు సూచించారు. దీనిపై తెలంగాణ బోటు నిర్వహకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అందుకు ససేమిరా అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. దీంతో ఇరు రాష్ట్రాలకు చెందిన బోట్ల యజమానులు గొడవకు దిగారు. ఈ విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలకు సర్దిచెప్పి అక్కడ నుండి పంపించివేశారు. ఈ వివాదం సమసే వరకూ ఇరు రాష్ట్రాల బోట నిర్వహకులు ఎవరూ పడవలను తిప్పకూడదని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.

# బిఆర్ఎస్‌లోకి మరికొందరు!

≫చేస్తే నిలిపివేస్తామని, మోడీకి ఈ వేదిక మీద నుంచి చెప్తున్నా, విశాఖ ఉక్కును మోడీ అమ్మినా మళ్లీ బిఆర్ఎస్ తిరిగి తీసుకుంటుందని,పబ్లిక్ సెక్టార్‌లో పెట్టుకుంటామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.
బిఆర్ఎస్ ఒక భాషకో,ప్రాంతానికో వ్యక్తికో కాదని, ఇది ఒక యజ్ఞమని,కష్టాలు,నష్టాలు రావచ్చని, ఏ గొప్ప పని ప్రారంభించినా అవహేళనలు ఎదురవుతాయని,మనం ప్రారంభించిన తర్వాత హేళన చేయడం ప్రారంభిస్తారని ఆ తర్వాత మన మీద దాడి చేస్తారని,చివరకు మనకు విజయం చేకూరుతుందన్నారు. మనకు భవిష్యత్తులో శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని, ఎందుకు బిఆర్ఎస్ అనేది లెక్చరర్లు చెబుతారన్నారు. సంక్రాంతి పండుగ మరుసటి రోజు నుంచి పార్టీ కార్యకలాపాలను విస్తృతి చేస్తామన్నారు. ఏపీ నుంచి వచ్చిన నేతలందరికీ స్వాగతం చెప్పడంతో పాటు చాలా పెద్ద బాధ్యత పెట్టబోతున్నాని తెలిపారు. ఒకప్పుడు స్వాతంత్ర్యానికి పూర్వం రాజకీయాలంటే త్యాగం, జీవితాలను ఆస్తులను,కుటుంబాలను అవసరమైతే ప్రాణ త్యాగం చేసేటటువంటి రాజకీయాలు ఉండేవని పేర్కొన్నారు. ఆ తర్వాత స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో నాటి ప్రధాని నెహ్రూ అధ్వర్యంలో,అంబేద్కర్ మార్గదర్శనంలో రాజ్యాంగాన్ని రూపకల్పన చేసుకుని కార్యకలాపాలు మొదలు పెట్టామన్నాని,చక్కటి ప్రయాణాన్ని మొదలు పెట్టామని కెసిఆర్ గుర్తు చేశారు. వార్షిక ప్రణాళికలు,ఒక విజన్,డైరెక్షన్ ఏ పద్ధతిలో ఈ దేశం ముందుకు పోవాలని చాలా ప్రయత్నాలు జరిగాయి. కొన్ని బాటలు వేయబడ్డాయని. తర్వాత రాజకీయాలు,ప్రజా జీవితంలో అనేక మార్పులు సంభవించాయని తెలిపారు. గత 50 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాకు అవగాహన కలిగినటు వంటి భారత దేశం ఏ దశకు చేరుకోవాల్సో చేరుకోలేదని, ప్రజల కోరికలు,స్వాతంత్ర్య ఫలాలు సిద్ధంచలేదని తెలిపారు. మన కంటే అమెరికా,చైనా ముందున్నవని పేర్కొన్నారు. అమెరికా భూభాగంలో 29శాతం మాత్రమే వ్యవసాయ భూములు ఉన్నాయని, 16శాతం మాత్రమే సాగు యోగ్యమైన భూమి చైనాలో ఉందని, కానీ మన దేశంలో 50శాతం భూమి సాగుకు అనుకూలంగా ఉందని, 83 కోట్ల ఎకరాల భూమి ఉంటే అందులో దాదాపు 40కోట్ల ఎకరాల భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉందని కెసిఆర్ తెలిపారు. వ్యవసాయం బాగా,అద్భుతంగా జరగాలంటే సూర్యకాంతి ఉండాలని, అప్పుడే పంటలు పండుతాయన్నారు. సూర్యకాంతి కూడా అపారంగా ఉందని, మన వద్ద మూడు రకాల పర్యావరణ మండలాలు ఉంటాయని, సముద్ర తీర ప్రాంతాల్లో ఉండే వాతావరణం పలు రాష్ట్రాల్లో ఉందని, అతిశీతలంగా ఉండే హిమాలయాలు కూడా ఉన్నాయని, అగ్రో క్లైమాటిక్ కండిషన్‌లో యాపిల్,మామిడి పండుతాయన్నారు. మన దేశంలో ప్రతి ఏడాది ఒక లక్షా 40వేల టిఎంసీల వర్షం కురుస్తోందని, ఇది కేంద్రం చెబుతున్న లెక్క అని, 70వేల టిఎంసీల నీరు పుష్కలంగా ఉందని, పనిచేసేటటువంటి మనుషులు ఉన్నారని తెలిపారు. తగిన పద్ధతిలో ముందుకె వెళ్తే ప్రపంచంలోనే ఉండియా బెస్ట్ ఫుడ్ చైన్ కలిగి ఉంటే కంట్రీగా ఉండాలని తెలిపారు. మన రైతు లోకమంతా బ్రహ్మాండంగా ఉండాలని,కానీ 13 నెలల పాటు రైతులు ధర్నాలు చేసి,ప్రాణాలు కోల్పోయారని కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయాల విలువైన పామాయిల్, కందిపప్పును దిగుమతి చేసుకుంటున్నామని, ఎందుకు ఈ దేశం వంచించబడుతున్నది ఈ దుస్థితి కొనసాగాల్నా లేదు నివారించబడాల్నా.. ప్రజా జీవితంలో ఉండే ప్రతి వ్యక్తి ఆలోచించాలి. మహోజ్వలమైన భారత నిర్మాణం కోసమే బిఆర్ఎస్ మన దేశంలో స్థాపిత విద్యుత్ శక్తి 4 లక్షల మెగావాట్లు, కానీ దేశం ఏనాడూ కూడా రెండు లక్షల 10వేల మెగావాట్లకు మించి వాడలేదన్నారు.



# స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా డాక్టర్ ఈడిగ అంజనేయగౌడ్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా డాక్టర్ ఈడిగ ఆంజనేయగౌడ్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని సోమవారం ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ చేతుల మీదుగా డాక్టర్ ఆంజనేయగౌడ్ అందుకున్నారు. తనను చైర్మన్‌గా నియమించినందుకు ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం..

# నిందితుల రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నలుగురు నిందితుల రిమాండును ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టు మ రోమారు పొడిగించింది. ఈ మేరకు సోమవారం నాడు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా వున్న అరబిందో ఫార్మ డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డి, బినోయ్‌బాబు, విజయ్‌నాయర్, బోయినపల్లి అభిషేక్‌రావుల రిమాండు సోమవారంతో ముగియడంతో నలుగురిని ఈడీ అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరచగా ఈ కేసును విచారించిన కోర్టు ఈడీ విజ్ఞప్తి మేరకు నలుగురి రిమాండును ఈ నెల ఐదవ తేదీ వరకు పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ కేసులో జనవరి ఐదవ తేదీన ఇడి మరో ఛార్జిషీట్ దాఖలు చేయనుండడంతో అప్పటి వరకు నిందితులను రిమాండులో వుంచాలని ఈడీ తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ కేసులో ఇడి ఇప్పటికే 181 పేజీలతో కూడిన ఛార్జిషీట్ దాఖలు చేయడం తెలిసిందే. ఇందులో ఇండో స్పిరిట్ నిర్వాహకుడు సమీర్ మహేంద్రు పాత్రపై ఎక్కువ వివరాలను ఇడి పొందుపరిచింది. ఇదే సమయంలో టిఆర్ఎస్ ఎంఎల్ఎ, కెసిఆర్ తనయ కవితతోపాటు ఎపిలోని వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన సమీపబంధువు మాగుంట రాఘవరెడ్డి, హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లై, ఇండియా హెడ్ అధినేత ముత్తా గౌతం, బోయినపల్లి అభిషేక్‌రావుల పేర్లను కూడా పొందుపరిచింది. ఛార్జిషీట్ లోని 95, 96, 125 పేజీలలో కవిత పేరును ఇడి ప్రస్తావించింది.

# ఎసిబి కోర్టును సమర్ధిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ దాఖలు చేసిన మెమోను ఎసిబి కోర్టు కొట్టివేయడాన్ని సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతిస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం 10గంల నుంచి 2 గంటల వరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించిన తలపెట్టిన బిజెపి పోలింగ్ బూత్ సభ్యుల సమ్మేళనం సన్నాహకాల కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్సు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్, సునిల్ బన్సా ల్‌లు ఢిల్లీ నుంచి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగిస్తూ శ్రేణులకు మార్గనిర్దేశనం చేశారు.
ఈ సమావేశంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, తమిళ నాడు సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి,మాజీ ఎంపి బూరనర్స య్య, దుగ్యాల ప్రదీప్‌కుమార్, బంగారు శృతి పాల్గొన్నారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో బిజెపిని బదనాం చేసేందుకు సిఎం కెసిఆర్ పన్నిన కుట్ర ఈ ఎమ్మెల్యేల కేసు మరోసారి నిరూపితమైందన్నారు.

## అడవుల రక్షణ, పచ్చదనం

# పెంపునకు మొదటి ప్రాధాన్యత

● అరణ్యభవన్‌లో కొత్త సంవత్సర సంబురాలు
● పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** అడవులు రక్షణ, పచ్చదనం పెంపు మొదటి ప్రాధాన్యత అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పనిచేయాలని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. విధుల్లో క్రమశిక్షణ, వృత్తి పట్ల నిబద్ధతతో వ్యవహరించా లన్నారు. పచ్చ దనం పెంపునకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సా హం, దేశంలో మరే ఇతర రాష్ట్రం ఇవ్వడం లేదని గుర్తించాలన్నారు. ఈ మేరకు కొత్త సంవత్స రంలో అందరూ పున:రంకితం కావాలన్నారు. అటవీశాఖ ప్రధాన కార్యాలయం అరణ్యభవన్‌లో ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఉన్నతాధికారులతో కేట్‌కట్ చేశారు. అటవీ అధికారుల సంఘం రూపొందించిన కేలండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ జాయింట్ సెక్రటరీ ఎం.ప్రశాంతి, పిసిసిఎఫ్‌లు లోకేష్ జైస్వాల్, ఎలూసింగ్ మేర, ఎంపి పర్గెయిస్, అదనపు పిసిసిఎఫ్‌లు వినయ్, హైదరాబాద్ డిఎఫ్ఓ జోజీతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**మంత్రిని కలిసిన అటవీశాఖ అధికారులు**

అటవీ, పర్యావరణ,న్యాయ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని పిసిసిఎఫ్ ఆర్ఎం. డోబ్రియాల్‌తోపాటు పలువురు అధికారులు కలిసి కొత్త సంవత్స రం శుభాకాంక్షలు తెలిపారు.



# డ్రగ్స్ కేసులో దూకుడు పెంచిన పోలీసులు

## స్పెషల్ ఆపరేషన్‌లో ఇద్దరు నిందితులు అరెస్ట్

## న్యూ ఇయర్ వేడుకలే లక్ష్యంగా మాదకద్రవ్యాల సరఫరా

## 3 గ్రాముల కొకైన్, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 2, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరంలో నూతన సంవత్స ర వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో డ్రగ్స్ కేసులో ఇప్పటి వరకు పరారీలో ఉన్న ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు. రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో గడచిన ఏడాది నవంబరు 3న నమోదైన కేసులో మోహిత్ అగర్వాల్(30)అలియాస్ మైరాన్ మోహిత్,మన్యం కృష్ణ కిషోర్ రెడ్డి(59) నింది తులుగా ఉన్నారు.వీరిద్దరూ కేసు నమోదైనప్పటి నుంచి పరారీలో ఉన్నారు.తాజాగా హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులతో కల్సి రాంగోపాల్‌పేట పోలీసులు ఇద్దరినీ అరెస్ట్ చేసారు.వారి వద్ద నుంచి 3 గ్రాముల కొకైన్,రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు హైదరా బాద్ సిటీ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ చక్రవర్తి ఆధ్వర్యంలో హెచ్ న్యూ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.రాజేష్,హెచ్ న్యూ ఎస్సై జీఎస్ డానియల్,వారి సిబ్బంది రాంగోపాల్‌పేట ఇన్స్‌పెక్టర్ జి.లింగేశ్వర్ మరియూ వారి సిబ్బంది నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిని అరెస్ట్ చేసారు.నూతన సంవత్స రం సందర్భంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఆపరేషన్ లో వీరిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేసారు.కవాడీగూడా కు చెందిన మోహిత్ అగర్వాల్ అలియాస్ మైరాన్ మోహిత్ గడచిన 12 సంవత్స రాల క్రితం ముంబైకి వెళ్లాడు.అక్కడ ఓ పబ్‌లో వెయిటర్ గా పనిచేస్తూ డ్రగ్స్ సప్లయర్ గా మారాడు.ఈ క్రమంలో 100మంది డిజేలను తన గుప్పిట్లో పెట్టుకున్నాడు.అంతర్జాతీయ స్థాయి లో డీజే ఈవెంట్లు నిర్వహించే స్థాయికి ఎదిగాడు మోహిత అగర్వాల్.,ది అన్ స్క్రిప్ట్,పేరుతో తన వ్యాపారాన్ని ప్రారంభించాడు.ఇది డిజేలను అందించే ఈవెంట్ మేనేజ్ మెంట్ కంపెనీ.దీని ప్రకారం అతను కొన్ని అంతర్జాతీయ ప్రసిద్ధ డిజే ప్లేయర్ల పరిచయాలను సేకరించాడు. ముంబయ్, గోవా, హైదరాబాద్,బెంగుళూరులో పెద్ద పెద్ద పార్టీలు నిర్వహించడం ప్రారంభించాడు.పబ్ ఓనర్లతో పాటు అంతర్జాతీయ డిజేలకు అతను ప్రోత్స హకాలు ఇవ్వడం ద్వారా వారితో చాలా సన్నిహిత సంబంధాలను పెంచుకున్నాడు.హైదరాబాద్‌లోని పబ్‌లలో సైతం ప్రైవేట్ పార్టీలు నిర్వహించేవాడు.డ్రగ్ పెడ్లర్లు,వినియోగదారులతో 50కి పైగా ఇతను లింకులను కలిగి ఉన్నాడు.క్రమం తప్పకుండా గోవాకి వెళ్లి వచ్చేవాడు.హైదరాబాద్‌లోని వివిధ క్లబ్‌లకు తన సేవలను అందించేవాడు.కొకైన్ వినియోగానికి బానిసయ్యాడు.డ్రగ్స్‌లో కీలక నిందితుడు ఎడ్విన్‌తో కూడా మోహిత్ కు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. నిర్వహిస్తున్నాడు.పార్టీలు నిర్వహిస్తూ కొకైన్‌కు బానిసగా మారిన మోహిత్ పలువురికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.
మరో నిందితుడైన హైదరాబాద్‌లో కేఎంసీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నడుపుతున్న మన్యం కృష్ణకిషోర్ రెడ్డిని కూడా పోలీసులు అరెస్ట్ చేసారు.ఇతను పబ్బుల్లో స్నేహితులకు పార్టీలు ఇస్తూ తను కూడా స్నేహితులతో కల్సి డ్రగ్స్ తీసుకోవడం ప్రారంభించాడు.డ్రగ్స్ సేవించేందుకు తరచూ గోవా వెళ్లి వస్తుంటాడని చెప్పారు.ఎడ్విన్‌తో కూడా ఇతనికి పరిచయాలు ఉన్నాయన్నారు.అతనితో పాటు బెంగుళూరు లోని మరో వ్యక్తితో కిషోర్‌కు పరిచయం ఏర్పడింది.బెంగుళూరు నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్‌ను ఆ వ్యక్తి ట్రావెల్స్ బసు ్సల్లో పంపుతుండగా అతనికి కృష్ణకిషోర్‌రెడ్డి గూగూల్‌పే ద్వారా డబ్బులను పంపి డ్రగ్స్ తీసుకుంటున్నాడని,పోలీసులు వివరించారు.వీరిద్దరూ వాట్సప్ కాల్స్ మాట్లాడుకునే వారన్నారు. ప్రత్యేక ఆపరేషన్ లో ఆదివారం రోజున నిందితుడు మన్యం కృష్ణకిషోర్ రెడ్డి తన నివాసంలో ఉండగా హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) రాం గోపాల్‌పేట పోలీసులు అతన్ని అరెస్ట్ చేసామన్నారు.నిందితుడు మోహిత్ అగర్వాల్ భార్య సినీనటి నేహాదేశ్ పాండే పలు తెలుగు సినిమాల్లో నటించారు.

**సామాన్య ప్రజలకు విజ్ఞప్తి**

ఇటీవల కాలంలో అనేకమంది యువకులు, విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడటం,నేరాలు చేయడం, ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం మనం చూస్తున్నామని,ఈ ఘటనలకు అనేక కుటుంబాలు బలి అయ్యాయని పోలీసులు తెలిపారు.యువత,విధ్యార్థులు డ్రగ్స్‌కు బారిన పడవద్దని తల్లి దండ్రులు,తమ పిల్లల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని,పోలీసులను సంప్రదించాలని,లేదా 8712661601 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని,హైదరాబాద్ సిటీ పోలీసులు యువతకు విజ్ఞప్తి చేసారు.సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టాలని,మాదక ద్రవ్యాల రహిత నగరానికి కృషి చేయాలని వారు కోరారు.

## అధిక ధరలకు నిర్మాణ సామగ్రి .. పట్టించుకోని అధికారులు



**యలమంచిలి, జనవరి 2 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణ పరిధిలో గృహ నిర్మాణాలకి అవసరమయ్యే నిర్మాణ సామగ్రిని సప్లై చేసే వారు తమ ఇష్టానుసారంగా తమకు నచ్చిన రీతిలో విక్రయిస్తున్నారు. ఈ బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారికి అధికారులు అనుమతులు ఉన్నాయా లేవా ఒక ప్రక్కన రాష్ట్ర ప్రభుత్వం రీచ్లు ఏర్పాటు చేసి ఇసుకను ఎవరైతే భవన నిర్మాణం చేస్తున్నారో వారికి నేరుగా అందించే కార్యక్రమాన్ని చేపట్టింది దీనివలన వారికి అధిక ధర కాకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక లభ్యమయ్యేది కానీ యలమంచిలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు గృహ నిర్మాణదారులు ప్రధానంగా ఎన్నో ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. గృహ నిర్మాణ దారులు నిర్మాణం సామాగ్రి కోసం ప్రధానంగా ఇందులో ఇసుక కోసం ఈ బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారు నేరుగా వారిని సంప్రదించి మీకు ప్రభుత్వం ఇసుక రీచ్ ద్వారా చాలా సమయం పడుతుందని, అంతేకాకుండా తామే నేరుగా మీకు ఇసుకను అందిస్తామని దాని వల్ల మీకు సమయం కూడా ఆదా అవుతుందని వారిని వారి దగ్గర నుండి అధిక మొత్తంలో నగదును వసూళ్ళు చేస్తున్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఈ బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఈవిషయంలో అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణంలోనే కాకుండా యలమంచిలి శివారు ప్రాంతాల్లో కూడా పోటా పోటీగా భవన నిర్మాణ సామగ్రిని సప్లై చేసే వ్యాపారాన్ని నిర్వహిస్తు అధిక మొత్తంలో లాభాలు గడిస్తున్నారు. కానీ దీని వలన అటు భవన నిర్మాణ యజమానులు ఎంతో నష్టపోతున్నారు. ప్రభుత్వం ఓ ప్రక్క నుండి ఇసుకను ప్రభుత్వం ఇసుక రీచ్లను ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారానే సప్లై చేస్తామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ వాస్తవానికి విరుద్ధంగా ఇక్కడ మాత్రం బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారి చేతుల్లోనే ఇసుక రవాణా జరుగుతుంది. దీనిపై అధికారులు మాత్రం ఎవరికీ సంబంధం లేకుండా ఉన్నట్లు ఉంటున్నారు. దీనిపై అధికారులు సంప్రదించగా వారు బిల్లులు తెచ్చుకుంటున్నారని, బిల్లుల ద్వారానే సప్లై చేస్తున్నారని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణదారులకు యజమానులకు బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారి నుండి రక్షించాలని కోరుతున్నారు. ఈ బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారికి కనీసం అనుమతులు కూడా లేవని కానీ అధిక ధరలకు ఎలా విక్రయిస్తున్నారని వాపోయారు.

## ఏపీ సీఎం కప్ టోర్నమెంట్

**పాడేరు, జనవరి 2,ప్రభాతవార్త**

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికారసంస్థ, విజయవాడ ఏపీ సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించాలని ప్రతిపాదించడం జరిగిందని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు ఎ.జగన్మోహన్ రావు తెలిపారు. అందులో భాగంగా జిల్లా క్రీడాప్రాధికారసంస్థ, విశాఖపట్నం, విశాఖపట్నం అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు సంబంధించి ఏపీ సీఎం కప్ జిల్లా స్థాయి పురుషులు, మహిళలు వాలీబాల్ టోర్నమెంట్లను ఈ నెల నాలుగవ తేదీన అనకాపల్లి జె.ఎం.జె పాఠశాల వాలీ బాల్ (గ్రౌండ్) నందు ఉదయం 8గం.ల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు సంబంధించిన ఆసక్తిగల క్రీడాకారులు (పురుషులు, మహిళలు) ఏపీ సీఎం కప్ జిల్లా స్థాయి టోర్నమెంట్లో పాల్గొనేందుకు సంబంధిత ఇన్చార్జి ఎం.వి.ఎన్ రమేష్ అనకాపల్లి వైజాండ్ కోచ్ను 8125416870 నంబర్లో ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని, సంబంధిత ఆధార్ కార్డు జిరాక్స్ మూడు పాస్పోర్టు సైజ్ ఫొటోస్ పత్రాలతో నేరుగా హాజరు కావచ్చని తెలిపారు.

## 5న జరగబోవు కొత్త పెన్షన్ల వేడుకపై సమీక్ష సమావేశం

**గూడెంకొత్తవీధి జనవరి 2 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ఐదవ తారీఖున జరగబోవు నూతన పెన్షన్ల వేడుక కార్యక్రమంపై ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరవుతారని సమావేశానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించేలాగా చర్యలు చేపట్టాలని మండలంలో సెక్రెటరీలతో, వెల్ఫేర్ అసిస్టెంట్లతో, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించారు. ఎంపీపీ బోయిన కుమారి, సెక్రెటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే**

**రంపచోడవరం, జనవరి 2 ప్రభాతవార్త**

ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు, వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరి కొన్ని సమస్యల దరఖాస్తులు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, రంపచోడవరం ఐటీడీఏ ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతంగను సంబంధించిన సమస్యల దరఖాస్తులను కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యల దరఖాస్తులను పరిష్కార మార్గాలు అన్వేషించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందని ప్రాజెక్ట్ అధికారి పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నాగేశ్వరరావు, ఎండి యూసఫ్, ఏపిడి వెలుగు. ఎ.శ్రీనివాస రావు, ఏడీఎం అండ్ హెచ్వో డా.అనూష, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.కల్పన, డా. రాధిక, పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డా.గోపిక, పిహెచ్ఓ, కె.చిట్టిబాబు, మలేరియా అధికారి రామకృష్ణ, సిడిపిఓ, సంధ్యారాణి, ఎంపీడీవో ఎం.ఆర్ కుమార్బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సాయి సతీష్, రాజేంద్రబాబు, దుర్గాప్రసాద్, ప్రాజెక్ట్ అగ్రికల్చరల్ అధికారి రాంబాబు, ఏడిఏలు సిహెచ్ కెవి చౌదరి, సావిత్రి, ఏజెన్సీ డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ ఎం వివి రమణ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్, కిషోర్, డివిజినల్ సివిల్ సప్లై అధికారి, సి.శ్రీహరి డిప్యూటీ తహశీల్దార్, తాతారావు రవీంద్రబాబు చైతన్యబాబు విశ్వనాథం, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ఎం.సావిత్రి పాల్గొన్నారు.

## వికలాంగులకు పింఛన్లు



**చింతపల్లి జనవరి 2 ప్రభాతవార్త**

గత నవంబర్ నెలలో స్థానిక ఎఎస్ పి.ప్రతాప్ శివ కిషోర్ చొరవతో నిర్వహించిన సదరన్ క్యాంప్ వలన అనేక మందికి ఈ నెల వికలాంగులకు పింఛన్లు మంజూరయ్యాయని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మండలంలోని పంచాయితీలోని కందులగాది గ్రామానికి చెందిన పాంగి ఉమా(11) అంగవైకల్యంతో బాధపడుతుంది. అనేకమార్లు వికలాంగ పెన్షన్ కి దరఖాస్తు చేసుకున్నా ఆమెకు పెన్షన్ మంజూరు కాలేదు. చింతపల్లి సదరన్ క్యాంప్లో పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఉన్నతాధికారులతో మాట్లాడి వికలాంగ పెన్షన్ మంజూరు కొరకు ప్రత్యేక చొరవ చూపడం వల్ల ఆ అమ్మాయికి వికలాంగ పెన్షన్ మంజూరైంది. పెన్షన్ మంజూరుకు కారణమైన ఎఎస్పీ ద్వారా పాంగి ఉమకు వికలాంగ పెన్షన్ సోమవారం అందజేశారు. ఎంపీటీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, కోఆప్షన్ మెంబర్ షేక్ నాజర్ వల్లి, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గణబాబు, కన్వీనర్ దాసరి మచ్చిరాజు ఎంపీడీవో లాలం సీతయ్య, సిఐ కె రమేష్, వాలంటీర్ మండల అధ్యక్షులు వేముల పూడి పరమేశ్వరరావు, వాలంటీర్ పాల్గొన్నారు.

## భూ రీ సర్వే పక్కాగా నిర్వహించాలి : జేసీ



**ముంచంగిపుట్టు, జనవరి 2 ప్రభాతవార్త**

వందేళ్ల తర్వాత నిర్వహిస్తున్న భూ రీ సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వీఆర్వోలు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందితో మండలంలో జరుగుతున్న జగనన్న శాశ్వత భూహక్కు, సమగ్ర భూ సర్వేపై సమీక్ష సమావేశం జిల్లా జేసీ శివశ్రీనివాస్ నిర్వహించారు. ఇప్పటి వరకు గ్రామాల్లో జరిగిన సర్వేపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల సరిహద్దులు, రైతుల భూములు, ప్రభుత్వ భూములు గుర్తిస్తూ సర్వేను చేయాలని రెవెన్యూ సిబ్బందికి జేసీ సూచించారు. రైతుల సమక్షంలో పూర్తి స్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సర్వేను చేపట్టాలన్నారు. అనంతరం వనభసింగి పంచాయితీ లుంగాపుట్టులో జరుగుతున్న సమగ్ర భూ రీ సర్వేను జేసీ శివశ్రీనివాస్ పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల మధ్య భూముల సరిహద్దులు తగాదాలు నివారించేందుకు భూ సర్వే చేస్తున్నామని రెవెన్యూ సిబ్బంది గ్రామ సరిహద్దులు, గ్రామ కంఠ భూమి సరిహద్దులు సర్వే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, గ్రామాల్లో అత్యంత పారదర్శకంగా సర్వే చేయాలని జేసీ అన్నారు. అనంతరం పలు గ్రామాల భూ సమస్యలపై రైతులతో జేసీ శివ శ్రీనివాస్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నర్సమ్మ, ఆర్ఐలు రవికుమార్, మోహన్రావు, వీఆర్వోలు సర్వేయర్లు పాల్గొన్నారు.

## వృద్ధులకు పింఛన్ పంపిణీ



**జి.మాడుగుల, జనవరి 2 ప్రభాతవార్త**

జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగి పంచాయితీ పెదలువ్వాసింగి గ్రామంలో ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న పింఛన్ పెంపు కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పాడేరు శాసన సభ్యురాలు ఆదేశాలమేరకు పింఛన్ దారులకు పంపిణి చేశారు. స్థానిక సర్పంచ్ కొండపల్లి సత్యనారాయణ స్థానిక ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర ఉప సర్పంచ్ గబ్బాడి గణపతి మాజీ సర్పంచ్ గబ్బాడి పండుదొర ఎఎంసి డైరెక్టర్ కోరాబు ఈశ్వర్ పాడల్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పింఛన్ దారులు పాల్గొన్నారు.

## రైతులకు పసుపు ఉడికించు యంత్రం

**జి.మాడుగుల, జనవరి 2 ప్రభాతవార్త**



పసుపు ఉడికించు యంత్రం నేరోడువలస రైతులకు ఆర్బికె ద్వారా అందించిన జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు నుర్మని మత్స్య కొండం, నాయుడు విహెచ్ఎ జీవన్, వాలంటీర్, ఎం.కుర్మానరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీసీసీ ఖలాసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జి.మాడుగుల, జనవరి 2 ప్రభాతవార్త**

గిరిజన సహకార సంస్థలో (జీసీసీ) రేషన్ సరుకులు ఎగుమతి, దిగుమతి చేస్తున్న ఖలాసీ కార్మికుల సమస్యలు ఇబ్బందులు పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.పండుబాబు తెలిపారు. జీసీసీ ఖలాసీ కార్మికుల యొక్క అగ్రిమెంట్ 2021 నుంచి 2022 జనవరిలో పాత అగ్రిమెంట్ గడవు ముగిసి నేటికి సుమారు 13 నెలలు కావస్తున్నా కొత్త రేటు జీవో ఏరియల్స్ విడుదల కాలేదని ఆయన అన్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని ఆయన చెప్పారు. ఈ నెల 4న బుధవారం పూర్తి సమ్మెలోకి దిగుతున్నట్లు ఆయన అన్నారు.

## ఘనంగా తిరువీధి సేవ



**నక్కపల్లి, జనవరి 2 ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో ధనుర్మాసోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినం. ఈ సందర్భంగా సోమవారం రాత్రి స్వామివారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. పుణ్యకోటి వాహనంపై శ్రీరంగ నాధుడిగా వేంకటేశ్వరస్వామి, రాజాధిరాజ వాహనంపై గోదాదేవి అమ్మవారు, పొన్న వాహనంపై శ్రీకృష్ణుడు, ఆంజనేయ వాహనంపై సీతా రాములు, హంస వాహనంపై చిన్ని కృష్ణుడు, అశ్వవాహనంపై ప్రాకార పెరుమాళ్లు, గజవాహనంపై శయన పెరుమాళ్ల, చిన్నపల్లకీపై బుల్లి రాముడు దేవతా విగ్రహాలను అలంకరించి తిరువీధుల్లో భక్తుల గోవిందనామస్మరణ, మంగళవాద్యాల మధ్య ఊరేగింపు చేపట్టారు. ఇందులో ఆలయ అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## చెరుకు రైతుపై దాడి చేసిన జడ్పిటిసి రాజీనామా చేయాలని సిపిఐ డిమాండ్

**చోడవరం, జనవరి 2 ప్రభాతవార్త**



చోడవరంలో జడ్పిటిసి భర్త, వారి కుమారుడు చెరుకు ఫ్యాక్టరీ తీసుకెళ్తున్న రైతుపై దాడి చేసి కొట్టి భయభ్రాంతులకు గురిచేసిన స్థానిక శాసనసభ్యులు ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఇప్పటికే ఫ్యాక్టరీ చెరుకు వేయడానికి రైతులు ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పుడు ఏకంగా అధికార పార్టీ కార్యకర్తలు చేత రైతుపై దౌర్జన్యం దాడి చేయడం అమానుష చర్యని పోలీసు వారు తు తుమంత్రంగా కేసు నమోదు చేసి జడ్పిటిసి భర్తను, వాళ్ళ కుమారుడు ఇంటికి పంపించేశారన్నారు. జడ్పిటిసి భర్త చేసిన దౌర్జన్యాని ఖండిస్తూ కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసిన ఏర్పడుతుందని షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్, పోలీస్ అధికారులు, స్థానిక శాసనసభ్యులు దాడి చేసిన జడ్పిటిసి చేత రాజీనామా చేయించాలని లేనిపక్షంలో చోడవరం బంద్ పిలిపిస్తామని ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. రైతులపై దాడులను ఖండించాలని అధికార పార్టీ కార్యకర్తలు ఆగడాలు నశించాలని స్థానిక శాసన సభ్యులు దీని బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆర్క్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సమావేశం



**చోడవరం, జనవరి 2 ప్రభాతవార్త**

ఆర్క్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాలక వర్గ సభ్యులు, ప్రజా సంఘాలు చింతపల్లి జికె వీధి మాక్స్ పొదుపు బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, స్టాఫ్, ధారకొండ, పెదవలస, వంజరి, చింతపల్లి వ్యవసాయ ఉత్పత్తి దారుల సంఘ్ డైరెక్టర్స్, ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం సభ్యులు, ఆర్క్ చోడవరం సెంట్రల్ ఆఫీస్లో ఆర్క్ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పూర్వపు ఎంపీ, ఎమ్మెల్యే, ఏఎల్సీ పప్పల చలపతిరావు, విశిష్ట అతిథి ఎఫ్ఆర్వో బిర్లంగి రామ్ నరేష్, అతిథులుగా ఆర్ష్ ఆర్జెడి తిరుపతిరావు, దేముడు మాస్టర్, స్వామి మాస్టర్ కేడీ పేట, ప్రేమ సమాజం ప్రసాద రాజు, తెలుగు పండితులు కొండలరావు, సింగర్ విశ్వనాథ్, సీఈఓ లోచలి ధనుంజయ్, పెదవలస పడాల్, ప్రెసిడెంట్ చిన్నమ్మ, చెల్లా రావు, లక్ష్మి, సుజాత, డిఫెన్స్ అకాడమీ గణేష్, పూతి కోటేశ్వరరావు, చాలామంది పాల్గొన్నారు. చలపతి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడే ప్రయత్నం అందరూ చేయాలి. రామ్ నరేష్ మాట్లాడుతూ సమాజంలో విలువలతో కూడిన నాయకులు యువత నుండే ప్రారంభం కావాలని సుపరిపాలన సమాజ మార్పుకి ప్రధానమైందన్నారు. చోడవరం.. రావికమతం, ధారకొండ, పెదవలస, జి.మాడుగుల వంజరిలో మేక్స్ ఎఫ్పీఓలు బలోపేతం చేయాలని 2023కి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేకు కట్ చేసి ఘనంగా సన్మానించారు. సామాజిక కంటి ఆరోగ్య కార్యక్రమం నుండి మాడుగుల నుండి లక్ష్మి రావికమతం చోడవరం నుండి ఉమా ఒప్తాల్మిక్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## చోడవరంలో బాల్ బాడ్మింటన్ రాష్ట్ర జుట్టు ఎంపిక

**చోడవరం, జనవరి 2 ప్రభాతవార్త**

చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 66వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సారథ్యంలో మంగళ, బుధ, గురువారాల్లో బాలుర, బాలికల (అండర్ -19)కు బాల్ బాడ్మింటన్ పోటీలు, రాష్ట్ర జుట్టు ఎంపికను నిర్వహిస్తున్నారని ఈ పోటీల్లో ప్రతిభ చూపే బాలుర, బాలికలను రాష్ట్ర జుట్టుకు ఎంపిక చేస్తారు. వీరు రాష్ట్రం తరుపున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని 13 జిల్లాల జట్లు పాల్గొంటాయి. జిల్లా వృత్తి విద్యాధికారి ఆర్.సత్యనారాయణ పర్యవేక్షణలో పోటీలు జరుగుతాయని తెలిపారు.

## కింతలిలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**మాడుగుల జనవరి 2 ప్రభాతవార్త**

ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని మాడుగుల మండలంలో గల కింతలి కే.వల్లపురం గ్రామాలలో సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ద్వారకామాయి శిరిడి సాయి సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. అనేక మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా పల్లకి ఊరేగింపు

**మాడుగుల జనవరి 2 ప్రభాతవార్త**



ముక్కోటి ఏకాదశి పర్వదినం ప్రశ్నించుకొని మాడుగులలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పుర వీధుల్లో బాబా వారి పల్లకి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. సాయి సేవా సమితి సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి తిరువీధి ఉత్సవాలు

**మాడుగుల జనవరి 2 ప్రభాతవార్త**

ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఉత్తర ద్వార దర్శనాలు అనంతరం ఆ దేవదేవుల్ని సోమవారం సాయంత్రం పురవీధుల్లో తిరువీది ఉత్సవాలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి వారిని గరుడ వాహనంపై ప్రత్యేకంగా ఊరేగించారు, అలాగే పార్థసారథి జగన్నాథ స్వామి సీతారాం స్వామి వెంకటేశ్వర స్వామి వార్లను సర్వ వాహనాల్లో ఊరేగింపు నిర్వహించగా వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో కొలువై ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామివారిని ప్రత్యేక వాహనంలో నిర్వహించారు. శిరిడి సాయిబాబా వారిని వాహనంలో ఊరేగించారు. అయ్యా కమిటీల ఆధ్వర్యంలో పురవీధుల్లో మహిళలు పురుషులు నామ సంకీర్తన చేస్తూ కార్యక్రమాలు నిర్వహించారు.

## బంధ గ్రామ సచివాలయంలో గ్రామసభ

**భీమునిపట్నం, జనవరి 2, ప్రభాతవార్త**

భీమునిపట్నం మండలం సింగన్న బంధ గ్రామ సచివాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ గాడు వెంకటనారాయణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభని ఉద్దేశించి తగు సూచనలు, సలహాలు, గ్రామసభ అంటే ఎలా ఉండాలని సూచనలు ఇస్తున్న భీమునిపట్నం జడ్పిటిసి, జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పుడు, మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను, తుపాకుల పైడిరాజు, ఇంచార్జ్ శంకర్ జగన్నాథం, వీఆర్వో శ్రీనివాస్, సురాల వెంకట్రావు వాలంటీర్లు పాల్గొన్నారు.

## 1వ వార్డులో పెన్షన్ అందజేత



**భీమునిపట్నం, జనవరి 2, ప్రభాతవార్త**

జీవీఎంసి 1వ వార్డు బాలాజీనగర్, బంగ్లామెట్ట, శ్రీనగర్ సచివాలయాల పరిధిలో కొత్తగా మంజూరైన పెంచిన రూ.2750 పెన్షన్ను పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు చేతులమీదుగా ఇచ్చారు. వార్డ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెంపాడ వెంకటరమణ, అక్కరమాని చినబాబు, పందిరి విజయ్, ప్రచారకమిటీ అధ్యక్షులు తమ్మిన అశోక్, తమ్మిన నర్సింగ్, పిల్ల త్రినాద్, బంక శ్రీను, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ముక్కోటి ఏకాదశి

**భీమునిపట్నం, జనవరి 2, ప్రభాతవార్త**



భీమిలి కృష్ణా కాలనీ, వెంకటగిరి కొండపైనున్న శ్రీ శ్రీ శ్రీ పద్మావతి, గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వ ర స్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ముక్కో టి ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీవారికి 5 గం టల నుండి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం కల్పిం చారు. ఉదయం నుండి భక్తులు విశేషంగా శ్రీవారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఆలయ సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, గౌరవ అధ్యక్షులు ఆదిమూలం నాగరాజు, ప్రధాన కార్యదర్శి ధనాలకోట శ్రీనివాస రామచంద్ర మూర్తి (చందు ), కోశాధికారి ముమ్మిడిశెట్టి సత్యానందరావు, మాజీ గౌరవ అధ్యక్షులు రేలంగి వెంకట అప్పల నరసయ్య (పెద్దబాబు), ఉపాధ్యక్షులు కంటు భుక్త ముత్యాలరావు, కనకల సన్నిబాబు, బోని సంజీవరావు, ఆలయ ప్రధాన అర్చకులు జి.శ్రీరామా చార్యులు సేవలు అందించారు.

## డ్రైన్ల పనులు ప్రారంభం



**భీమునిపట్నం, జనవరి 2, ప్రభాతవార్త**

జీవీఎంసి 1వ వార్డు బంగ్లామెట్ట రాములమ్మ థియేటర్ బ్యాక్ సైడ్ రోడ్డు, డ్రైన్లు వర్కులను సోమవారం పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు ప్రారంభించారు. ప్రధానకార్యదర్శి వెంపాడ వెంకటరమణ, ప్రచారకమిటీ అధ్యక్షులు తమ్మిన అశోక్,వర్క్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, బంక శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం

**భీమునిపట్నం, జనవరి 2,ప్రభాతవార్త**



భీమిలి శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సంధర్భంగా తెల్లవారు 4గం.కు స్వామి వారికి విశేషంగా పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమం ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి, కె.ఎస్.ఎన్.మూర్తి, కె.వి.భానోజీరావు, కె.శ్రీనివాస రావు, వి.తాతాజి, బద్రీనాథ్, శర్మ, సుధాకర్ వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్, విష్ణు వారి పర్యవేక్షణలో విశేషంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ 2023 క్యాలెండర్లు పంపిణీ చేసినారు. అశేష భక్త జనం పాల్గొన్నారు.

## సీ ఫుడ్ కంపెనీలో యువకుడు అనుమానస్పదంగా మృతి

**ఆనందపురం జనవరి 2 ప్రభాతవార్త**

ఆనందపురం మండలం పాలవలస పంచాయితీ పరిధిలోని నాగ హనుమాన్ సీఫుడ్ కంపెనీలో 18 ఏళ్ల యువకుడు బిక్కీ ఎక్సో అనుమానస్పదంగా మృతి చెందాడు. బీహార్, ఆంధ్రకు చెందిన కొంతమంది పాలవలస నాగ హనుమాన్ సిఫుడ్ కంపెనీలు పనులు చేస్తున్నారు. ఇలా ఉండగా నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఆదివారం రాత్రి కార్మికులు మద్యం సేవించి బీహార్, ఆంధ్ర కార్మికులు మధ్య వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య కొట్లాటకు దారి తీసింది. కొట్లాటలో వ్యాయామం చేసే డంపుల్స్తో బీహార్కి చెందిన బిక్కీ ఎక్సోని తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలై రక్తసావం అయ్యింది. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం తగరపు వలసై ఆస్పత్రికి తరలించగా బిక్కీ మృతి చెందాడు. ఈ మేరకు ఆనందపురం సిఐ రామచంద్ర ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## భీమిలి ట్రాఫిక్ ఎస్.ఐ. ట్రాఫిక్ రూల్స్పై అవగాహన

**భీమునిపట్నం, జనవరి 2, ప్రభాతవార్త**



ట్రాఫిక్ ఎస్.ఐ. చిరంజీవి ఆధ్వర్యంలో సోమవారం భీమిలి జి.వి.ఎమ్.సి. పరిధి తగరపువలస జంక్షన్ లోను, భీమిలి బీచ్ వద్ద, గంట స్తంభం వద్ద వాహన దారులకు ట్రాఫిక్పై స్క్రీన్ ద్వారా చూపిస్తూ అవగాహన కల్పించారు. ఇటీవల వివిధ ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాలు, జరిగిన దృశ్యాలను, స్క్రీన్పై చూపించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. చిరంజీవి మాట్లాడుతూ బైక్పై ప్రయాణం చేసినపుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. బైక్పై ముగ్గురు ప్రయాణం చేయకూడదు. కారులో ప్రయాణించేటపుడు సీట్ బెల్ట్ తప్పకుండా వాడాలన్నారు. త్రాగి వాహనం నడపకూడదన్నారు. తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమతో సహకరించాలని కోరారు.

## ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలో కోరాడ నాగభూషణరావు

**భీమునిపట్నం, జనవరి 2, ప్రభాతవార్త**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా భీమిలి పురాతన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని, కృష్ణా కోలనీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయాలను మాజీ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మి నరసింహ దేవాలయానికి గత 10 ఏళ్ల నుండి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లవర్ డికరేషన్ మొత్తానికి పూర్తి ధన సహాయం కోరాడ నాగభూషణరావు అందించారు. కృష్ణా కోలనీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఆ ఆలయం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు ఆహ్వానం మేరకు కోరాడ నాగభూషణరావు, భీమిలి సిఐ రమణమూర్తి దంపతులు కూడా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదంలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోరాడ నాగభూషణరావు మాట్లాడుతూ భక్తితోనే సకల జీవకోటి సన్మార్గంలో నడవడానికి నాంది అని అన్నారు. మనసు ప్రశాంతతకు, సకల జనుల సమ్మేళనానికి భక్తి మార్గమే ప్రధానం అని కోరాడ నాగభూషణరావు అన్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆనందపురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు.

## వేములవలసలో ఫ్యామిలీ వైద్య సేవలు



**ఆనందపురం జనవరి 2 ప్రభాతవార్త**

ఆనందపురం మండలం వేములవలస గ్రామ సచివాలయం పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్లో భాగంగా ఇంటింటికీ, ప్రాథమిక పాఠశాలలో పర్యటించి వైద్య సేవలు అందజేశారు. మండల ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీమతి కోరాడ శైలజ, ఎఎన్,ఎం ఉమ, సిహెచ్ఓ సూర్యకళ, సచివాలయం కన్వీనర్ కోరాడ మంగలత, వైఎస్సార్సీపీ జిల్లా నాయకులు కోరాడ అప్పలస్వామి నాయుడు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం స్వర్ణలత, టీచర్ సుభాషిణి , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. డా.శైలజ పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తున్న అక్షర పాత్ర ఫౌండేషన్ ఫుడ్ బాగుందో లేదో తనిఖీ చేశారు. అంగనవాడి విద్యార్థులకు వైద్య సేవలు అందించారు.

## శ్రీవారి సేవలో ఉపముఖ్యమంత్రి బూడి

**మాడుగుల జనవరి 2 ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీవారి సేవలో తరించారు. సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన అనంతరం శ్రీవారి అన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాదాన్ని స్వయంగా వడ్డించి భక్తులతో ముచ్చటించారు. శ్రీవారి అన్న ప్రసాదం లభించడం అదృష్టమని, ప్రతి ఒక్కరు ఇష్టంగా స్వీకరించాలని కోరారు అలాగే శ్రీవారి సన్నిధిలో సేవ చేయడం కూడా పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు.

## కేజే పురం వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న పైల

**మాడుగుల జనవరి 2 ప్రభాతవార్త**

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మాడుగుల మండలం కే.జే.పురం గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు సోమవారం ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు రాపేటి కొండలరావు ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించిన పైలా ఆలయ నిర్వాహకులకు, స్థానిక టిడిపి నాయకులకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేసారు. స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్తి శ్రీనివాసరావు, వేగి గాంధీ, సుబ్బారావు పంతులు, ఎల్లపు రాము, దాడి రామ లక్ష్మణ్, తనకాల శివ, పండా వెంకటరావు, గుడియా గోవింద, బుడబండి కొండలరావు, ఆడారి సన్యాసిరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.





స్థానిక గన్నేరు వీధిలో ఉన్న రామాలయంలో శ్రీరామ బాల మిత్ర సమాజం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వారం నుంచి స్వామి వారిని ఆలయ ప్రవేశం చేయించి అనంతరం భక్తులు స్వహస్తాలతో క్షీరాభిషేకం అనంతరం సహస్ర నామార్చన జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి సేవలో ఆనందం వ్యక్తం చేశారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

### జనరంజక పాలనతో వైఎస్సార్

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జైత్రయాత్ర

### ఎం.పి.విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరంజక పాలన మూడున్నరేళ్లు దాటిన సంవత్సరం 2022. అనేక రాజకీయ, ఆర్థిక సవాళ్లు విజయవంతంగా ఎదుర్కొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంతృప్తికర రీతిలో నూతన సంవత్సరంలోకి ప్రవేశించింది. 2019 మే ఆఖరులో అనేక ప్రజా సంక్షేమ పథకాలతో అధికారంలోకి వచ్చిన ఈ సర్కారు తన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ ప్రజల్లో నవ చైతన్యాన్ని నింపింది. ఐదేళ్ల టీడీపీ పాలనలో నలిగిపోయిన ప్రజలకు చెప్పలేనంత ఊరట కల్పించింది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ దుందుడుకు వైఖరి వల్ల అక్కడక్కడా రాజకీయ గొడవలు జరిగినా అవి వెంటనే సద్దుమణిగేలా ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకుంది. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వైఎస్సార్‌సీపీ సర్కారు పాలనపై ఎన్ని అబద్దాలు ప్రచారం చేస్తున్నా నవ్యాంధ్రలో ఆయన పాలనలో లేని శాంతిభద్రతలు ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నాయి. నిరంతరం జనామోదంతో ప్రజల మనస్సుల్లో పాలకపక్షం పాతుకుపోవడం చూసి చంద్రబాబు బెంబేలెత్తిపోయి మతి లేని మాటలు మాట్లాడుతున్నారు. కిందటేడాది చివరి మాసాల్లో ఆయన 2024లో జరిగేవి నాకు చివరి అసె ంబ్లీ ఎన్నికలు అవుతాయి. నన్ను మీరు గెలిపించి అధికారం అప్పగించకపోతే అనే రీతిలో చంద్రబాబు చాలా సార్లు మాట్లాడారు. ముఖ్యమంత్రి అయ్యే చివరి అవకాశం తనకు ఇవ్వాలని, అలా మిగతా11లో

విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి (ప్రభాతవార్త, విశాఖపట్నం)



# నేత్రపర్వంగా ఉత్తర ద్వార దర్శనం



### గోవింద నామస్మరణతో

## మారుమోగిన సింహగిరి

సింహాచలం, ప్రభాతవార్త



సింహగిరిపై వైకుంఠ ఏకాదశి వైభవంగా నిర్వహించారు. ఏడాదిలో వచ్చే 24 ఏకాదశిలో ధనుర్మాసం వచ్చే ఏకాదశి చాలా పవిత్రమైనది. ఈరోజు వైకుంఠ, ద్వారాలు తెరిచి ఉంటాయని పురణాలు చెపుతున్నాయి. శ్రీమహవిష్ణువు ముక్కోటి దేవతలతో కూడి వైకుంఠ ఏకాదశి అంటారు. ఉత్సహంతో భాగంగా తెల్లవారు జామున సుప్రభాతసేవతో వైదికులు స్వామివారిని మెల్కొలిపారు. పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి ఆరాధనాదికాలు, వేదపారాయణ, దూపదీప నిర్వహించారు. దూపదీప జరుగుతుండగా అధ్యాపకులు చతుర్వేద, ఉపనిషత్, శ్రీరామయణం, విష్ణుపురాణం, భగవత విషయం పారాయణములు నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గోదాదేవి సన్నధిలో విశేషపూజలు, తీరువీధి పూర్తి చేశారు. శ్రీదేవి, భూదేవి, సమేతంగా స్వామివారిని శేషవాహనంతో అదిష్టింపజేశారు. పండితులు వేదపారాయణలు, నాదస్వర బృందం మదుర నాదాలావనలతో దేవేరులతో కలిసి నారాయణుడు బేడా ప్రదక్షిణ పూర్వకంగా వయ్యారి నడకలతో ఆస్థానమండపంలోకి వేంచేశారు. ఇతిహస పారాయణలు, దూపసేవ జరుగుతుండగా వైకుంఠ నారాయణుడు ఆలయ ప్రాంగణంలోని ఉత్తర ద్వారంలోకి వచ్చారు. సంప్రదాయాన్ని అనుసరించి పూసపాటి. వంశీయులు తొలిదశను భాగ్యన్ని కల్పించారు. అనంతరం స్వరభరణ శోభితుడైన సింహద్రినాధుడు, దేవేరుల సమేతంగా తెల్లవారుజామున సుమారు 5 గంటలు సమయంలో వైకుంఠ ద్వారంలోకి ప్రవేశించారు. ఉదయం 10 గంటల వరకు ఉత్తర ద్వారంలో వైకుంఠ నారయణడి అలంకారంలో మిగతా11లో



## పవన్ ఎక్కడ దాక్కున్నావ్?



విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త

గుంటూరులో టీడీపీ సభలో చోటు చేసుకున్న ప్రమాద ఘటనపై మంత్రి గుడివాడ అమర్నాథ్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రమాద ఘటనపై పవన్‌కళ్యాణ్ నోరు మెదపకపోవడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అభివృద్ధిలో భాగంగా గోడ కూల్చితే కారెక్కి ఎగేరుసుకుని వచ్చి రచ్చ చేసిన ప్యాకేజీ స్టార్. మొన్న కందుకూరు చంద్రబాబు మీటింగ్‌లో 8 మంది అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్నారు. నిన్న గుంటూరులో చంద్రన్న కానుకల పంపిణీ కార్యక్రమంలో మరో ముగ్గురిని పొట్టన పెట్టుకుంటే ఎక్కడ దాక్కున్నావ్? పవన్‌కళ్యాణ్ అంటూ మంత్రి గుడివాడ అమర్నాథ్ ట్వీట్ చేశారు.



## అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

- స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకూడదు - సంజీవని
- డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు సహాయం

: జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున

వార్త 9లో

### పలు దేవాలయాల్లో వెంకన్నను దర్శించుకున్న

## నగర మేయర్ దంపతులు



ఆరిలోవ, జనవరి 2, ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి రోజున దైవదర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. సోమవారం మేయర్ దంపతులు 11వ వార్డు ఆరిలోవ, టి.ఐ.సి పాయింట్‌లో ఉన్న వెంకన్న స్వామిని, 20వ వార్డు పెదవాల్తేరు మిగతా11లో

## మత్స్యకారులకు చరిత్ర ఉంది - కోర్టు జోక్యం చేసుకోకుండా చూడాలి

- యాజమాన్యానికి జె.డి సూచన
- న్యాయం కోసం పోరాడుదాం
- మత్స్యకారులకు హామీ ఇచ్చిన జే.డి లక్ష్మీనారాయణ

వార్త 8లో





## గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

వార్త 11లో



## చలపతిరావు సేవలు మరువలేనివి

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త

బిజెపి సీనియర్ నాయకుడు పీవీ చలపతిరావు పార్టీకి, సమాజానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు చలపతిరావు మరణవార్త తెలుసుకున్న మంత్రి అమర్నాథ్ సోమవారం చలపతిరావు ఇంటి వద్దకు వెళ్లి ఆయన మృతదేహానికి నివాళులు మిగతా11లో



## రక్తి కట్టించిన పాకుడురాళ్ళు నాటకం

### -కళాభారతిలో నాటక ప్రదర్శనకు భారీ స్పందన-కట్టి పడేసిన పాత్రదారుల హావభావాలు-మంత్రముగ్ధుల్ని చేసిన డైలాగులు-నాటకాల్ని ప్రోత్సహించాలన్న ప్రముఖ నాటక రచయిత దాడి వీరభద్రరావు



విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త

కావ్యేషు నాటకం రమ్యం అన్నట్టు కళాభారతిలో ఆదివారం ప్రదర్శించిన పాకుడురాళ్లు నాటకం ఆహా అనిపించింది. హైదరాబాద్‌కు చెందిన నిభా థియేటర్ అసెంబుల్ సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్ నస్రీన్ ఆధ్వర్యంలో ప్రదర్శితమైన ఈ నాటకం వీక్షకుల్ని మంత్రముగ్దుల్ని చేసింది. సినిమా వెనుక గల సినిమా చరిత్ర అంటూ రైటర్స్ అకాడమీ అధ్యక్షులు పీవీ రమణమూర్తి ఆధ్వర్యంలో ప్రదర్శించిన పాకుడురాళ్ల నాటకం రెండు గంటల పాటు ఎవర్నీ కదలనీయకుండా చేసింది. గతంలో ఇక్కడ ప్రదర్శితమైన మరే నాటకానికి ఇంతగా రెస్పాన్స్ రాలేదని ప్రేక్షకులే మిగతా11లో



## మత్స్యకారులకు చరిత్ర ఉంది - కోర్టు జోక్యం చేసుకోకుండా చూడాలి

నక్కపల్లి,జవవరి2,ప్రభాతవార్త



భారతదేశ ముఖచిత్రంలో విశాఖపట్నం ఉందంటే ఆనాడు మత్స్యకారులు చేసిన కృషేనని, ఆనాడు వారు లేకపోతే ఈ రోజు విశాఖపట్నం ఉండకపోనని సిబిఐ మాజీ డైరెక్టర్ జే.డి లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. మండలంలోని రాజయ్యపేట వద్ద ఔషధ పరిశ్రమ పైపు లైన్ల విషయమై మత్స్యకారులు చేసు_్తన్న మహా శాంతి యుత ధర్నా శిభిరాన్ని సోమవారం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్‌తో కలసి మద్దతు తెలిపి, వారి పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని చెబుతూ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ - పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగినపుడు విశాఖను ధ్వంసం చేసేందుకు సముద్రంలో ఉంచిన ఘాజీ యుద్ధ నౌకను ఆనాడు సముద్రంలో వేటచేస్తున్న మత్స్యకారులే గుర్తించారని అన్నారు. నేవీ అధికారులకు ఘాజీ గురించి సమాచారం ఇవ్వడంతో నేడు ఇండియా ముఖచిత్రంలో విశాఖను చూడగలిగామంటే మత్స్యకారులే కారణమని, అటువంటి మత్స్యకారులకు కష్టాలు ఎదురవుతున్నాయని అన్నారు. ముందుగా శిభిరం వద్దకు వచ్చిన జే.డి. లక్ష్మీనారాయణ దృష్టికి ఆంధ్రా మత్స్యకార జేఏసి జిల్లా అధ్యక్షుడు పిక్కిస్వామి, పినపోతుల సతీష్, గోసల స్వామి, పిక్కి నాగరాజు, పిక్కి కోదండరావు, కొండలరావు, పిక్కి గంగరాజు, మైలపల్లి బైరాగి, పిక్కి కామేశ్వర్రావు, కందాల నాగరాజు, కోటిలతో పాటు గోసల స్వామి తదితరులు ఆయన దృష్టికి ఔషధపరిశ్రమ వల్ల జరుగుతున్న నష్టాలు, ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. 397 రోజులుగా అదనపు పైపులైన్ల విషయమై పోరాడుతున్నామని అటు అధికారుల నుంచి గాని, ఇటు యాజమాన్యం నుంచి గాని ఎటువంటి స్పందన లేదని, ఈ ప్రాంతమంతా కలుషితమైందని, మత్స్యకారులు ఉపాధి కోలో ్పయి, వలస వెళిపోయారని, అనారోగ్యాలు కారణంగా కొంతమంది మృతు ్యవాతపడ్డారని ఈ విధంగా స్థానికులకు ఉద్యోగాలు కూడా ఇవ్వడం లేదని , ఉప్పుటేరులో చేపలు కూడా చనిపోతున్నాయని, ఇలా పలు సమస్యలను చెబుతూ, వినతిపత్రం అందజేశారు. ముందుగా మత్స్యకారులతో పాటు జిల్లా గ్రంధాలయ సంస్థమాజీ చైర్మన్ తోట నగేష్ ఈప్రాంతంలో ఉన్న మత్స్యకారుల సమస్యలపైన , ఔషద పరిశ్రమ వ్యవహరిస్తున్న తీరుపట్ల ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా జే.డి లక్ష్మీనారాయణ మాటా డుతూ, ఒక్క రాజయ్యపేట వద్ద ఉన్న ఔషద పరిశ్రమే కాదు, తీరప్రాంతం చుట్టూ ఉన్న పరిశ్రమల అన్నిటి పరిస్థితి అదేవిధంగా ఉందని అన్నారు. మత్స్యకారులకు న్యాయం చేసే విషయంలో పోరాటం చేయాలి ్సన అవసరం ఎంతైనా ఉందని, 397 రోజుల పాటు మత్స్యకారులు ఒక సమస్యపై పోరా డుతు న్నారంటే అధికారులు గాని, యాజమాన్యాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇంత వరకు ఈ సమస్యను తీసుకురాకూడదని, కాలుష్య నియంత్రణ మండలి ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎన్.జి.టి. అపరాధ రుసుము విధించినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా ఉండటం , తప్పించుకొనే ప్రయత్నంచేయడం సరైంది కాదని, మత్స్యకారులకు మద్ద తుగా ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని మత్స్యకారులకు ధైర్యం చెప్పారు. యాజమాన్యం నిర్లక్ష్యం వీడి భద్రతా ప్రమాణాలు పాటించాలని, చుట్టూ ఉన్న ప్రజలకు భరోసా ఇవ్వాలని, ఆవిధంగా చేయకుండా అడ్డదారిలో పైపులైన్లు వేయడం, మత్స్యసంపదకు విఘాతం కలిగించడం సరైన చర్యలు కావని, వారు చేస్తున్న నిర్లక్ష్య ధోరణి విడనాడకపోతే కోర్టులు జోక్యం చేసుకోవాల్సి వస్తుందని, అటువంటి పరిస్థితి తీసుకురావద్దని అన్నారు. ఈ సందర భ్ంగా యాజమాన్యం స్పందించకపోతే కోర్టులో ఫిల్‌వేద్దామని, సమగ్రమైన సమాచారం అందజేయాలని, ఎంత వరకు సిఎస్ఆర్ నిధులు ఖర్చుపెట్టారు అనేది ఆర్‌టిఐ ద్వారా సమాచారం సేకరించి అందజేయాలని, స్థానికులకు 70శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అది ఏపి స్థాయిలో చేశారు. వేదనతో మృతిచెందిన వారి వివరాలు సమగ్రంగా అందజేస్తే కోర్టును ఆశ్రయిద్దామని, కోర్టు జోక్యం చేసుకుంటే తప్పించుకునే అవకాశం ఉండదని మత్స్యకారులు తెలిపారు. వ్యర్థ జలాల కోసం శుద్ధి ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని, ఎందుకు ఆ విధంగా చర్యలు తీసుకోవడం లేదో కోర్టు ద్వారా తెలుసుకుందామని అన్నారు. న్యాయపరమైన విషయాలకోసం మాట్లాడతానని, న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటానన్నారు. మత్స్యకారులు చేస్తున్న శాంతియుత పోరాటానికి మద్దతు తెలిపారు. మత్స్యకార నాయకులతో పాటు కోసూరి శ్రీను, కారే నవీన్, సురేష్, మేడిశెట్టి తాతాజీ, మైలపల్లి అప్పలరాజు, ఎరిపల్లి మహేష్, జగదీష్, బంగార్రాజు, కాశీరావు తదితరులు ఉన్నారు.

## ఉపమాక వెంకన్నను దర్శించుకున్న డిఎస్పీ ప్రవీణ్

నక్కపల్లి,జవవరి2,ప్రభాతవార్త:



మొక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని శ్రీ ఉపమాక వెంకటేశ్వరస్వామిని నరీ ్సపట్నం డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ప్రధాన అర్చకులు గొట్టిముక ్కల వరప్రసాదాచార్యులు గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాచార్యులు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. వారితో పాటు సి.ఐ నారాయణరావు, ఎస్.ఐ శిరీషా ఉన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ



నక్కపల్లి,జవవరి2,ప్రభాతవార్త:

ముక్కోటి ఏకాదశి సందర భ్ంగా మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామం నుంచి ఉపమాక వెంకటేశ్వస్వామి దేవస్థానం వరకు కాలినడక వచ్చిన వందలాదిమంది భక్తులకు నక్కపల్లిలో మజ్జిగ పంపిణీ చేశారు. సోమవారం ఉదయం నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపం వద్ద బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. దేవవరపు లోవరాజు, రాంబాబు, రౌతు లచ్చబాబు, దాడి ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఇకనుంచి ప్రతినెలా రేషన్ బియ్యం ఉచితం - జగన్ ప్రభుత్వం కీలక నిర్ణయం

### నిరుపేదల్లో ఆనందోత్సవాలు


పాయకరావుపేట, జనవరి 2 ప్రభాతవార్త



జనవరి 1వ తేదీ నుంచి రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలు సివిల్‌సప్లై అధికారులకు అందాయి. రాష్ట్రప్రభుత్వం గతంలో పేదలకు కేజీ ఒక్క రూపాయి చొప్పున బియ్యం సప్లైచేసేది. నూతన సంవత్సర కానుకగాఇకనుంచి బియ్యం ఉచితంగా ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతోనిరుపేదకుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం జతేవల గత కొంతకాలం ఉచితంగా బియ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. కేంద్రప్రభుత్వానికి ధీటుగా రాష్ట్రప్రభుత్వంకూడా ఉచితంగా బియ్యం ఇవ్వాలని నిర్ణయించింది. రేషన్‌సరుకులు మాత్రం యధావిధిగా ప్రభుత్వధరలకే రేషన్‌వినియోగదారులు కొనుగోలు చేసుకోవలసి ఉంటుంది. నిత్యావసరసరుకుల పంపిణీ వ్యాన్లద్వారా రాష్ట్రప్రభుత్వం ఇస్తే ఉచితబియ్యం కూడా పంపిణీచేస్తారు. ఈనెల నుండి రేషన్‌బియ్యం ఉచితంగా ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీచేసినట్టు సివిల్‌సప్లై అధికారి నాయుడు తెలిపారు.

## ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని శ్రీపాండురంగని దేవస్థానంలో ఉత్తరద్వార దర్శనం

### లక్షతులసి పూజ లక్ష కుంకుమ పూజ



పాయకరావుపేట, జనవరి 2 ప్రభాతవార్త

ముక్కోటిఏకాదశి పురస్కరించుకుని పాయకరావుపేట పట్టణ శ్రీపాండురంగని దేవస్థానంలో ఉత్తరద్వార దర్శనంలో భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించారు. తెల్లవారుజాము 5గంటల ప్రాంతంలో స్వామి అర్చనా కార్యక్రమం జరిగింది.ఉత్తర వైపు ద్వారం వద్ద చేసిన టువంటి ప్రాంతంలో భక్తులందరి గోవిందనామాలతో సామూహిక అష్టోత్తర శతనామార్చన కైంకర్యాలు నిర్వహించారు. లక్షతులసిపూజ లక్షకుంకుమ పూజలను దేవస్థానం ఇవో నరశింహమూర్తి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కృష్ణస్వామి గోవిందనామాలతో భక్తులకు దర్శనభాగ్యం అనంతరం బాలభోగనివేదన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం పెరుమాళ్లకొలువులో తిరువీమహాసేవ కైంకర్యం అధ్యయనోత్సవాలను నిర్వహించారు. శాఖాంబరి అలంకరణలో దేవస్థానం వైభవోపేతంగా సంతరించుకుంది.ఇవో వెంకటేశ్వరరావు దేవస్థానంలో స్వామి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు సౌకర్యాలు సమకూర్చడంలో[illegible].

## అర్హులందరికీ పెన్షన్లు ఇచ్చిన ఘనత జగన్ ప్రభుత్వానిదే

### నూతన పెన్షన్ పంపిణీ సభలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు

పాయకరావుపేట, జనవరి 2 ప్రభాతవార్త



గొల్ల బాబూరావు అన్నారు. ఎండిఓ కార్యాలయం ఆవరణలో సోమవారం నూతన పెన్షన్ పంపిణీ కార్య క్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏరాష్ట్రంలోలేని విధంగా మనరాష్ట్రంలో కులమత రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ పెన్షన్ ఇస్తున్న ఘనత రాష్ట్రప్రభుత్వానిదే అన్నారు. జగన్ ఇచ్చిన మాటప్రకారం దశలవారిగా పెన్షన్లను పెంచుకుంటూ ఈనెల నుంచి రూ2700 ల పెన్షన్ ఇస్తున్నారని అన్నారు. వాలంటీర్ల ద్వారా ఇంటింటికి తిరిగి పెన్షన్లను ఇవ్వడంతో పెన్షన్ పొందుతున్న వృద్ధులు ఎంతో ఆనందంతో ఉన్నారన్నారు. గతప్రభుత్వంలో పెన్షన్ కోసం ఏనాడు ఇంటింటికి వెళ్ళి పెన్షన్ ఇవ్వలేదని ఆటువంటి ఆలోచన కూడా రాలేదన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కులమతాలకు అతీతంగా ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. పాయకరావుపేట మండలంలో మొత్తం కొత్తపెన్షన్ల కింద కలిపి12వేల 744 మందికి 3కోట్ల 46లక్షల 45వేల రూపాయలు ఇస్తున్నారు. వీటిలో 300 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయి. కొత్తగా మంజూరైన పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సాపి నియోజకవర్గ పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య, జెడ్పీటిసి లంకసూరిబాబు, ఎంపిపి జనపరెడ్డిపార్వతి, ఎండిఓ సాంబశివరావు, వైకాపా మండల పార్టీఅధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు వైసిపి నేతలు నాయకులు ప్రభుత్వోద్యోగులు పాల్గొన్నారు.

## పెదిరెడ్డి వారి వీధిలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి...

పాయకరావుపేట, జనవరి 2 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ 3వ సెగ్మెంటు పెదిరెడ్డివారి వీధిలో సోమవారం ఇదేంకర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. పట్టణపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను ఆధ్వర్యంలో ఎంపీటీసి వేములపూడి సూర్యావతి, 7వ వార్డు మెంబర్ పెదిరెడ్డిచిట్టి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేకవిధానాలవల్లనిరుపేదలు పడుతున్న ఇబ్బందులను వర్ణనాతీతంగా నెలకొన్నాయన్నారు. నిరుపేదలకు కరెంటుబిల్లు తడిసిమోపెడైనందున విద్యుత్ బిల్లులు రావడంతో ఎంపిలుపోలేని స్థితిలో సతమతమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లవిలంయాసేరి, చిలుకూరు పేర్రాజు, పెదిరెడ్డిఎస్పాలు, వేములపూడి అప్పారావు అనేకమంది ప్రాంతమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు

సింహచలం ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారిని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు. అచ్చంనాయుడు తమ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం సహయ కార్యనిర్వహణధికారి స్వాతగం పలికారు. గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం ఆయనకు సహయ కార్యనిర్వహణదికారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. 98వార్డు కార్పోరేటర్ పిసిని. వరహనరసింహం కండువా కప్పి స్వామివారి చిత్రపటము అందజేశారు. 98వార్డు అధ్యక్షుడు పంచదర్లా. శ్రీనివాసరావు, గుసిడి. అవినాష్, ఫణి మనోహర్ బంటుపల్లి. రవి, పండూరి. మురళి ,నరసింహమూర్తి రాజు,లండ.రాంబాబు పాల్గోన్నారు.

## పాడేరులో ఘోర ప్రమాదం

### ఒక గిరిజన యువకుడు దుర్మరణం, మరొక గిరిజన యువకుడికి విరిగిన కాలు

పాడేరు, జనవరి 2,ప్రభాతవార్త





అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణం తలారిసింగి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గిరిజన యువకుడు అక్కడిక్కడే మృతిచెందగా మరోక యువకుడి కాలు విరిగిపోయింది.పాడేరు పోలీసులు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.హుకుంపేట మండలం దిగుడుపుట్టు గ్రామానికి చెందిన గెడ్డంగి ఈశ్వరరావు,గుల్లేలి సాయికుమార్,త్రినాధ్‌లు విశాఖప్నం నుంచి సోమవారం సాయంత్రం స్వగ్రామం దిగుడుపుట్టు వెళ్లేందుకు స్కూటీపై వెళుతుండగా పాడేరు పట్టణం తలారిసింగి వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహాన్ని తప్పించబోయి ట్రాక్టర్‌ను ఢీ కొన్నారు.దీంతో గెడ్డంగి ఈశ్వరరావు(28) అక్కడి క్కడే మృతి చెందగా త్రినాధ్(23) అనే యువకుడు కాలు విరిగిపోగా సాయి కుమార్(23) గాయాలు పాలుకాగా వీరిని హుటాహుటిన 108 వాహనంలో పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స లు అందించారు.అయితే ప్రమాదంలో అపస్మారక స్థితిలో ఉన్న ఈశ్వరరావును ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు పేర్కొన్నారు.ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి ఈశ్వరరావు మృతదేహాన్ని మార్చురికీ తరలించినట్టు ఎస్‌ఐలక్ష్మణరావు తెలిపారు.

## వంజంగి టెంట్‌లు, రీసార్ట్‌ల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

### యజమానులకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ హెచ్చరిక

పాడేరు,జనవరి 2,ప్రభాతవార్త



పాడేరు మండలం వంజంగి మేఘాలకొండ పరిసరాల్లో పర్యాటకులు సౌకర్యార్థం ప్రైవేటు యాజమాన్యాలు ఏర్పాటు చేసిన రీసార్ట్స్ మరియు టెంట్‌ల వద్ద ప్రతీ ఒక్కరూ సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ స్పష్టం చేసారు.సోమవారం సర్కిల్ కార్యాలయంలో వంజంగి మేఘాల కొండ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రీసార్ట్స్ యజమానులతో సిఐసుధాకర్ సమావేశం ఏర్పాటు చేసారు.రీసార్ట్స్ వద్ద ఖచ్చితంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వలన పర్యాటకులకు,అలాగే రీసార్ట్స్ యజమానులకు సౌకర్యంగా ఉంటుందని సిసి కెమెరాలను తప్పకుండా ఏర్పాటు చేయాలని సిఐ సుధాకర్ సూచించారు.అలాగే పర్యాటకులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అలాగే పర్యాటకుల రికార్డులను కూడా సక్రమంగా నిర్వహించాలని సిఐ రీసార్ట్స్ యజమానులకు ఆదేశించారు.ఎక్కడ ఎటువంటి లోపాలు జరిగినా చట్టపర మైనచర్యలు తీసుకుంటామని సిఐ సుధాకర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో పాడేరు పోలీస్‌సబ్‌ఇన్‌స్పెక్టర్లు జి.లక్ష్మణరావు,రంజిత్,రీసార్ట్స్ యజమానులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు బొంకు ఎజ్రా శాస్త్రి అధ్యక్షతన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎనిమిదో తరగతి చదువుతున్న 57 మంది గిరిజన విద్యార్థులకు ట్యాబ్‌లను చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు పంపిణీ చేసారు. ఈప్రభుత్వం కార్పోరేట్ స్థాయిలో అన్ని సౌకర్యాలతో ఉచిత విద్యను అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని సర్పంచ్ అన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన కిట్లు, నాడు.నేడు పథకంలో పాఠశాలల ఆధునీకరణ వంటి అనేక వసతులను కల్పించడం జరుగుతుందని నాగేశ్వరరావు వెల్లడించారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం బొంకు ఎజ్రాశాస్త్రి, వార్డెన్ పల్లాల విశ్వనాథ్‌రెడ్డి, బొడారపు కృష్ణ, వైకాపా నేతలు తుమ్మల వెంకట్రావు, సలాది కాశి, తోలాటి దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 121 అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లు : సిడిపిఓ మణెమ్మ

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో గల 121 అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లు వచ్చాయని సిడిపిఓ మణెమ్మ తెలిపారు. ఒక్కో కిట్‌లో పారా సిట్‌మాల్ సిరప్‌లు, న్యాయోమైసిన్ అయింట్ మెంట్, అయోడిన్, బాండెడ్, ఐడ్రాప్‌లు వంటి 11 రకాలు మందులు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ మణెమ్మ, సూపర్‌వైజర్లు పి.అరుణలత, బి.అన్నపూర్ణ, నాగజయలక్ష్మి, శింగిరెడ్డి అమ్మాజీ, బొరగా అమ్మిరాజు, సిబ్బంది వీరబాబు, చక్రవేణి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

## మర్రివాడలో ఆడంబరంగా పింఛన్ల పంపిణీ

కొయ్యూరు, జనవరి 2, ప్రభాతవార్త



కొయ్యూరు మండలం మర్రివాడ గ్రామసచివాలయంలో సోమవారం పించన్ల పంపిణీ ఆడంబరంగా జరిగింది. మర్రివాడ సర్పంచ్ మాదల సత్యవతి చేతులు మీదుగా పించన్ల నగదు, కార్డులను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మం త్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో మహోన్నత లక్ష్యంతో అందిస్తున్న పించన్లనుసద్వినియోగం చేసుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదల చిన్నారావు, పంచాయితీ కార్యదర్శి ఆగూరి అశోక్‌కుమార్, సచి వాలయ కన్వీనర్ సుర్ల గణపతి, వైసిపి నేత పొత్తూరి తాతారావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు..

## ఉపాధిహామీ గ్రామస్థాయి సామాజిక తనిఖీలు : గ్రామ సభలు

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో 2020..21 సం, 2021..22 సం.లో రూ.26 కోట్ల 24 లక్షల విలువైన 1182 పనులు జరుగాయని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర తెలిపారు. ఈపనులను గ్రామ స్థాయిలో సామాజిక తనిఖీ చేసి గ్రామసభలు అనంతరం మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక ఈనెల 10 తేదీన జరుగుతుందని యంపిడిఓ అన్నారు. 5తేదీ వరకూ వంచంగి, దూసరపాము, కింద్ర, వాతంగి, లోదొడ్డి, శరభవరం పంచాయతీలు, 6 తేదీవరకూ చెరుకుంపాలెం, జెడ్డంగి, లాగరాయి పంచాయతీలు, 9తేదీ వరకూ చికిలింత, అమీనాబాద్, గడుఓకుర్తి, మారేడుబాక, లబ్బర్తి, కొండపల్లి, బడదనాంపల్లి, కిర్రాబు, తంటికొండ, రాజవొమ్మంగి పంచాయతీల్లో గల గ్రామాల్లో ఉపాధి పనులు చూసి కొలతలు, మస్తర్లు తనిఖీ చేసిన పిదప గ్రామసభలు జరుగుతాయని ఎస్సార్పీ రాజేంద్ర అన్నారు. ఈపనులు తనిఖీకి 10 మంది డిఆర్పీలు, పీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పనిచేస్తారని ఏపిఓ సురేష్‌కుమార్ అన్నారు.



## ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త



సోమవారం రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, జెడ్డంగి గ్రామాల్లో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాధశి పూజలు ఘనంగా జరిగాయి. రాజవొమ్మంగి ఆలయంలో పంచామృతాభిషేకములు, లక్ష తులసీదళ పూజలు, దీపాలంకరణ, కోలాటం, భజనలు జరిగాయి. జెడ్డంగి గ్రామంలోశ్రీ విజయ కోలాట భజన మండలి మహిళలు శాస్త్రీయ దుస్తులను ధరించి తెల్లవారుజామున కోలాటంతో నగర సంకీర్తన చేసుకుంటూ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు



## భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

### ఎస్వీ ఎస్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉత్తరద్వార దర్శనం

గాజువాక, జనవరి 2, ప్రభాతవార్త




షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలో ఎస్‌వీఎస్ సేవా సమితి ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలియుగ వెంకటేశ్వరస్వామిని ఉత్తరద్వారం గుండా ఏర్పాటు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సంఘ వ్యవస్థాపకులు గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు దంపతులు మొదటి పూజను చేసి ప్రారంభించారు. మేళతాళాలలో పద్మావతి సమేతుడైన శ్రీవారు ఊరేగింపుగా తీసుకెళ్లారు. మంగళధ్వనితో వైకుంఠద్వార దర్శనం కలిగించారు. అనంతరం సహస్రనామార్చన, గీతాపారా యణం నిర్వహించారు. చిన్నారుల నృత్యప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. వచ్చిన భక్తులకు తీర్థ ప్రాదాలను కూడా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సాయింత్రం శ్రీనివాసుని కళ్యాణం జరుగుతుందని పరిసర ప్రాంత భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని సంఘ ప్రతినిధులు కృష్ణయ్య, మహేష్ కోరారు.




## ప్రసన్నగిరిపై ఉత్తరద్వార దర్శనం

గాజువాక, జనవరి2, ప్రభాతవార్త



భెల్ కూడలి వద్ద గల ప్రసన్నగిరి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఉదయం 4గంటల నుండి ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆలయాన్ని, స్వామి వారిని ప్రత్యేక పూలు, తులసీ దళాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు మెంబర్లు, అర్చకులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించండి



### ఎస్‌పి గౌతమి శాలి

అనకాపల్లి,జనవరి2,ప్రభాతవార్త

స్పందనలో వచ్చిన ప్రజా సమస్యలును వెంటనే చట్టపరిధిలో పరిష్కరించండి అంటు అనకాపల్లి జిల్లా ఎస్‌పి గౌతమి శాలి అన్నారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా పరిధిలో 25 ఫిర్యాదులు వచ్చాయని వీటిపై సంభందిత అధికారులతో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించమని అదేశించారు.వీటిలో ప్రధానంగా ఆస్థి తగాదాలు,కుటుంభ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయని తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి

అగనంపూడి, జనవరి2, ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి పర్వధినం సందర్భంగా స్థానిక కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం భ క్తులతో కిటకిటలాడింది. సోమవారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారి ధర్శిన భాగ్యం కలగడంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయంకు చేరుకుని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఇకె చారిదంపతులు , పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి రథయాత్ర

అనకాపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



వెంకటేశ్వర స్వామి పూజల్లో పాల్గొనడం షంతోష దాయకంగా ఉందని అనకాపల్లి మాజి ఎమ్మెల్యే పీలా గోవింద్ అన్నారు. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా చేపల బజారులో గల రామాలయంలో శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి ఆవతారంలో ఉన్న స్వామి వారిని మాజి ఎమ్మెల్యే టిడిపి అనకాపల్లి ఇన్‌చార్జి పీలా గోవింద్ సత్యనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలును రథంపై ఊరేగింపును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలబాబు,పార్టీ నాయకులు కొణతాల రత్న కుమారి,సాలాపు మోహన్,కామధేను జగదీష్,పచ్చర్ల బాబు,శ్రీకాకుళపు గణపతి,ఆలయ కమిటి సభ్యులు కుంచా చిన్ను,ఎందకుర్తి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్‌ల పంపిణీ



పరవాడ,జనవరి2, ప్రభాతవార్త

ఆర్హులకు సామాజిక పెన్షన్‌లు అందించాల్సిన భాద్యత ప్రభుత్వానికి ఉందని దీనిలో భాగంగానే పేదలకు పెన్షన్‌లు అందిస్తున్నామని జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు అన్నారు.సోమవారం జగన్న పెన్షన్ కానుకను పెంచిన మెత్తంతో తాణాం గ్రామంలో వృద్దులకు అందించారు. ఈసందర్భంగా గ్రామంలో వాలెంటీర్లుతో కలసి జెడ్‌పిటిసి రాజు ఇంటింటికి వెళ్లి అక్కడ వృద్దులకు స్వయంగా పెన్షన్ నగదును అందించారు.ఈసందర్భంగా వృద్దులకు ప్రభుత్వ పధకాలు అందుతున్న తీరును వారి నుండి అడిగి తెల్సుకున్నారు.సామాజిక పెన్షన్‌లు పెంచడం ద్వారా ముఖ్యమంత్రి జగన్ వారి మనస్సుల్లో నిలిచిపోతారని అన్నారు.జెడ్‌పిటిసి రాజు వెంట స్థానిక వైసిపి నాయకులు,కార్యకర్తలు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

పరవాడ, జనవరి2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగనన్న అన్న మాట నిలబెట్టుకుని నవరత్నాలుల్లో చెప్పిర విధంగా నేడు సామాజిక పెన్షను పెంపుచేసి నిరుపేదలకు అందిస్తున్నారని వైసిపి సిఇసి సభ్యులు ఎంపిటిసి2 పైల శ్రీనువాసరావు అన్నారు. సోమవారం పరవాడ గ్రామంలో వైసిపి నాయకులతో కలసి ఇంటింటికి తిరిగి సామాజిక పెన్షన్‌లు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో పైలతో పాటు వైసిపి నాయకులు సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చుక్కరాము నాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావు,మాజి ఉపసర్పంచ్ ,వార్డు మెంబర్ పోతల అప్పలనాయుడు, పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ తేజ , పలువురు వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో జే.డి. ముఖాముఖి - పాఠాలు చెప్పిన జేడి

నక్కపల్లి, జనవరి 2,ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట ఔషదపరిశ్రమ పైపులైన్ల విషయమై మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ధర్నాకు మద్దతు తెలిపేందుకువచ్చిన సిబిఐ మాజీ డైరెక్టర్ జే.డి లక్ష్మీనారాయణ రాజ్యయ్యపేటకు వచ్చారు. ఆ గ్రామంలో మత్స్యకారుల సమస్యలు తెలుసుకొని, గ్రామంలో ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం వారికి పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులు పలు వివరాలు ఆయనకు తెలియజేశారు. విద్యార్థులతో ముచ ్చటించిన సందర భ్ంలో ఆయన అడిగిన ప్రశ్నలకు వారి నుండి సమాధానం రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ ఉన్నారు.

## టీడీపీ నిరసన

నక్కపల్లి,జనవరి2,ప్రభాతవార్త



కాపుల రిజర్వేషన్ విషయమై మాజీమంత్రి హరిరామజోగయ్య చేస్తున్న దీక్షను భగ్నం చేయడం దారుణమని, దానిని నిరసిసూ_్త టీడీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి ఎన్టీయార్ విగ్రహం వద్ద టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కాపులకు అన్యాయం చేసిందని, 5శాతం రిజర్వేషన్ కూడా ఇవ్వలేకపోయిందని, వెంకటేష్ అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అడ్డూరు లోవరాజు, అల్లాడ తాతారావు, కొప్పిశెట్టి వీరబాబు, నగిరెడ్డి వెంకటరమణ, పెదిరెడ్డి రమేష్, అల్లాడ గణేషరావు, ఆకేటి సత్యనారాయణ, టీడీపీ కార్యకర్త అల్లాడ రాము ఉన్నారు.



## జగనన్నకు రుణపడి ఉంటాం

### ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

నక్కపల్లి,జనవరి2,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఈ ప్రజలు అందరం రుణపడి ఉంటామని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో మండలానికి నూతనంగా మంజూరైన 409 వివిధ రకాల పెన్షన్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకున్నది జరిగే వరకు ఎన్ని కష్టాలైన ఎదుర్కొని సాధించే ముఖ్యమంత్రి, చెప్పింది చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉంటుండగా, ఎవరూ ఆందోళన చెందాల్సి న అవసరమని, ఎవరు చూడకపోయిన పెద్దదిక్కు జగనన్న ఉంటుండగా జీవించడానికి ఢోకా లేదని, దేశంలో ఎవరూ ఇవ్వలేని విధంగా ఇంత పెద్దమొత్తంలో పించన్‌లు ఇచ్చిన ఘనత ఆయనదేనన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరమయ్య, ఏనుగుపల్లిరత్నం, జెడ్పిటిసి గోసల కాసులమ్మ, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, మండల పరిషత్‌ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి, ఈఓఆర్‌డి వెంకటనారాయణ, ఉపసర్పంచ్ వీసం రాజు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఉన్నారు.

## ఆ గ్రామానికి తీరిన ఎనిమిదేళ్ల సమస్య

### అధికారులకు అభినందనలు

నక్కపల్లి, జనవరి 2,ప్రభాతవార్త



మండలంలోని చినదొడ్డుగల్లు బద్దివిధిలో ఉన్న వీధికాలువ సమస్య ఎట్టకేలకు 8 స్వంత్స రాల అనంతరం పరిష్కారం అయ్యింది. ఈ బద్ది వీధి వీధికాలువ నీరును క్రిందనే ఉన్న చెరువుకి వెళ్లాలి ్స ఉంది. కానీ అక్కడే వెలగా కన్నారావు అనే రైతు పొలం ఉంటంతో ఈ కాలువ మురుగునీరు వెళ్లకుండా అడ్డుపడ్డాడు. అప్పటి నుంచి ఆ మురుగునీరు రోడ్ల పైనే ఉండటంతో, వీధివారు రాకపోకలు సాగించేందుకు నానా అవస్థలు పడేవారు. ఎంతమంది అధికారులు వెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నంచినప్పటికీ లాభం లేకుండా పోయింది. ఇటీవల ఎన్నిమార్లు రైతు వెలగా కన్నరావుకు పెద్దల సమక్షంలో చెప్పినప్పటికీ స్పందన లేదు. ఇటీవల ఆగ్రామ కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన పి.వి.పి.రాజశేఖర్ ఏ విధమైన సమస్య పరిష్కరించాలంటే స్టాండింగ్ కమిటీ ద్వారా పంచాయితీ రాజ్ కమీషనర్‌కు, హైకోర్టుకు ఆశ్రయించారు. ఈమేరకు కోర్టు జోక్యం చేసుకోవడంతో కన్నారావు స్పందించి అధికారులు సంప్రదించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలుతీసుకుంటారని, ప్రత్యేకంగా పైపులైన్లు తాత్కాలికంగా ఏర్పాటుచేసి కొద్దిరోజుల అనంతరం శాశ్వత పరిష్కారం చేస్తానని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ, కార్యదరి ్శ రాజశేఖర్ ఎదుట చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. 8 ఏళ్ల సమస్య ఈనాటికి పరిష్కారం అవ్వడంతో కార్యదర్శితోపాటు మండల స్థాయి అధికారులను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## 48వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె.కె.రాజు

విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు జైభారత్ నగర్‌లో 1086271 మరియు 1086276 సచివాలయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులు ద్వారా జైభారత్ నగర్ సచివాలయం ఏరియాలో ఇరవై లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్లు, పలు అభివృద్ధి పనులకు మరియు ఇందిరానగర్-2,3 ఏరియాలకు 20లక్షల రూపాయలతో మెట్లు, కాలువలు, వీధిలైట్లు తిరిగి నిర్మాణం చేయుటకు జైభారత్ నగర్ బర్మా క్యాంప్ ఎదురుగా వీధిలో శంకుస్థాపన కార్యక్రమం 48వార్డు ఇన్‌ఛార్జ్ నీలి రవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు పాల్గొని కొబ్బరికాయకొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.కవిత అప్పారావు, డిఇ భరణికుమార్, ఎఇ అర్జున, శ్రీ రామిరెడ్డి, శ్రీరామ్, హేమంత్, భూలోక్, వి.అప్పారావు, దొప్ప శ్రీను, కనకమహేష్, జాన్సన్, జాగరపు అప్పారావు, భరత్ అప్పారావు, దుర్గాభవాని, జయంతి, వరలక్ష్మి, ప్రసాద్, భాస్కర్, రాజేష్, లోకేష్, సతీష్, సచివాలయం కన్వీనర్లు, పోలింగ్ బూత్ ఇన్‌ఛార్జులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి జర్నలిస్టుల ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్

### పది రోజుల పాటు ఘనంగా నిర్వహణ




డాబాగార్డెన్స్, జనవరి 2 ప్రభాతవార్త

వైజాగ్ జర్నలిస్టుల ఫోరం, సిఎంఆర్, విప్ల ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌ను మంగళవారం నుంచి ఈ నెల 12 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. సోమవారం ఇక్కడ డాబాగార్డెన్స్ వీజేఎఫ్ క్లబ్ కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజ్ పట్నాయక్‌తో కలిసి శ్రీనుబాబు మాట్లాడుతూ విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ సౌజన్యంతో ఈ మెగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మూడు నుంచి ఇండోర్ స్పోర్ట్స్ 5 నుంచి 12 వరకు క్రికెట్ మెగా సంబరం జరుగుతుందని పోర్ట్ మైదానాల్లో ఆయా పోటీలు జరుగుతాయన్నారు. ఇండోర్‌కి సంబంధించి టగ్‌ఆఫ్ వార్, అథ్లెటిక్స్, షటిల్, క్యారమ్స్ పోటీలు నిర్వహిస్తుండగా క్రికెట్‌లో మొత్తం 11 జట్లు పాల్గొంటున్నాయని వివరించారు. విప్ల అధ్యక్షులు ఉమాశంకర్‌లాల్, ఉపాధ్యక్షులు ఎన్.నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పిటిఐ భాస్కర్, కోశాధికారి పి.భాస్కరరావు, జర్నలిస్ట్ ఫోరం కార్యవర్గ సభ్యులు సంయుక్తంగా పోటీలు నిర్వహణ జట్ల వివరాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కోల్డారెడ్డి మూర్తి, నానాజీ, జోగి ఈశ్వరరావు, గిరిబాబు, ఎంఎస్ఆర్.ప్రసాద్, పి.వరలక్ష్మి, దివాకర్, శేఖర్ మంత్రి, మాధవరావు, డేవిడ్, గయాజ్ తదితరులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకి స్పోర్ట్స్ మీట్ ప్రారంభం కానుందని చెప్పారు.పోర్ట్ వెస్ట్ బోర్ మైదానంలో ప్రారంభ వేడుకలు అట్టహాసంగా నిర్వహిస్తామన్నారు. క్రికెట్ సంబరం 5 నుంచి 12 వరకు జరుగుతుందని 11 జట్లు తలపడనున్నాయని చెప్పారు.

## 47వ వార్డులో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన కె.కె.రాజు

విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధి 47వార్డులో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో రాంజీ ఎస్టేట్ సామాజిక భవనంలో సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో పాటుగా లబ్ధిదారులకు ఒకవేళ ఆర్థికసాయంతో పాటుగా ఇసుకను ఉచితంగా అందిస్తున్నట్లు ఈ సందర్భంగా కె.కె.రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో వసంత అప్పారావు, రాఘవులు, సుకుమార్, కోటిరెడ్డి విజయ్, చందు, అనిల్, మొక్క రమణ, గురుజీ, వాసు, సురేష్, నాగరాజు, రమేష్, భరత్, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం ప్రారంభం



పెయింపాలెం, జనవరి 2 ప్రభాతవార్త

డా.వి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారు ఫైనాన్షియల్ కోలేన్, మహిళా ప్రాంగణం నందు అల్లూరి సీతారామరాజు జిల్లా ఆశా కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ చర్యలు పటిష్టంగా చేపట్టాలని, మాతృ, శిశు మరణాలు తగ్గించేలా ఆశా కార్యకర్తలు గృహ సందర్శన ద్వారా వైద్య సేవలు అందించాలని, హై రిస్క్ గర్భవతులను గుర్తించి మెరుగైన వైద్య సేవల కొరకు కెజిహెచ్ కు రిఫర్ చేయాలని ఆదేశించారు. ప్రతీ నెల 9వ తేదీన నిర్వహించే పియంఎస్ఎంఎ ప్రోగ్రాంలో అందరూ గర్భవతులకు పరీక్షలు చేయించాలని, రక్తహీనత గలవారిని గుర్తించి ఐరన్ ఫోలిక్ మాత్రలు, ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లు అందివ్వడం ద్వారా రక్తహీనత నివారించవచ్చని తెలియజేసారు.సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మలేరియా, డెంగ్యూ నిర్ధారిత ప్రాంతాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ విమల, డా. బి.ఉమావతి ప్రోగ్రాం ఆఫీసర్, సత్యవతి డిపిహెచ్ఎన్ఓ, ధర్మిష్ఠ హెచ్ఇఇ, మణికుమారి డిసియం, లక్ష్మీ హెచ్ఇ, నాగ భూషణం యంపిహెచ్ఇఓ తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో 120 మంది మహిళలకు ఫైజర్ 'పాట్' శిక్షణ

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో బాలికల అభ్యున్నతి కోసం ప్రపంచ ప్రఖ్యాత ఔషధ పరిశ్రమ ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా లిమిటెడ్ సంస్థ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కలిసి నిర్వహిస్తున్న ఫైజర్ అటానమస్ టీమ్స్ (పాట్) శిక్షణ కార్యక్రమాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సోమవారం ఫైజర్ సంస్థ విశాఖ అధిపతి విక్రమ్ శుక్లాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫైజర్ విశాఖ అధిపతి విక్రమ్ శుక్లా మాట్లాడుతూ ఫార్మశీ రంగంలోకి మహిళలను ప్రోత్సహించడానికి సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని అందులో భాగంగా ఈ ఏడాది 120 మంది విద్యార్థునులను స్థానిక గ్రామాలకు వెళ్ళి స్వయంగా ఎంపిక చేసుకొని ఉద్యోగంతో పాటు గీతం ద్వారా మూడేళ్ళ డిగ్రీ కోర్సులో ఉచిత శిక్షణ అందించనున్నదని వెల్లడించారు. 2024 సంవత్సరంలో మరో 250 మంది గ్రామీణ బాలికలను ఈ శిక్షణకు ఎంపిక చేసుకునే ఆలోచనలలో ఉన్నామన్నారు. ఈ శిక్షణకు సరాసరి 19 సంవత్సరాల వయస్సు గల స్థానిక బాలికలను ఎంపిక చేసి ఒక పక్క సంస్థలో ఉద్యోగం చేస్తూనే చదువుకునే వీలు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫైజర్ గ్లోబల్ సప్లై ఇండియా లిమిటెడ్ పీపుల్ ఎక్స్‌పీరియన్స్ అధిపతి తీగల రవికిరణ్ మాట్లాడుతూ ఫైజర్ అటానమస్ టీమ్స్ (పాట్) మహిళలను నైపుణ్యాలతో, నాయకత్వ లక్షణాలతో తీర్చిదిద్దే సంపూర్ణ శిక్షణ కార్యక్రమని తెలిపారు.



పూర్తి శాస్త్రీయ విధానంలో రూపొందించిన ఈ శిక్షణకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు దశలలో నిర్వహించామన్నారు. భవిష్యత్‌లో ఈ శిక్షణను మరింత సమర్ధవంతంగా రూపొందిస్తామన్నారు. గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మాట్లాడుతూ ఫైజర్ సంస్థ తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఫైజర్ సంస్థతో సంయుక్త ఔషధ పరిశోధనలకు సహితం తాము ఆసక్తితో ఉన్నామని తెలిపారు. అకడమిక్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ ఈ వారియర్ మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోర్సులకు రూపకల్పన చేయడంలో గీతం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మాట్లాడుతూ మహిళా సాధికారికతకు ఫైజర్ శిక్షణ వంటివి అవసరమన్నారు. విద్యాలయాలకు పరిశ్రమలకు మధ్య ఏర్పడే సంబంధాలు నైపుణ్యం గల మానవ వనరులను దేశానికి అందించడంలో సహాయ పడతాయన్నారు. స్థానిక పరిశ్రమలకు అవసరమైన మేధో సహకారాన్ని అందించడానికి గీతం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎం.బాలాకుమార్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా తాము కోర్సులు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర పరిశోధన సంస్థల సహకారంతో పలు పరిశోధనా ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయని వెల్లడించారు. గీతం రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బి.శ్రీనివాసరావు, కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.మురళీధర్, ఫైజర్ మ్యాన్ ఫాక్చరింగ్ అధిపతి బి.మురళీధర శర్మ, క్వాలిటీ విభాగం అధిపతి కె.రవిచంద్ర, ఫైనాన్స్ విభాగం అధిపతి ఆర్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ సౌజన్యంతో స్వామి వివేకానంద సంస్థకు అంబులెన్స్

### జెండా ఊపి ప్రారంభించిన సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ

విశాఖపట్నం, జనవరి 2, ప్రభాతవార్త



సిఎంఆర్ షాపింగ్ మాల్ వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక ధృక్పదమే విధిగా భావించి తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలలో ముందుండే వ్యక్తి సిఎంఆర్ ఫౌండర్, చైర్మన్ మావూరి వెంకటరమణ నిరంతరం సేవా మార్గంలో పయనిస్తున్న స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థకు సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ అంబులెన్స్ వితరణ చేశారు. సోమవారం సిఎంఆర్ సెంట్రల్ వద్ద సంస్థ ప్రతినిధులకు అంబులెన్స్ అందజేశారు. జెండా ఊపి అంబులెన్స్ సర్వీస్‌ను మావూరి వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. సంస్థ ద్వారా పేదలకు ఉపయోగపడే



విధంగా అంబులెన్స్ కావాలని సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు కోరటం జరిగిందన్నారు. ఈ నేపధ్యంలోనే సిఎంఆర్ సంస్థ తరపున అంబులెన్స్ కొనుగోలు చేసి సంస్థకు అందించడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు మాట్లాడుతూ ముందుగా సంస్థకు అంబులెన్స్ అందజేసిన మావూరి వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థలో ఉన్న వృద్ధులతో పాటు అత్యవసర పరిస్థితుల్లో చికిత్స అవసరమైన వారికి హాస్పిటల్‌లో చేర్చడానికి, చనిపోయిన వారికి శ్మశానవాటికకు తీసుకువెళ్ళడానికి ఈ అంబులెన్స్ ఉపయోగిస్తామని చెప్పారు. అనంతరం సంస్థకు అంబులెన్స్ అందజేసిన సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణను సంస్థ ప్రతినిధులు సత్కరించారు. ఆయనకు శాలువా కప్పి స్వామి వివేకానందుని చిత్రపటాన్ని బహుకరించారు. ఈనెల 5వ తేదీ నుంచి సంస్థలో నిర్వహిస్తున్న



వివేకానంద జయంతి మహోత్సవాలకు రావాలని ఆయనను ఆహ్వానించారు. కాగా సంస్థ కోరిక మేరకు సంస్థలోని సేవ చేసి మహిళా సభ్యులకు ఒకేలాంటి (యూనిఫామ్) చీరలను సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్మాజీ ఇన్ఫో అధ్యక్షులు మట్టిపల్లి హనుమంతరావు, స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సత్తిబాబు, గంపతి స్వామితో పాటు సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి సేవలో ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్ పద్మజ దంపతులు

విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ దంపతులు కుటుంబ సమేతంగా తిరుమలలో వేకువజామున ప్రోటోకాల్ దర్శన సమయంలో ఉత్తరద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ పరమ పవిత్రమైన ముక్కోటి దేవతలు శ్రీ మహావిష్ణువును దర్శించుకునే ఎంతో ప్రాధాన్యం గల రోజు ఈ రోజు అని అన్నారు. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, అనేక మార్పులకు గౌరవ పెద్దలు టీడీపీ చైర్మన్ సుబ్బారెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## సమస్యల తక్షణ పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు రెడ్డి తాటిచెట్లపాలెం సచివాలయం 1086250 గవరతాటి చెట్లపాలెం, సంతోషిమాత ఆలయం వీధి, రెడ్డి తాటిచెట్లపాలెం ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు 55వ వార్డు కార్పొరేటర్ కె.వి.ఎస్.శశికళతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబునాయుడు అండ్ కంపెనీ కలిసి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలెవరు నమ్మడం లేదని వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు మాటలు మాత్రమే చెప్పేవారని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రం తాను చెప్పింది చేతల్లో చేసి చూపిస్తున్నారని అన్నారు. వాళ్ళు చేసేటప్పుడు అంతా కాగితాలపై పొద్దున్న పేపర్లలో మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు జగనన్న పరిపాలనలో అంతా ప్రజల చేతికి అందుతోందని, క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు కెపి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాస్, డైరెక్టర్లు రాయుడు శ్రీను, 55వార్డు నాయకులు గంగా మహేష్, వైవిఎన్‌రాజు, ఆళ్ల గోపి, యడ్ల శ్రీనివాసరెడ్డి, ఎర్రంశెట్టి శ్రీనివాస్, ఎండి గౌస్, శ్రీనివాసరెడ్డి, సంతోష్ వెంకటేష్, సీనియర్ నాయకులు షేక్ బాబ్జి హరిపట్నాయక్, కె.చిన్నా, రాఘవులు, జక్కంపూడి సత్యన్నారాయణ, సమ్మెట్ల వెంకటేష్, ప్రసాద్, మాదయ్య, గోపి సీతారాం, సన్నీ నేపాల్ శ్రీను, ఈశ్వరరావు, దుర్గా, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహసారథులే ఎన్నికలకు రథసారథులు

### - ప్రభుత్వ పథకాలపై ప్రచార బాధ్యత కన్వీనర్లదే - రాష్ట్రంలో 44.50 లక్షల మందికి పింఛన్లు : పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి

కశింకోట/అనకాపల్లి, జనవరి 2,ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాల్సిన బాధ్యత సచివాలయ కనీర్వనర్లదేనని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో అర్బన్ కన్వీనర్ల సమావేశం సోమవారం జరిగింది. సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన ఈ కన్వీనర్ల వ్యవస్థ బలోపేతమై ప్రజలకు మరింత చేరువుగా పనిచేయాని సూచించారు. ఈ నెల 6వ తేదీ నుంచి 20 తేదీలోగా గృహసారథులు నియామకం పూర్తికావాలని ఆయన కన్వీనర్లను కోరారు. ఈ గృహసారధులే ఎన్నికలలో బూత్‌లేవెల్ కన్వీనర్‌గా ఉంటారని, ఒక్కో వాలంటీర్ క్లస్టర్లో ఒక ఆడ, ఒక మగ గృహ సారధులుగా నియమించనున్నామని మంత్రి అమర్‌నాథ్ వివరించారు. పార్టీని గ్రౌర్‌లెవెల్‌లోకి తీసుకెళ్ళే బాధ్యత వీరిపై ఉందని అన్నారు. పార్టీ తరుపున జరిగే కార్యక్రమాలను ప్రభుత్వ కార్యకలాపాలకు సంబందించిన సమాచారాన్ని ప్రజలకు అందించే బాధ్యత కన్వీనర్లు గృహసారధులపైనే ఉంటుందని ఒక విధంగా చెప్పాలంటే వచ్చే ఎన్నికలకు వీరే రధసారధులు కాబోతున్నారని అమర్‌నాథ్ చెప్పారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎవ్వరూ మంజూరు చేస్తున్నారో తెలియని పరిస్థితి ఉందని దీనిని పూర్తిగా మార్చి ప్రభుత్వ పథకాలను సంక్షేమ కార్యక్రమాలను జగన్మోహన్‌రెడ్డి అందజేస్తున్నారన్న విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని అమర్‌నాథ్ కన్వీనర్లను కోరారు. వచ్చే ఎన్నికలలో గెలిచే ఒదుకు కన్వీనర్లు గృహసారధులు పార్టీకి ప్రభుత్వానికి రెండు కళ్ళుగా పని చేయాలని అన్నారు. ఎన్నికలలో పార్టీ తరపున పని చేయాలని ఆలోచన ప్రభుత్వ ఉద్యోగులు ఉండదు కావున మన పార్టీ విజయం కోసం ఈ వ్యవస్థ అహర్నిశలు పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పింఛన్ల విషయమై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శనలు మంత్రి అమర్‌నాథ్ తిప్పికొట్టారు. ప్రతీ 6 నెలలకు ఒకసారి సంక్షేమ పథకాలను సమీక్షించడం ఆనవాయితీగా వస్తుందని కొంతమందికి పింఛన్లు అర్హతగల వారి అందరికి అవి తిరిగి వచ్చే అవకాశం ఉందని మంత్రి స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పించన్లకోసం 400 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే జగన్మోహన్‌రెడ్డి 1750 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నారన్న విషయాన్ని కన్వీనరు, గృహసారధులు ప్రజలకు తెలియజెప్పాలన్నారు. రానున్న కొంతసించన్లతో కలిపి రాష్ట్రం మొత్తం మీద 44.50 లక్షల మందికి పించన్లు ఇస్తున్నట్టు మంత్రి తెలిపారు. సంక్షేమం కోసం 1లక్షా85 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్న తమ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఏ పార్టీకి లేదని అమర్‌నాథ్ అన్నారు. జగన్మోన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితేనే పేదలు ధైర్యంగా ఉంటారని ఓటు వేసిన తర్వాత ప్రజలను వదిలేసే మనస్థత్వం ఆయనకు లేదని అనేక సంధర్భాలలో నిరూపిత మైందని అమర్‌నాథ్ వివరించారు. కార్యక్రమానికి పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు అధ్యక్షత వహించారు. 82వ వార్డు కార్పొరేటరు మందపాటి సునీత, 83వ వార్డు ఇన్‌చార్జ జాజుల రమేష్, నాయుకులు పలకా రవి,పీలా రాంబాబు, సూరిశెట్టి రమణాఅప్పారావు, దాడి నారాయణరావు,ఆళ్ళ నాగేశ్వరరావు, కోరుకొండ రాఘవ, మూనురి శ్రీను, కడ్మిశెట్టి సతీష్, రత్నకుమారి, చవితిన కాంతం పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా సన్నిధాన పూజ

విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త



శ్రీ ధర్మశాస్త్ర తత్వమశి అయ్యప్ప భక్త బృందం సంయుక్త నిర్వహణలో మహా సన్నిధాన పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. వన్ టౌన్ టౌన్ హాల్ వద్ద సోమవారం కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ గణపతి పూజ, శ్రీ లక్ష్మిదేవి పూజ, శ్రీ అయ్యప్పస్వామి పూజ, శ్రీ వేంకటేశ్వర స్వామి గోవిందనామాలతో పూజను ఘనంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీను గురు స్వామి గురు పరంపర సాంప్రదాయంలో అర్చకులు సంపత్ కుమార్ స్వామి మంత్రార్చనతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. చక్రవర్తి గురుస్వామి ఆధ్వర్యంలో స్వర పుష్పార్చన కార్యక్రమం జరిగింది. శ్రీ అయ్యప్ప స్వామి వారికి అభిషేకాలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. చక్రవర్తి గురు స్వామి బృందం శ్రీ అయ్యప్ప స్వామి గీతాలాపన చేశారు. పడి పూజ వైభవంగా నిర్వహించారు. శ్రీను గురు స్వామి 38వ సారి, చక్రవర్తి గురుస్వామి 36 సార్లు శబరిమల శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్న సందర్భంగా వారికి సత్యనారాయణ, రవి నిర్వహణలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వచ్చిన స్వాములు, భవానీలు, భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.

## జివిఎంసిలో స్పందనకు 51 వినతులు



విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు స్పందన కార్యక్రమంను జివి ఎంసి కమిషనర్ పి.రాజాబాబు నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 1, రెండవ జోనుకు 6, మూడవ జోనుకు 7, నాలుగవ జోనుకు 13, అయిదవ జోనుకు 10, ఆరవ జోనుకు 9, ఎనిమిదవ జోనుకు 3, మెయిన్ ఆఫీసునకు 2, మొత్తం 51 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా, అక్కౌంట్స్ విభాగానికి 2, రెవెన్యూకు 6, ప్రజా రోగ్యానికి 3, టౌన్ ప్లానింగ్‌కు 19, ఇంజినీరింగ్, ఎడిహెచ్‌కు 9, యుసిడికి 12 ఫిర్యా దులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 3 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డా. వి.సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, ప్రధాన వైద్యాధికారి డా.కెఎస్ఎల్‌జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, జెడి (అమృత్) విజయ భారతి, సెక్రెటరి పి.నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం.దామోదరరావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్, ఎఫ్.ఎ, ఎ.ఓ మల్లికాంబ, డిసి(రెవెన్యూ) ఫణిరాం, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్యకళ, పర్యవేక్షక ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త

స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోను రీ ఓపెన్ కాకూడదని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం, పలు విషయాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ముందుగా జిల్లా అధికారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా వివిధ సమస్యలపై ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత సమయంలో పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ రీ ఓపెన్ కాకూడదని, కాలపరిమితిలోగా దరఖాస్తులన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. వచ్చిన అర్జీలను కాలపరిమితిలోగ పరిష్కరించిన తరువాత దాని యొక్క ఫోటోను స్పందన పోర్టల్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు. జిల్లాలో చనిపోయిన ఉద్యోగులు సుమారు 112 మంది కారుణ్య నియామకాలు భర్తీ చేసేందుకు వివిధ శాఖలలో పోస్టుల యొక్క ఖాళీల వివరాలు తక్షణమే పంపాలని కలెక్టర్ అందరు విభాగాధిపతులను ఆదేశించారు. ముఖ ఆధారిత హాజరుపై విభాగాధిపతులకు శిక్షణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 1వ తేది నుండి అందరు జిల్లా స్థాయి కార్యాలయాలకు, ఈ నెల 16వ తేది నుండి డివిజన్, క్షేత్ర స్థాయి ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందున విశాఖ జిల్లాలో దీనికి సంబంధించి విభాగాధిపతులకు ఎన్ఐసి వారిచే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ చేశారు. అందరు అధికారులు, ఉద్యోగులు ఈ యాప్ డౌన్లోడ్ చేసుకొని హాజరు వేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**సంజీవని - డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు అందించిన ఉద్యోగులకు ధన్యవాదాలు**

జిల్లా యంత్రాంగం పిలుపు మేరకు నిరుపేదల సహాయార్థం ముందుకు వచ్చి సంజీవని - డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు అందించి, ఆర్థిక సహాయం చేసిన ఉద్యోగులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధి ద్వారా ఎ) అసాధారణమైన, ప్రత్యేక సందర్భాలలో వైద్య ఖర్చులు, శారీరకంగా ఛాలెంజ్డ్, మెంటల్లీ ఛాలెంజ్డ్, అనాథలు, హెచ్ఐవి లెప్రసీ పేషెంట్లు, కోవిడ్ ప్రభావిత కుటుంబాలు మొదలైన వారికి మద్దతు, సి) అనాథలకు ప్రత్యేకంగా గుర్తించబడిన కేసులకు ప్రాథమిక విద్య అవసరం. పేద మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక విద్య, మద్దతు, పోషకాహార లోపం ఉన్నవారు, అనాథలు మొదలైన వారికి ప్రత్యేక పోషకాహార మద్దతు. పైన తెల్పిన అవసరముల గూర్చి, నిరుపేదలు, నిరాశ్రయులు స్పందన విభాగం, కలెక్టర్ వారి కార్యాలయం, విశాఖపట్నం నందు సంప్రదించి, వారి యొక్క దరఖాస్తును స్వీకరించబడునని, దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, అర్హులైన వారికి సంజీవని- డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం చేయబడునని వెల్లడించారు. అదేవిధంగా, ఈ సహాయ నిధికి విరాళాలు ఇవ్వదలచినవారు, డిడి, చెక్ రూపేణా సంజీవని డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు ఇవ్వగలరని నగదు రూపేణ స్వీకరించబడవని తెలిపారు. కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 190 విజ్ఞప్తులు అందాయి. జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ముత్తంశెట్టి

భీమునిపట్నం, జనవరి 2 ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు. ఆయన వెంట పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, జీవీఎంసీ చీప్ విప్ 6వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీ ప్రియాంక అవంతి విద్యాసంస్థలు వైస్ చైర్మన్ శివ నందీష్ ఉన్నారు.

## జగనన్న కాలనీల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

విశాఖపట్నం, జనవరి 2 ప్రభాతవార్త



నవరత్నాలు - పేదలందరికి ఇళ్ళు పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం విఎంఆర్డీఏ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్, జీవీఎంసీ కమీషనర్ రాజా బాబు, జెడ్పీలు, హౌసింగ్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జోనల్ వారీగా ఇళ్ల మంజూరు, కొత్త నిర్మాణ ప్రతిపాదనలు, మొత్తం గ్రౌండింగ్ చేసిన ఇళ్ళు, ఇసుక డిపోలు, విఎంఆర్డీఏ చేపడుతున్న మౌళిక సదుపాయాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు-పేదలందరికి ఇంటి నిర్మాణం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో విశాఖ జిల్లా కోర్ట్ కేసుల కారణంగా ఇళ్ల నిర్మాణంలో వెను కబడి ఉన్నామని, రెట్టింపు వేగంతో అధికారులు పనిచేయాలని అన్నారు. సొంత ఇల్లు లేని వారికి ప్రభుత్వం అందించిన స్థలాల్లో త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. జియో టాగింగ్, రిజిస్ట్రేషన్ పనులు వేగవంతం చేయాలన్నారు . ప్రారంభం కాని ఇళ్లని వెంటనే మొదలు పెట్టాలన్నారు. బిలో బేస్మెంట్ స్థాయిలో ఉన్న గృహాలన్నీ బేస్మెంట్ స్థాయికి తీసుకు రావాలన్నారు. బేస్మెంట్ లెవెల్ అంతకన్నా ఎక్కువ స్థాయిలో ఉన్న గృహాలన్నీ రూఫ్ క్యాస్టింగ్ స్థాయికి తీసుకురావాలన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టుకునే వాళ్లకు రూ.35 వేలు రుణం అందించాలన్నారు. ఎస్‌హెచ్‌జీ రుణాల కొరకు బ్యాంకు అకౌంట్లు తక్షణమే తెరవాలని ఆదేశించారు. అలాగే ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి స్టేజి అప్డేషన్ చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, సిమెంట్‌లను లేఔట్లకు ఎప్పటికప్పుడు సరఫరా చేసేలా చూడాలని, సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణ ఏజెన్సీలు పక్కా ప్రణాళికతో పనులు చేసి సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రతి వారం ఇళ్ల నిర్మాణ ప్రగతిలో వృద్ధి కనిపించాలని అధికారులను, ఏజెన్సీలను ఆదేశించారు. ప్రగతికి సంబంధించి డేటా ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఫేస్-1లో పూర్తి కాబడిన ఇళ్లకు అన్ని సదుపాయాలు కల్పించాలని, వార్డ్ సచివాలయాలలో పని భారం బాలన్స్ చేయాలని హౌసింగ్ పీడికి ఆదేశించారు. విఎంఆర్డీఏకి సంబంధించి అన్ని లేఔట్లలో భూమి చదును పనులు పూర్తి చేయాలన్నారు. నీటి ట్యాంకులు, రాత్రి పూట పనిచేసేందుకు లైట్లు, గోదాముల నిర్మాణం పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, విఎంఆర్డీఏ చీఫ్ ఇంజనీర్ పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు



**శృంగవరపుకోట, జనవరి 2 ప్రభాతవార్త :** ముక్కోటి దేవతలు శ్రీ మహావిష్ణువును సేవించుకునే సమయం వైకుంఠ ఏకాదశి, అలాగే భక్తులకు పర్వదినం కూడా వైకుంఠ ఏకాదశి,అయితే వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారు. సోమవారం వైకుంఠ ఏకాదశి కావడంతో మండలంలో నున్న వైష్ణవ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా భర్తాపురం గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో భక్తులతో ఆలయం కళకళలాడింది.మండల పరిధిలో పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్.కోటలో కూడా పలువైష్ణవ ఆలయాలలో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి.భక్తి శ్రద్ధలతో భక్తులు శ్రీమహావిష్ణువును పూజించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు.

### ఆక్రమణలు.. దౌర్జన్యం.. వేధింపులపై

## పోలీసు 'స్పందన'లో బాధితుల మొర



**విజయనగరం క్రైం, జనవరి 2 ప్రభాతవార్త :** స్థలాల ఆక్రమణ.. దౌర్జన్యం... వేధింపులు తదితర సమస్యలపై న్యాయం చేయాలని కోరుతూ పలువురు బాధితులు సోమవారం పోలీసు శాఖ నిర్వహించిన స్పందనలో మొర పెట్టుకున్నారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో విజయనగరం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, వాటిని పరిష్కరించేందుకు చట్టపరిధిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. "స్పందన" కార్యక్రమంలో భాగంగా డిఎస్పీ 20 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, ఏడు రోజుల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను, వెంటనే జిల్లా ఎస్పీ గార్కి నివేదించాలని అధికారులను డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ జె. మురళి, ఎస్బీ సిఐలు రుద్ర శేఖర్, జి.రాంబాబు, ఎస్ఐ వాసుదేవ్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సర్వేశ్వరుని చేరుటకు సంగీతమే మార్గం



**పార్వతీపురం, జనవరి 2 ప్రభాతవార్త :** మానవునికి భగవంతుని యొక్క సాన్నిధ్యాన్ని పొందుటకు సంగీతమే మార్గమని మంచుపల్లి శ్రీరాములు అన్నారు. స్థానిక హిందీ భావంలో వాణి గాన సభ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ రంగాల్లో ప్రముఖులను సన్మానించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా వాణి గాన సభ శాశ్విత సభ్యులు ద్వివేదుల వెంకటరమణ పాల్గున్నారు. ఈ సందర్భంగా మేసారు మంచుపల్లి మాట్లాడుతూ ఈ 194వ వాణి గాన సభ తన సమక్షంలో జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. 1984 స్థాపించబడిన ఈ సభ యంతో మంది ప్రతిభావంతు లను తయారు చేసి సమాజానికి అందించిందన్నారు. ఇందులో తన పాత్రకూడా ఉండటం తనకు సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఈ విధంగా సమాజానికి సేవచేసుకునే అదృష్టాన్ని దేవుడు తనకు ఇచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు డాక్టర్ వివేక్ దంపతులు, సంగీత విద్వంసులు, సక్సె తు విద్వంసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి



**కొమరాడ, జనవరి 2 ప్రభాతవార్త :** మండలంలో పరశురాంపురం గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ( డి.ఐ.ఒ ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను, ఆరోగ్య తనిఖీలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అవసరమైన అందరికీ ఆరోగ్య తనిఖీలు తప్పనిసరిగా చేపట్టి గ్రామ జనాభా ను బట్టి నిర్ణీత ఒపి అందులో సాదారణ ఒపి, గర్భిణీలు, బాలింతలు, రక్తహీనత గలవారు, బిపి రోగులు, షుగరు పేషంట్లు, సంక్రమిక అసాంక్రమిక వ్యాధులు మొదలగు వాటిగా నివేదికను వేసుకొని ఇవ్వబడిన అప్లోడ్ చేయాలని సూచించారు. అదేవిధంగా తనిఖీలకు విచ్చేసిన పలువురి సందేహాలను డిఐఒ జగన్మోహన్ నివృత్తి చేశారు. తదుపరి పాఠశాలను, అంగన్వాడీ కేంద్రం సందర్శించి ఆరోగ్య పర్యవేక్షణ చేసి ఐదు సంవత్సరాల లోపు పిల్లల కు వచ్చే ఆరోగ్య సమస్యలపై పలు సూచనలు చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఒ.డాక్టర్ ఎమ్. వినోద్ కుమార్ కూడా ఈ కార్యక్రమాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కొమరాడ పి హెచ్‌సి వైద్యాధికారి డాక్టర్. శిరీష, సర్పంచ్ మజ్జి సుజాత కిరణ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సత్కారం



**బాడంగి, జనవరి 2 ప్రభాతవార్త :** గత సంవత్సరం 2022 జనవరి నుండి డిశంబర్ వరకు తమకు ఉన్న 22 సెలవులలో సగం మాత్రమే వాడి 10కి పైగా సెలవులు మిగిల్చిన ఉపాధ్యాయులకు ఈరోజు చిరు సత్కారం చేయడం జరిగింది.ఈ ఉపాధ్యాయుల సేవలను హెచ్‌ఎం కొనియాడారు. సత్కార గ్రహీతలు సత్కరించారు.

## ఎఐఎస్ఎఫ్ పాకెట్ క్యాలెండర్ విడుదల



**రామభద్రపురం, జనవరి 2 ప్రభాతవార్త :** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి విద్యార్థి బాగా చదవాలని ఏ సమస్య అయినా పోరాటంతోనే సాధ్య పడు తుందని, ఎఐఎస్ఎఫ్ పాకెట్ క్యాలెండర్‌ను ఎఐఎస్ఎఫ్ నాయకులు విడుదల సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రవికుమార్ మాట్లాడుతూ ఏదైతే ఏఐఎస్ఎఫ్ పాటిస్తున్న అధ్యయనం పోరాటం అనే నినాదం ఎంతో విలువైన దని, విద్యార్థులందరూ బాగా చదవాలని,చదువులో ఉన్న సమస్యలను పోరాటం తోనే పరిష్కార మవుతాయన్నారు. విద్యార్థుల సమస్యలపై నిత్యం ఏఐఎస్ఎఫ్ పోరాటం చేస్తుందని, భవిష్యత్తులో ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు అందరూ కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు.

## గ్రామ గ్రామాన లబ్ధిదారులకు పించన్లు పంపిణీ



**గుర్ల, జనవరి 2 ప్రభాతవార్త :** మండలంలో గ్రామ గ్రామాన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణి పండగలా పంపిణీ చేస్తున్నారు. 2500 నుండి 2750 వరకు పెంపు కావడంతో లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ పెద్దలు, కన్వీనర్ లు వాలెంటర్లు, ధ్వర్యంలో అందజేస్తున్నారు. ముందుగా సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వివరించారు. గుజ్జంగివలస గ్రామంలో మాజీ ఎంపిపి అట్టాడ రామకృష్ణ, అప్పల రాజు, మాజీ సర్పంచ్‌లు రెడ్డి అప్పలనరసయ్య, వెంపడాపు సూర్యనారాయణ, పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. తెట్టంగి గ్రామంలో సర్పంచ్ జమ్ము స్వామి నాయుడు పాల్గొని పింఛన్లు అందజేశారు. గూడెం గ్రామంలో వైస్ ఎంపిపి తోట తిరుపతి రావు, సర్పంచ్ పెనుబర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ టమ్మగంటి మాధవి, వైస్ ఎంపిపి అంబల్ల లక్ష్మీలు, గోలగాం గ్రామంలో ఎంపిటిసి గిడిజాల రామకృష్ణ, తాతావారి కిట్టలిలోఎంపిటిసి బూర్లి జోగినాయుడు,కొండగంగ్రేడు గ్రామంలో సర్పంచ్ గోవింద, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కెంగువ మధులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు పింఛన్లు పంపిణీ ఎటువంటి జాప్యం ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పెద్దలు, కన్వీనర్లులు,వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆ రోడ్డులో నిత్యమూ ట్రాఫిక్ కష్టాలే



**విజయనగరం క్రైం, జనవరి 2 ప్రభాతవార్త :** అసలే ఇరుకు రోడ్డు .. ఆ మార్గంలోనే ఆర్టీసీ బస్సుల రాకపోకలు. దీంతో ఆ రోడ్డులో నిత్యమూ ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.ఇందుకు జిల్లా పరిషత్ గోడను అనుకుని ఉన్న ఈ రోడ్డే నిదర్శనం. ఈ మార్గం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఆటోలు, ద్విచక్ర వాహనాల తిరుగుతుంటాయి. వాటి రాకపోకలకే ఈ రోడ్డు ఇబ్బందికరంగా మారుతోంది. ఇదే సమయంలో పార్వతీపురం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు కూడా ఇదే మార్గంలోనే ఆర్టీసీ కాంప్లెక్స్ లోపలికి వెళ్తాయి. దీంతో బస్సు చోదకులు నానా ఇబ్బందులు పడుతూ వెళ్లవలసి వస్తోంది.జిల్లా పరిషత్ గోడ ప్రక్కన చిన్న దుకాణాలు, బైకుల పార్కింగ్, మరో వైపు మద్యం దుకాణాలు, ఆస్పత్రి , ఇతర దుకాణాల వద్ద రద్దీ ఉంటుంది. ఈ పరిస్థితుల్లో ఆ మార్గంలో ఆర్టీసీ బస్సుల వెళ్లడానికి నిత్యం ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. ట్రాఫిక్ పోలీసులు జోక్యం చేసుకుని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## పెంచిన పింఛన్ పంపిణీ చేసిన చైర్‌పర్సన్




**సాలూరు టౌన్, జనవరి 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ఇచ్చే వృద్ధాప్య పింఛన్ పెంచిన సందర్భంగా పుర అధ్యక్షురాలు పువ్వుల ఈశ్వరమ్మ స్వయంగా ఫెన్షన్ వృద్ధులకు అందించారు. సోమవారం ఉదయం 9 వ సచివాలయం పరిధిలో ఉన్న 18,19 వార్డుల అర్హులైన లబ్ధిదారులకు ఈశ్వర మ్మ చేతుల మీదుగా 2750 రూపాయల వృద్ధాప్య పిం ఛన్ పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం అవ్వతాతలకు పెన్ష న్ పెంచడం వలన వారి అవసరాలకు ఎంతో ఉపయో గంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నుం డి మంజూరైన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారు లందరకి త్వరతిగతిన అందే విధంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. వెల్ఫేర్ సెక్రెటరీ ఈశ్వర్, పార్టీ కన్వీనర్ వెంకటేష్, వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం : జనసేన



**పూసపాటిరేగ, జనవరి 2 ప్రభాతవార్త :** మండలంలో గొల్లపేట గ్రామానికి చెందిన కోలా శ్రీను అనే వ్యక్తి ఇటు వలె కాలంలో రోడ్డు ప్రమాదంలో కాలును పోగొట్టుకున్నాడు ఈ విషయం తెలుసుకున్న మండల జనసేన పార్టీ నాయకులు తమ పార్టీ తరపున 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు జలపారి శివ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు కార్యక్రమంలో బుర్లు విజయ శంకర్ దుక్కా అప్పలరాజు, మాదేటి ఈశ్వరరావు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరికథకు ప్రభుత్వం ప్రత్యేక పురస్కారం అందించాలి : భీశెట్టి



**విజయనగరం (ప్రభాత వార్త) :** తెలుగు జాతి చరిత్రలోనే గొప్ప సాహిత్య ప్రక్రియను ప్రవేశపెట్టిన మహనీయుడు ఆదిభట్ల నారాయణ దాసు మాత్రమేనని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. సోమవారం అదిభట్ల 78వ వర్ధంతి సందర్భంగా ఆదిభట్ల స్వగృహంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నారాయణ దాసు పేరిట హరికథకులకు ప్రత్యేక పురస్కారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నేటి ఆధునిక సమాజంలో హరికథకి ఆదరణ తగ్గిపోతుందని, యువతకి గొప్ప కథలు అందించ గలిగితే సమాజంలో చాలా మేరకు హింస తగ్గుతుందన్నారు. హరికథకి ఆదరణ పెరిగేలా ప్రభుత్వం చూడాలని కోరారు.

**ఆదిభట్ల స్మారక కేంద్రం ఏర్పాటు కావాలి!**

విజయనగరం జిల్లాలో పుట్టి హరికథకి ప్రపంచంలో గుర్తింపు తెచ్చిన స్వర్గీయ ఆదిభట్ల నారాయణదాసు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విజయనగరం శిల్పారామం వద్ద స్మారక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు, శిల్పారామంలో ఘంటసాల పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఘంటసాల పేరుతో అనేక వేదికలు రాష్ట్రంలో ఉన్నాయని, ఆదిభట్ల పేరుతో ఎక్కడా ఒక్క వేదిక కూడా లేదని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వారి కుటుంబ సభ్యులు నిర్వహించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల నారాయణ దాసుముని మనవరాలు కామేశ్వరమ్మను భీశెట్టి ఘనంగా సన్మానించారు. అదిభట్ల కుటుంబ సభ్యులు రాజ్యలక్ష్మీ, మంజూస, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం విభాగాధిపతిగా సహయాచార్య సి.ఎం.వినయ్ కుమార్



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఆంధ్ర యూనివర్శిటీ జర్నలిజం విభాగాధిపతిగా సహయాచార్య సి.ఎం.వినాయ్ కుమార్ నియమితులయ్యారు. సోమవారం ఏయూ ఉప కులపతి ఆచార్య పి.వి.జి.డి. ప్రాసద్ రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నుంచి ఆయన ఉత్తర్వులు స్వీకరించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్‌ను ఉప కులపతి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జర్నలిజం విభాగంలో జర్నలిజం విభాగాధిపతిగా సోమవారం ఉదయం డాక్టర్ సి.ఎం. వినాయ్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, అసోసియేట్ ప్రొఫెసర్లు చల్లా రామకృష్ణ, లిల్లీ గ్రేస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, రీసెర్చ్ స్కాలర్ ఆర్.షణ్ముఖ రావు, విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందనలు తెలిపారు.

## వీర బొబ్బిలి మాజీ సైనిక సంఘం అధ్యక్షుడుగా దామోదరావు



**బొబ్బిలి, జనవరి 2 ప్రభాతవార్త :** వీర బొబ్బిలి మాజీ సైనిక సంఘం అధ్యక్షునిగా రెడ్డిదామోదరరావునుఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. స్థానిక పాతబొబ్బిలి పెట్రోల్ బంకు వద్ద వీరబొబ్బిలి మాజీ సైనిక సంఘం అద్యక్షుడు మరడ అప్పారావు అద్యక్షతన నూతన కార్యవర్గం ఎంపిక నిర్వహించారు. అద్యక్షునిగా బొబ్బిలికి చెందిన రెడ్డిదామోదరావు, ఉపాద్యక్షులుగా ఎం ఎల్‌రావు.ప్రధానకార్యధర్శిగా కె.జగన్నాధం, కోసాధికారిగా బొగిఈశ్వరరావు తదిరులు ఎంపికయ్యారని సబ్బా సతీష్‌కుమార్, రెడ్డి అప్పలనాయుడు, తెంటు సత్యారావు, ఆర్.వి నాయుడు, సురేస్‌బాబు, బి.తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years
మంగళవారం, 03 జనవరి 2023

## ప్లానింగ్ సెక్రటరీలు చిత్తశుద్ధితో పని చేయాలి

### – నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీరాములునాయుడు



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 2 ప్రభాతవార్త :** నగరంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను సోమవారం ప్లానింగ్ సెక్రటరీలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములునాయుడు మాట్లాడుతూ ప్రజల ముంగింట్లో ప్రభుత్వ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. అందువల్ల ప్రజలకు నాణ్యమైన సేవలు సకాలంలో అందించేందుకు ప్లానింగ్ సెక్రటరీలు నగర ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆశయం నెరవేరాలంటే ప్లానింగ్ సెక్రటరీలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ముఖ్యంగా నగరంలో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, అనుమతులు లేని భవన నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## సావిత్రిబాయిపూలే విగ్రహావిష్కరణకు బీసీలు తరలిరావాలి



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 2 ప్రభాతవార్త :** నగరంలోని కలెక్టరేట్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సావిత్రిబాయిపూలే విగ్రహావిష్కరణ మంగళవారం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ ఫ్లోర్‌లీడర్ ఎస్.ఎస్.వి.వి.రాజేష్ కోరారు. సోమవారం సాయంత్రం బి.సి సంఘాల నాయకులు కలెక్టరేట్ వద్ద ఉన్న జ్యోతిరావ్‌పూలే విగ్రహం వద్ద ఉన్న విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బి.సి కులసంఘాలన్నీ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆరు నెలలు క్రితం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని బి.సి నేతలు కలిసి సావిత్రిబాయిపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారని నగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తగ్గట్టుగా తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో జ్యోతిరావ్‌పూలే విగ్రహం పక్కనే సావిత్రిబాయిపూలే విగ్రహం ఏర్పాటు చేసేందుకు డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి ఎంతగానో కృషి చేశారని ఆయన తెలిపారు. కార్పొరేటర్ పిన్నింటి కళావతి మాట్లాడుతూ బి.సిల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. బి.సి నాయకుడు ముద్దాడ మధు మాట్లాడుతూ బి.సిల ఐక్యత చాటిచెప్పే విధంగా బి.సిలంతా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వింత ప్రభాకర్‌రెడ్డి, మీసాల రమాదేవి, సుంకరి నారాయణస్వామి, పట్నాన పైడిరాజు, బి.సి సంఘాల నాయకులు పిన్నింటి సూర్యనారాయణ, బొద్దూరు లక్ష్మణరావు, లెంక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో రక్తహీనత లేకుండా చూడాలి

**నెల్లిమర్ల, జనవరి 2 ప్రభాతవార్త :** చిన్నారుల్లో రక్తహీనత లేకుండా చూడాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సూచించారు. ఆయన సోమవారం మండలంలోని రామతీర్థం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. బాలలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సౌకర్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సమయం ప్రకారం పిల్లలకు భోజనం అందజేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రక్తహీనత ఉన్న పిల్లలకు సమతుల్య పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. సంక్షేమ పథకాలు,బాల్యవివాహాలు, దిశ యాప్‌ల గురించ అవగాహన కల్పించాలన్నారు.

## ఎపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**గరివిడి, జనవరి 2 ప్రభాతవార్త :** ఎపిటిఎఫ్ వార్షిక క్యాలెండర్‌ను గరివిడి ఎంపిపి మీసాల విజయలక్ష్మి, ఎఎంసి మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు మీసాల వెంకటరమణ, గరివిడి మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జగన్నాథరావు, అచ్చెంనాయుడు, మన్నెపూరి రమేష్, జి.వి.రమణ, మీసాల పాపినాయుడు తదితరులు ఈ సందర్భంఆ ఎంపిపి మీసాల విజయలక్ష్మికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎంపిపి భర్త, ఎఎంసి మాజీ చైర్మన్ విశ్వేశ్వరరావులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిబద్దత, అంకితభావంతో పనిచేసి ఉత్తమ పౌరులను రూపుదిద్దాలన్నారు. నూతన సంవత్సరంలో ఉత్సహంతో పని చేయాలని, ఉపాధ్యాయులకు శుభం జరగాలని కోరారు.

## పెద్ద పోలమాంబ ఘటాలకు వెండి పూత



**మక్కువ, జనవరి 2 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవతగా పేరొందిన శంబర పోలమాంబ అమ్మవారి ఘటాలకు వెండిపూత పూయడం జరిగింది. అమ్మవారి మేనత్త అయిన పెద్ద పోలమాంబకు తోలెళ్ళ ఉత్సవం సోమవారం రాత్రికి నిర్వహిస్తారు. బుధవారం పెద్ద పోలమాంబ అనుపు కార్యక్రమం జరుపుకుని పోలమాంబకు చాటింపు వేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

## విగ్రహం చుట్టూ రాజకీయ కంప..!



**విజయనగరం, (ప్రభాతవార్త) :** రాష్ట్రం మొత్తం మీద విజయనగరం నియోజకవర్గంలో మొదటగా ఎన్నికల కాక మొదలైంది.. రాజకీయాలు ప్రధానంగా వైసీపీలోనే చోటు చేసుకుంటున్నా మూలాలు మాత్రం తెలుగుదేశం పార్టీ నుంచే విస్తరించి ఉన్నాయి.

విజయనగరం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా మళ్లీ అశోక్ గజపతి రాజు రంగంలోకి దిగబోతున్నారనే వార్త అధికారపార్టీలో కలకలానికి కారణమైంది. ఈ వార్త అక్కడితో ఆగకుండా అశోక్ బరిలోకి దిగితే ఈసారి స్వామి లెక్క తేలిపోయినట్టేనని ప్రచారం ఊపందుకుంది. ఈమేరకు సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ వద్ద ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ నివేదిక ఉందనేమరో పచ్చి వెలక్కాయ పడింది.. ఆగండి.. ఈ కథ ఇంకా పూర్తి కాలేదు.. కనీసం ముప్పై వేల ఓట్ల తేడాతో కోలగట్ల పరాజయాన్ని ఇంటెలిజెన్స్ వర్గాలు ఖాయం చేసినట్టు మరో దుమారం..!

**ఇక్కడ అసలు కథ మొదలైంది..**

ఆ సమాచారం స్వామికి చేరకుండా ఉంటుందా.. ఓటమి భయం ఆయన్ను కలవరపెట్టడం మొదలైంది. అసహనం పెరిగింది.. కోపం కట్టలు తెగుతోంది.. ఒరిజినల్ బయటికి వస్తోంది.. ఇంత చేసినా.. చేస్తున్నా జనం ఇంకా అశోక్ నామజపం చేస్తుండడం ఉపసభాపతికి జీర్ణం కావడం లేదు.

**ఇక్కడే మొదలైంది రోకటిపోటు..**

ప్రత్యర్థిని ఎలా ఎదుర్కోవాలో అర్థం కాక సతమతమవుతూ ఉంటే సొంత పార్టీలో బిసి కుంపటి మరింత ఆందోళనకు గురి చేస్తుంది. పార్టీలో పిళ్ళా విజయకుమార్.. అవనాపు విజయ్ రాజేసిన నిప్పు మొదట్లో పొగలాగే అనిపించినా ఇప్పుడిప్పుడు అది చింతనిప్పుగా పరిణమించింది.. స్వామికి ఎక్కడో కాలుతోంది.

అప్పుడు పుట్టింది బీసిలపై ప్రేమ.. వెంటనే గుర్తు వచ్చారు సావిత్రీ భాయి ఫూలే.. తలచుకుంటే కొదవా.. ఆగ్రహం విగ్రహం రూపం దాల్చింది. పనిలో పనిగా పిళ్లా.. అవనాపు ద్వయానికి తెర వెనుక ఆశీస్సులు అందజేస్తున్నారనే ప్రచారానికి కూడా అడ్డుకట్ట వేసేందుకు మంత్రి బొత్సకు పెద్దపీట.. ఒకవేళ ఆయన రాకపోతే బిసిల పట్ల ఆయనకు తగని నిర్లక్ష్యమన్న ప్రచారంతో ఆయన్నే ఇరకాటంలో పెట్టే వ్యూహం..!

**అమ్మో..సావిత్రీ భాయి పూలే విగ్రహం వెనక ఇంత కథ దాగి ఉందా...**
**అంత కమామిషు ఇమిడి పోయిందా..!**

## స్పందన అర్జీలకు సరైన పరిష్కారం చూపాలి



పార్వతీపురం, జనవరి 2 ప్రభాతవార్త : స్పందనలో ప్రజలు పెట్టుకునే అర్జీలకు వారు సంతృప్తి చెందేవిధంగా సరైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు లతో కలసి స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. స్పందన లో 120 అర్జీలను ప్రజలు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖాధికారి జగన్నాధరావు, జిల్లా విధ్యాశాఖాధికారి ఎస్.వి.రమణ, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ.ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి, జిల్లా ఔషద నియంత్రణ అధికారి ఏ.లావణ్య, జిల్లా రవాణా అధికారి ఎం.శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఎంపీటీసీలకు తెలియకుండానే ఇళ్ల పెట్టాలా!

**– అనర్హులకు ఇచ్చారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు**

విజయనగరం రూరల్, జనవరి 2 ప్రభాతవార్త : జగనన్న కాలనీలకు సంబంధించి ఇళ్ల పెట్టాలను అనర్హులకు ఇచ్చారంటూ విజయనగరం మండలం చెల్లూరుకు చెందిన సర్పంచ్ కళ్లెపల్లి ఆదినారాయణ, ఎమ్పీటీసీ బోడసింగి శంకర్రావు లు ఆక్షేపించారు. ఈ మేరకు వారు ఇద్దరు సోమవారం కలెక్టరేట్ స్పందనలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. తమ గ్రామంలో ఎవరికి పట్టాలు ఇచ్చారు.ఎన్ని మంజూరు చేసేరనే విషయం స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయలేదని ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు.ఈ పట్టాలు కేవలం వైసిపి కార్యకర్తలకే మంజూరు చేశారని గ్రామంలో పక్కా ఇళ్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయలేదని స్పందనలో పేర్కొన్నారు.ఇళ్ల పట్టాలు మంజూరుపై సమగ్ర విచారణ జరిపి , అర్హులైన పేదలకు వాటిని మంజూరు చేయాలని కోరారు.

## సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలి

**– యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కామేశ్వరరావు**



విజయనగరం (ప్రభాత వార్త) : సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై హమాలీలు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.కామేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అమర్ భవన్‌లో హమాలీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సివిల్ సప్లై కార్పొరేషన్ ఎం.ఎల్.ఎస్.పాయింట్ల వద్ద కళాశీలుగా పనిచేస్తూ ప్రభుత్వం ఇస్తున్న నిత్యవసర సరుకులను ప్రజలకు సకాలంలో అందజేసినప్పటికీ వీరికి సరైన న్యాయం జరగడం లేదన్నారు. 2022 జనవరి ఒకటో తేదీ నుండి కొత్త కూలి రేట్లు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ తొమ్మిదో నెలలో ఒప్పందం కుదిరినప్పటికీ నేటికీ కొత్త కూలీ రేట్లు ఎరియర్స్ ఇవ్వలేదన్నారు. ఎన్నో ఇబ్బందులకు గురి అయినప్పటికీ అనేకసార్లు అధికారులకు తెలియనప్పటికీ వీరి సమస్యలను పరిష్కరించకపోవడం దారుణమన్నారు. వీరి సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 4వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పని నిలుపుదల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కొత్త కూలి రేట్లు అమలయ్యేవరకు వెనక్కి తగ్గేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.నరసింహులు, కార్మికులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో భవిష్యత్తును కోల్పోతారు : సిఐ



శృంగవరపుకోట, జనవరి 2 ప్రభాతవార్త : మాదకద్రవ్యాలు సేవించడం వలన భవిష్యత్తును కోల్పోతారని ఎస్ కోట స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో సిఐ ఎస్.ధర్మారావు తెలిపారు. సోమవారం ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'మాదకద్రవ్యాలు వినియోగంపై' అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ ధర్మారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మద్యం, నాటుసారా వంటి మత్తు పధార్ధాలకు చాలామంది బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా నేటి యువత మాదకద్రవ్యాలును ఎక్కువగా సేవిస్తున్నారని దీని వలన మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మత్తు పదార్థాలుకు అలవాటు పడి మానసిక ఆందోళనకు గురై,ఆర్థిక ఇబ్బందులుతో కుటుంబం వీదినపడి మరోరకంగా చాలా మంది ఆత్మహత్యలుకు పాల్పపడుతున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ మత్తు పదార్థాలుకు దూరంగా ఉండాలని, అక్రమంగా మాదకద్రవ్యాలు తయారు చేసిన, రవాణా చేసిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ ఎన్.రమ్యశ్రీ, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్న ఊరిలోనే ఆధార్ సేవలు



గరివిడి, జనవరి 2 ప్రభాతవార్త : ఉన్న ఊరిలోనే ఆధార్ సేవలు పొందే సౌలభ్యం వైకాపా ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని కాపుశంభాం పిఎసిఎస్ అధ్యక్షులు లెంక శ్రీరాములునాయుడు అన్నారు. సోమవారం కాపుశంభాం సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని సర్పంచ్ లెంక సుశీలతో కలిసి ప్రారంభించిన శ్రీరాములునాయుడు మాట్లాడుతూ గతంలో మండల కేంద్రం ఇతర ప్రాంతాలకు వెళ్ళి ఆధార్ సేవలను పొందే ప్రజానీకం ఉన్న ఊరిలో ఎటువంటి ప్రయాస లేకుండా ఆధార్ సేవలను పొందడం శుభపరిణామమన్నారు. ప్రభుత్వం సచివాలయ వ్యవస్థలో పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిందని అదేవిధంగా ఆధార్‌తో పాటు అనేక సేవలు ప్రజల చెంతకు రావడం ఎంతైనా ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో ప్రాదేశిక సభ్యులు టొంపల సంజీవరావు, పంచాయతీ కార్యదర్శి ఎం.హరిబాబు తదితరులు పాల్గొని ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## దీర్ఘకాలిక సమస్యలపై చర్యల పట్ల దృష్టి



వంగర, జనవరి 2 ప్రభాతవార్త : వంగర గ్రామ సచివాలయం నందు సోమవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో దీర్ఘకాలిక సమస్యలు నెరవేర్చ టానికి సభలోనిర్ణయిం చారు. గ్రామంలో పారిశుధ్యం,ఎలక్ట్రికల్ ప్రధాన సమస్యలపై చర్చించారు. అంతే కాకుండా గ్రామసమస్యలు మీదను చర్యలు తీసుకోవటానికి తీర్మానించారు. తదుపరి పెరిగిన పింఛన్ల పంపిణీ చేయడం జరిగిందని సర్పంచ్ కనగల భారతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనగలభారతి ఎంపీటీసీ కనగలపద్మ జిల్లా మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు కాంబోతుల భగవతమ్మ సర్పంచ్,ఎంపీటీసీ ప్రతినిధి కనగల పారినాయుడు సచివాలయ కార్యదర్శి, సిబ్బంది గ్రామ సచివాలయం కన్వీనర్లు బెవరఅప్పల నాయుడు, దేవకివాడ దుర్గఅప్పలనాయుడు, బొత్స వెంకటరత్నం, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం శతచండీ యాగం



రేగిడి, జనవరి 1 ప్రభాతవార్త : గార మండలంలో గల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీకూర్మం సమీపంలో శ్రీవిద్యోపాసకులు ఆరవెల్లి భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో 18 మంది రుత్వికులుతో కలిసి ఇప్పిలి శ్రీనివాసశర్మ లోక కళ్యాణార్థం విశ్వశాంతి చేకూరాలని మహా మృత్యుంజయ సహిత నవచండీయాగం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవిద్యోపాసకులు భాస్కరశర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ లోక కళ్యాణార్థం విశ్వశాంతి చేకూరాలని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీకూర్మ క్షేత్ర సమీపంలో ఈ కార్యక్రమం ఆదివారం నుంచి మంగళవారం వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, మండప ఆవాహన, అలాగే శ్రీ సూర్య నమస్కారములు, చండీ పారాయణ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంతో ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

## నేడు పింఛన్ల పంపిణీ కార్యక్రమం



గంట్యాడ, జనవరి 2 ప్రభాతవార్త : మండలంలోని కొటారుబిల్లి జంక్షన్‌లో గల కనకదుర్గమ్మ ఆలయం వద్ద పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ హైమావతి తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సభాస్థలిని ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వేముల ముత్యాలనాయుడు, ఏఎంసీ డైరెక్టర్ కోళ్ల కొండలరావు, తహశీల్దార్ స్వర్ణకుమార్, ఎంపీడీవో భానుజీరావు, ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం శ్రీనివాస్ తదితరులు పరిశీలించారు.

## ముక్కోటి ఏకాదశి రోజున ప్రత్యేక పూజలు

**– డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర**



సాలూరు టౌన్, జనవరి 2 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో ఉన్న విష్ణు ఆలయాలలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు పోటేత్తారు. సోమవారం ఉదయం డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పెద కోమటి పేటలో ఉన్న శ్రీ సీతారామస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం గుండా గోధారంగనాధస్వామి దర్శనానికి వెల్లగా ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో ఎదురు వచ్చి స్వాగతం పలికారు. అనంతరం రాజన్నదొర రాష్ట్ర ప్రజ లందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకాపా రాష్ట్ర నాయకులు కోపరేట్ బ్యాంక్ చైర్మన్ జరజాపు ఈశ్వరరావు, కౌన్సిలర్ గొర్లె, వెంకటరమణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీక కులాలను ఎస్టీల జాబితాలో చేర్చితే ఆందోళన తప్పదు




పాచిపెంట, జనవరి 2 ప్రభాతవార్త : బోయ వాల్మీక కులాలను ఎస్టీ కులాల జాబితాలో చేర్చితే ఆందోళన తప్పదని గిరిజన సంఘం నాయకులు సూకురు అప్పలస్వామి, కొర్ర కళ్యాణ్ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సందర్భంగా పాచిపెంట మండలం కుడుమూరు మెట్టవలసలో సోమవారం వాల్‌పోస్టర్ విడుదల చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయ వాల్మీకులను ఎస్టీలు చేర్చే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని ఆన్ సర్వే భూములను సర్వేలు చేయాలని మోకాస, ఇనాం ,జమిందార్ భూములను సాగులో ఉన్న గిరిజనులకు పేదలకు ఇవ్వాలని ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని గిరిజన చట్టాలు సక్రమంగా అమలు చేయాలని, వారు కోరారు. జీవో నెంబర్ త్రీని రద్దు చేయాలని పైసమస్యలు పరిష్కారం గిరిజనులంతా కదిలి ఈనెల 6వ తేదీన పాచిపెంట తాసిల్దార్ కార్యాలయానికి తరలిరావాలన్నారు. మండలంలో గిరిజనులంతా గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగే ఆరో తేదీ ధర్నాకు ఎంఆర్‌ఓ ఆఫీస్‌కి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థుల ధర్నా



గజపతినగరం, జనవరి 2 ప్రభాతవార్త : తమ సమస్యలు పరిష్కరించాలి అని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తొలిత కళాశాల నుంచి ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయానికి విద్యార్థులు చేరుకున్నారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. సుమారు నాలుగు గంటల పాటు తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అధికారులు తమ సమస్యల పరిష్కారంపై హామీ ఇచ్చినంతవరకు కదిలేది లేదంటూ విద్యార్థులు భీష్మించుకు కూర్చున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సిహెచ్ గంగరాజు ధర్నా వద్దకు వచ్చి విద్యార్థులకు సద్ది చెప్పారు. అలాగే ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక ,జడ్పిటిసి గార తవుడు సమస్యల పరిష్కరానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని ఫోన్ ద్వారా హామీ ఇవ్వడంతో ధర్నా విద్యార్థులు విరమించుకున్నారు. ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఉప తాసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి రాము ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు నాయుడు ,లక్ష్మణ, రాంబాబు డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

## చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డ కామాంధుడు


**– ఉలిక్కి పడ్డ వీరఘట్టం మండలం – రంగంలోకి దిగిన పోలీస్ బృందం**

**– కామాంధుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు**



వీరఘట్టం, జనవరి 2 ప్రభాతవార్త : చట్టాలకు ఎంత పదును పెట్టినా కామాంధుల అఘాయిత్యాలకు అంతు లేకుండా పోతోంది. మనుషులు మానవ మృగాలుగా మారి కర్కశకంగా వ్యవహరిస్తూ సభ్యసమాజం తలదించుకునేలా చేస్తున్న తీరు ఒళ్లు గగుర్పొడిపిస్తోంది. ఎన్నో సంఘటనలు జరుగుతున్నా శిక్షలు అనుభవిస్తున్నా చలనం లేకుండా పోతోంది. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం కిమ్మి గ్రామంలో అభం శుభం తెలియని తొమ్మిదేళ్ళ మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన 49 సంవత్సరాల గురాన గౌరినాయుడు అనే కామాంధుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీంతో వీరఘట్టం మండలం ఒక్క సారిగా ఉలిక్కి పడడమే కాకుండా మరో మారు వార్తపుటల్లో చోటుచేసుకుంది.. సమాచారం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగి అతనిని అదుపులోకి తీసుకొని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. కుటుంబీకులు అందించిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి వివరాలు వెల్లడించారు. ఆదివారం రాత్రి 7గంటల సమయంలో బాలిక గ్రామ సమీపంలో వున్న నాగావళి నది ఒడ్డుకు బహిర్భూమికి వెల్లడంతో అక్కడ మాటువేసి వున్న మానవమృగం బాలికతో మాటామంతి కలిపి, మాయమాటలు చెప్పి నది ఒడ్డున ఎవరూ లేని ప్రాంతంలో అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలికకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఇంటికి వెల్లి కుటంబీకులకు విషయం తెలపడంతో వెంటనే కుటుంభసభ్యులు 100 కాల్ చేసి విషయం తెలియపర్చి 108 వాహన సాయంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. బాలిక కిమ్మి గ్రామంలో ఉన్న పాఠశాలలో నాల్గోతరగతి చదువుతోంది. లైంగిక దాడికి పాల్పడ్డ కామాంధుడు ఈ బాలికకు తాత వరుస అవుతాడని గ్రామస్తులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న దిశా డిఎస్‌పి హర్షిత చంద్ర, పాలకొండ డిఎస్‌పి జివి.కృష్ణారావు, ఎస్ఐ ఎం.హరిక్రిష్ణ జరిగిన సంఘటనపై ఆరాతీస్తున్నారు. ముందుగా గ్రామస్తుల ద్వారా సమాచారాన్ని సేకరించారు. జరిగిన ప్రదేశానికి వెళ్లి గాలించారు. కుటుంభసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ హరిక్రిష్ణ తెలిపారు. సంఘటనపై డిఎస్‌పి కృష్ణారావు సోమవారం పాలకొండ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను, వారి తల్లిదండ్రులను విచారణ చేపట్టారు. అదేవిధంగా బాలికకు మంచి వైద్యం అందివ్వాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. తప్పుచేసిన ఎంతవారినైనా వదిలేది లేదని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో మహిళలను, బాలికలను ఒంటరిగా బయటకు పంపకూడదని పోలీస్ వర్గాలు సూచించారు.

## లుంబూరు గ్రామంలో గ్రామసభ



పాలకొండ, జనవరి 2 ప్రభాతవార్త : పాలకొండ మండలం లుంబూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగింది. గరుగుబల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న జగనన్న కాలనీ లుంబూరు గ్రామ పంచాయతీలో వుండాలని, అలాగే గ్రామ పంచాయతీలో ఉన్న గ్రామకంఠం ఖాళీ ప్రదేశాలు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. అలాగే కొత్తగా వచ్చిన 12 జగనన్న పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ప్రవల్లిక, ఉపసర్పంచ్ పడాల రామచంద్రరావు, మాజీ సర్పంచ్‌లు రౌతు వాసుదేవరావు, చోడవరపు కృష్ణ, నెల్లి నాగభూషణరావు, స్వామిబాబు, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, సచివాయ, పంచాయతీ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

**– పోటెత్తిన భక్తులు – రామనామ స్మరణతో గిరి ప్రదక్షిణ**





నెల్లిమర్ల, జనవరి 2 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో సోమవారం రామ నామ స్మరణ మార్మోగింది. జై శ్రీరామ్.. జై శ్రీరామ్ అంటూ భక్తులు భక్తి ప్రపత్తులతో నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకుని రామతీర్థం నీలాచలం (బోడికొండ) వద్ద నిర్వహించిన మెట్ల ఉత్సవం, గోపూజ ఉత్సవం, అనంతరం గిరి ప్రదక్షిణం అట్టహాసంగా జరిగాయి. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు రామతీర్థం చేరుకుని ఈ కార్యక్రమాల్లో పాల్గొనడంతో రామతీర్థం ఆలయ పరిసరాలు, బోడికొండ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆద్యంతం రామనామ స్మరణ, కీర్తనలు, భజనలతో పండుగ వాతావరణం నెలఇకొంది.వైకంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మెట్ల ఉత్సవాన్ని ఆలయ అర్చకులు ఖండవిల్ల సాయి రామాచార్యులు, స్థానాచార్యులు గొడవర్తి నరసింహాచార్యులతో పాటు అర్చకులు నిర్వహించగా ఆలయ ఇఓ డివివి ప్రసాదరావు పర్యవేక్షించారు. అదే ప్రాంతంలో గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి,నెల్లిమర్ల తామస్‌పేట దుర్గా పీఠం ఉత్తర పీఠాధిపతి శ్రవణ చైతన్యానంద చిన్న స్వామి హాజరయ్యారు. తడిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు, నెల్లిమర్ల నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు,రామతీర్థం సేవా పరిషత్ ప్రతినిధి వివిఎస్ఆర్ ప్రసాద్ (జ్యోతి ప్రసాద్), దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడు తిరుమరెడ్డి శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

**భక్తి ప్రపత్తులతో గిరి ప్రదక్షిణ :** రామతీర్థం ప్రధాన ఆలయం పక్కనే ఉన్న నీలాచలం (బోడికొండ) చుట్టూ ఏడో ఏడాది వైభవంగా గిరి ప్రదక్షణ కార్యక్రమం సోమవారం జరిగింది. మెట్ల ఉత్సవం అనంతరం బోడికొండ మెట్ల వద్ద సాధుపరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద స్వామి ఈ గిరి ప్రదక్షిణను లాంఛనంగా ప్రారంభించారు. సీతారామలక్ష్మణుల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి ఊరేగిస్తూ శ్రీరామ నామ సంకీర్తన చేస్తూ కొండ చుట్టూ ఈ ప్రదక్షిణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు కళాకారులు కోలాట ప్రదర్శన, నృత్యాలు నిర్వహించారు. ఈ గిరి ప్రదక్షిణ కొండ మెట్ల వద్ద ప్రారంభమై ఖానా సెంటర్, రామతీర్థం దేవస్థానం, సీతారామునిపేట జంక్షన్ ప్రాంతాల మీదుగా గొర్లెపేట ఆంజనేయ స్వామి ఆలయం, గురుభక్తుల కొండల మీదుగా తిరిగి బోడికొండ మెట్ల వద్దకు చేరుకుంది. రామతీర్థంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది,మహిళా సంరక్షణ కార్యదర్శిలుతో గట్టి బందోబస్తు ఏర్పాటయింది.

**పోటెత్తిన భక్తులు :** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం ఐదు గంటలకు అధికారులు ఉత్తర ద్వారాన్ని తెరిచారు. 7 గంటల వరకు ఉత్తర ద్వారం వద్ద సీతారామలక్ష్మణుల విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు చేశారు. పల్లకి సేవలో చనమల్లు వెంకటరమణ, గదల సన్యాసినాయుడు, సముద్రపు రామారావు పాల్గొనిపల్లకి మోసి పల్లకి సేవలో పాల్గొన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యుడు గొండు సీతారామ్ ఆలయానికి వచ్చి సీతారాములను దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలను అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, గొడవర్తి నరసింహాచార్యులు, కిరణ్, ప్రసాద్, పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు నిర్వహించారు.

## మహిళల విద్యా ప్రధాత సావిత్రిబాయిపూలే



విజయనగరం కార్పొరేషన్, జనవరి 2 ప్రభాతవార్త : మహిళల విద్యాప్రధాతగా సావిత్రిబాయిపూలే మహిళల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని ఐద్వా జిల్లా కార్యదర్శి పాలూరి రమణమ్మ అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని 46వ డివిజన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమణమ్మ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే ఆశయ సాధనకు ఐద్వా కృషి చేస్తుందని, ఆమె స్ఫూర్తితో ఐద్వా మహిళా సమస్యలపై పోరాడి పరిష్కరించిందని చెప్పారు. ఇప్పటికీ జె.వి.వి.సమతా జిల్లా కన్వీనర్ జి.నిర్మల మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న మూఢనమ్మకాలు, వివక్షత, అత్యాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వానాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**తడిచెత్త, పొడిచెత్త సేకరించే**


## క్లాప్ వాహనాల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి




విజయనగరం కార్పొరేషన్, జనవరి 2 ప్రభాతవార్త : నగరంలో తడిచెత్త, పొడిచెత్త సేకరించి క్లాప్ వాహనాల డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఎ.పి.క్లాప్ వెహికల్స్ డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తడిచెత్త, పొడిచెత్త సేకరించే క్లాప్ వాహన డ్రైవర్లకు జి.వోల ప్రకారం కనీస వేతనాలు ఇవ్వకుండా పి.ఎఫ్ చెల్లింపుల్లో కోతలు విధించి వారంతరపు శెలవులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్ట్ వేధింపులు, బ్లాక్‌మెయిల్ చేసి వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్‌లో 60 సచివాలయ పరిధిలో పని చేస్తున్న క్లాప్ డ్రైవర్లకు ప్రతీ నెల జీతాలు చెల్లించడం లేదని అన్నారు. క్లాప్ డ్రైవర్లకు ప్రమాదం జరిగితే ఆ కుటుంబాన్ని ఆదుకునే పరిస్థితుల్లో ఎవరూ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టానికి తగిన వేతనం ఇవ్వకపోగా వాహనాలు మరమ్మతులకు గురైతే ఆ భారాన్ని డ్రైవర్లపై వేయడం చాలా దుర్మర్గమని మండి పడ్డారు.ఈ సమస్యలను పరిష్కరించపోతే రానున్న కాలంలో దశలవారీగా పోరాటాలు చేసి వాహనాలు నిలిపివేసి ఆందోళనలు ఉదృతం చేస్తామని అశోక్ హెచ్చరించారు. ఈ పరిణామాలకు కాంట్రాక్టర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అధ్యక్షుడు ఎస్.రంగరాజు, క్లాప్ వెహికల్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు పొడుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు కొత్త డీసీసీబీ బ్రాంచ్‌లకు ఆర్బీఐ అనుమతి

**– డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్ధన**



విజయనగరం కార్పొరేషన్, జనవరి 2 ప్రభాతవార్త : జిల్లాలోని కొత్తగా ఆరు బ్రాంచ్‌లు ఏర్పాటు చేసేందుకు ఆర్బీఐ అనుమతి లభించిందని డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్ధన తెలిపారు. మెరకముడిదాం, వేపాడ, భోగాపురం దత్తిరాజేరు, మెంటాడ, గరుగుబిల్లి మండల కేంద్రాల్లో వీటని ఏర్పాటు చేస్తామని చెప్పారు. డీసీసీబీ పరిధిలో ఇప్పటికే 19 బ్రాంచ్‌లు ఉన్నాయని, వీటికి అదనంగా మరో ఆరు బ్రాంచ్‌లను ఏర్పాటు చేయడం వలన ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా గ్రామస్థాయిలో రైతాంగానికి సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులను, విత్తనాలను విక్రయిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని సహకార నేస్తం ద్వారా పది కోట్ల రూపాయలు డిపాజిట్లను సేకరించామని, సహకార నిధి ద్వారా 75 కోట్ల రూపాయలు డిపాజిట్లను సేకరించాలని నిర్ణయించామని ఆయన చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గృహనిర్మాణాలకు అవసరమైన రుణాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో డీసీసీబీ ఓఎస్డీ జి.ఎస్.ఎన్.రాజు, కె.రామనంద్‌పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో నేడు పింఛన్ల పంపిణీ

సంతకవిడి, జనవరి 2 ప్రభాతవార్త : మండలంలో కొత్తగా మంజూరైన పింఛన్ పంపిణీ కార్యక్రమం మంగళవారం కాకరపల్లి పంచాయతీ మండల ఎంపిపి సిరపు మంజు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఒ రఘునాథ్ ఆచారి తెలిపారు. మండలానికి 221 పింఛన్‌లు మంజూరయ్యాయని నూతనంగా కాకారపల్లి పంచాయిాలో సచివాలయంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సిరిపురపు మంఉ, మండల ఎంపిడిఒ రఘునాథ్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# 'శాకుంతలం'...వచ్చేనెల్లో రిలీజ్

అద్భుతమైన విజువల్స్, భారీ బడ్జెట్‌తోసినిమాలను రూపొందించే ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ వెండితెరపై ఆవిష్కరిస్తున్న అద్భుత పౌరాణిక దృశ్యకావ్యం శాకుంతలం.. ఇండియన్ సినీ ప్రేక్షకులు 2023లో చూడాలనుకుని ఆసక్తిగా ఎదురుచూసుతన్న విజువల్ వండర్‌గా ఈచిత్రం తనదైన ప్రత్యేకతను సంపాదించుకుంది.. అందాల సుందరి సమంత ఇందులో టైటిల్ పాత్రలో నటించారు.. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటి వరకు రాని విధంగా ఈ పౌరాణిక ప్రేమగాథను భారీ



బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా గుణశేఖర్ రూపొందిస్తున్నారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు సమర్పణలో నీలిమ గుణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కవి కాళిదాసు రచించిన సంస్కృత నాటకం అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా చేసుకుని ,శాకుంతలం చిత్రాన్ని గుణశేఖర్ తెరకెకి ౧ంచారు.. శకుంతల, దుష్యంత మహారాజు అజరామరమైన ప్రేమ కథ ఇది.. ఇందులో శకుంతలగా సమంత, దుష్యంతుడిగా దేవ్ మోహన్ నటించారు.. చిత్రీకరణ పూర్తిచేసుకున్న శాకుంతలం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకునే పనిలోఉంది.. ఈచిత్రంఫస్ట్‌లుక్‌కు అద్భుతమైన స ్పందన వచ్చింది. ఇపుడు నిర్మాతలు ఈసినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఈ ఏడాది ఫిబ్రవరి 17న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించటానికి ఈసినిమాను 3డిలో రూపొందిస్తున్నారు. సమంత టైటిల్ పాత్రధారిగా నటించిన శాకుంతలం చిత్రంలో డాక్టర్ ఎం. మోహన్‌బాబు, ప్రకాష్‌రాజ్, మధుబాల, గౌతమి, ఆదితి బాలన్, అనన్య నాగళ్ల, జిస్సు సేన్ గుప్తా కీలకపాత్రలను పోషించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హా యువరాజు భరతుడి పాత్రలో నటించటం ప్రధాన ఆకర్షణ కానుంది.. ప్రముఖ నిర్మాత దిల్ రాజపు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, గుణ టీమ్ వర్క్స్ పతాకాలపై నీలిమ గుణ నిర్మాతగా శాకుంతలం సినిమారూపొందుతోంది.. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందించారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు..

# పంజా వైష్ణవ్ చిత్రం రిలీజ్ డేట్



పంజా వైష్ణవ్‌తేజ్ హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్ సంయుక్త నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం షూటింగ్‌కార్య క్రమాలు శరవేగంగా జరుగుతు న్నాయి.. శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడిగా ఈచిత్రం ద్వారా పరిచయం అవుతున్నారు.. కథానాయిక గా శ్రీలీల నటిస్తోంది.. ఈచిత్రాన్ని నిర్మాతలు ఎస్. నాగవ ంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకరస్టూడియోస్ చిత్ర సమర్పకులుగా వ్యవహరిస్తోంది.. ఆంగ్ల సంవత్సరాది శుభవేళ ఈచిత్రానికి సంబం ధించిన ఓ ప్రచార చిత్రాన్ని సోమవారం విడుదలచేశారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్ 29న ఈచిత్రం విడుదల కానుంది.. ఈ ప్రచారచిత్రంలో తీగల కంచె అవతల అస్పష్టంగా కన్పిస్తున్న హీరోనిల్చున్న తీరు, మరోవైపు కంచె తగలబడుతున్న వైనం, ఆసక్తి రేకెత్తిస్తోంది..తొలి చిత్రంతోనే స్టార్‌గా ప్రేక్షక హృదయాల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకున్న వైష్ణవ్‌తేజ్ మాస్ అవతారం ఈచిత్రంలో కన్పిస్తోంది.. ఈ విషయాన్ని గతంలోపౌరుషానికి ప్రతీకగా విడుదల అయిన ప్రచార చిత్రం నిరూపించింది.. అంతే కాదు భారీస్థాయిలో చిత్ర నిర్మాణం జరుగుతోంది. ఇది పూర్తిస్థాయి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అని మేకర్స్ తెలిపారు.. ఇప్పటికే చిత్రం చాలా భాగం షూటింగ్ పూర్తిచేసుకుంది.. టైటిల్, మరిన్ని వివరాలను తెలియజేస్తామని తెలిపారు.



## అందాల ఆరబోత


టాలీవుడ్ ముద్దుగుమ్మ నిక్కీ తంబోలీ.. 'చీకటి గదిలో చితక్కొట్టుడు'మూవీతోప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అందాల ఆరబోత మరో లెవల్ అన్నట్టుగా యువతను ఆకట్టుకుంది.. ఒకవైపు హీరోయిన్‌గా కాంచన 3, తిప్పరా మీసం.. నటిం చింది..అంతేకాదు బిగ్‌బాస్‌లో వరు సగా రెండు సార్లు చాన్స్ దక్కించుకుని హిందీ ప్రేక్షకులకు కూడ చేరువైంది.. బుల్లితెర, వెండితెర, ఓటిటి ఇలా ఏ ప్లాట్‌ఫామ్ అయినా సరే చాన్స్ వస్తే సందడి చేసింది.. సోషల్ మీడియాలో ఆమెషేర్ చేసిన ఫొటోలు కుర్రకారు మతి పోగొడుతూ ఉంటుందనే కామెంట్లు కూడ ఉన్నాయి.. అందాల ఆరబోతలో హద్దులు ఉండవు అనేలా ఆమె ఫొటోషూట్స్ ఉంటాయనే టాక్ తెచ్చుకుంది భామ..,



# వాల్తేరు వీరయ్య..సెన్సార్ కంప్లీట్

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య,, అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగాఉంది.. ఈచిత్రంలోరవితేజ నటిస్తున్నారు.. ఇద్దరూ కలిసి అలరించిన పూనకాలు లోడింగ్ సాంగ్‌కుమంచి స్పందన వచ్చింది. ఇక ఆల్బమ్ లోని బాస్ పార్టీ, నువ్వు శ్రీదేవి, నేను చిరంజీవి.. వాల్తేరు వీరయ్య టైటిల్‌ట్రాక్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్స్‌గా నిలిచాయి... ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న వాల్తేరు వీరయ్య తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. పాటలు, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్ సీక్వెన్స్,ఎమోషన్స్ అద్భుతంగా ఉన్నాయని, చిరంజీవి,రవితేజలను కలిసి తెరపూ చూడటం పండగలా ఉందని సెన్సార్ బోర్డుసభ్యులు యూనిట్‌ను అభినందించారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్నిమైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాతగా వ్యహరిస్తున్నారు.. ఈచిత్రం జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా సంక్రాతి పండుగ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'వీరసింహారెడ్డి' విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది



**గాడ్ ఆఫ్ మాసస్ 'నట సింహ' నందమూరి బాలకృష్ణ హీరోగా బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.. ఈనెల 12న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో సినిమాటోగ్రాఫర్ రిషి పంజాబీ మీడియాతో మాట్లాడారు..**

**కెమెరామెన్‌గా సినిమాకు మొదటి ప్రేక్షకుడు మీరు. ఈచిత్రం ఎలా ఉండబోతోంది?**

వీరసింహారెడ్డి లార్జన్ దెన్ లైఫ్ మూవీ.. యాక్షన్, ఎమోషన్స్, విజువల్స్ నెక్స్ట్ లెవల్‌లోఉంటాయి.. ప్రేక్షకులకు సినిమా విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది.. సినిమాచూస్తున్నపుడు చాలా చోట్ల గూస్ బంప్స్ వస్తాయి. వీరసింహారెడ్డి బిగ్ బ్లాస్టింగ్ ఎంటర్‌టైనర్.

**బాలకృష్ణతోపనిచేయటం ఎలా అన్పించింది?**

బాలకృష్ణగారితో పనిచేయటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. టెక్నీషియన్లను చాలా గొప్పగా అర్ధంచేసుకుంటారు. చాలా గౌరవిస్తారు. బాలయ్యగారికి ప్రతి డిపార్ట్‌మెంట్‌పై గొప్పఅవగాహన ఉంది.. చాలా ఫ్రీడమ్ ఇస్తూ టెక్నీషియన్లను మంచి కంఫర్ట్‌జోన్‌లో ఉంచుతారు.. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ అవుట్ స్టాండింగ్.

**ఈచిత్రం కోసం ఎన్ని లొకేషన్స్‌లో షూట్ చేశారు. షూటింగ్ పరంగా కష్టమైన లొకేషన్ ఏది?**

ఈచిత్రంకోసం ఏడాది పాటు షూట్ చేశాం.. దాదాపు అన్ని రుతువుల్లో షూటింగ్ జరిగింది. సిరిసిల్లలో షూట్ చేస్తున్నపుడు తీవ్రమైన ఏవడ ఇఉండేది. అలాగే టర్కీ, ఇస్తాంబుల్, అంటాల్యలో కూడ షూట్‌చేశాం.. అక్కడ కూడ చాలా వేడి ఉంటుంది.ఈసినిమాలో రగ్గడ నెస కావాలి.. దాని కోసం టీం అంతా చాలా హార్డ్‌వర్క్ చేసి దాన్నిఎచీవ్ చేశాం..

**టెక్నికల్‌గా ఈ సినిమా కోసం ఏమైనా ప్రయోగాలుచేశారా?**

బాలకృష్ణగారి పర్సోనా లార్జర్ దెన్ లైఫ్.. దాన్ని తెరపై ఎంత గొప్పగా ఆవిష్కరించాలనే దానిపైప్రత్యేకమైన దృష్టిపెట్టాం.. లండన్ నుంచి తీసుకొచ్చిన న్యూసెటప్ లెన్స్‌లు వాడాం.. కలర్స్ అద్భుతంగా ఉంటాయి.. సినిమా విజువల్‌ఫీస్ట్‌లా ఉంటుంది.


**దర్శకుడు గోపీచంద్ మలినేనితో పనిచేయటం ఎలా అన్పించింది?**

గోపీచంద్ డైనమిక్ వండర్‌ఫుల్ డైరెక్టర్.. తనకి చాలా మంచి భవిష్యత్ ఉంటుంది.. ఆలోచనలు పంచుకోవటం పట్ల చాలా ఓపెన్‌గా ఉంటారు. తనతో పనిచేయటం మంచి అనుభూతి.. తన గతచిత్రం క్రాక్ చూశాను. నిజానికి మేం కలిసి ప్రాజెక్టుచేయాల్సి ఉంది.. వేర్వేరుప్రాజెక్టులు ఉండటం వలన కుదరలేదు.. ఇపుడు తనతో కలిసి పనిచేయటం ఆనందాన్ని ఇచ్చింది.

**మైత్రీ మూవీస్ నిర్మాతల గురించి?**

రవిగారు, నవీన్‌గారు చాలా అద్భుతమైన నిర్మాతలు.. వారి సపోర్ట్‌మర్చిపోలేను.. ఇంత గొప్ప నిర్మాతలను నేను చూడలేదు.. వారికి సినిమా పట్ల గొప ్ప ప్యాషన్ ఉంది.. సినిమాను చాలా చక్కగా అర్ధంచేసుకుంటారు. సినిమాకు ఏం కావాలంటే అది సమకూరుస్తారు. మైత్రీమూవీ మేకర్స్‌తోమళ్లీమళ్లీ కలిసి పనిచేయాలని ఉంది.

# మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ 'చక్రవ్యూహం'



సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి సావిత్రి నిర్మిస్తున్న చిత్రం చక్రవ్యూ హం.. ఈ చిత్రంలో ఎన్నో సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన విలక్షణ నటుడు అజయ్ ప్రధానపాత్రలోనటిస్తున్నారు.. ఈసినిమాకు చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్నారు.. తెలుగు సినిమా ఖ్యాతిని, తెలుగు సినిమా స్థాయిని పెంచిన స్వర్గీయ సూపర్‌స్టార్ కృష్ణ గారి చేతులమీదుగా గతంలో ఈసినిమా పోస్టర్‌ను లాంచ్ చేసినట్టు మేకర్స్ గుర్తుచేసుకున్నారు. ఈ పోస్టర్‌ను లాంచ్ చేసిన కృష్ణగారు ఈచిత్రం యూనిట్‌కు ఆశీస్సులు అందజేసినట్టు మేకర్స్ తెలిపారు.. ఈచిత్రం మర్డర్ మిస్టరీ క్రైమ్‌థ్రిల్లర్‌గా ఉంటుందని తెలుస్తోంది.. చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని శ్రీమతి సావిత్రి నిర్మాతగా, వెంకటేష్,అనూష సహ నిర్మాతలుగా వ్యహరిస్తున్నారు.భరత్ మంచిరాజు సంగీతం అందిస్తున్నారు..

# 8 ప్యాక్ బాడీకి సోషల్ మీడియా షేక్!



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ పరిచయం అక్కర్లేని పేరు.. తన ఫిజిక్‌తో, లుక్‌తోఅమ్మాయిల కంటిమీద నిద్ర లేకుండా చేశారాయన..50ఏళ్లకు చేరువకాబోతున్న ఈ సూపర్‌స్టార్ తాజాగా తన చిత్రం కోసం ఏకంగా 8 ప్యాక్స్‌బాడీని చూపించటంతో అభిమానులు ఫిదా అవుతున్నారు. యాక్షన్ చిత్రాలను ఇష్టపడే వారి కోసం అన్నట్టుగా తాజాగా సిద్ధార్ధ్ ఆనంద్ దర్శకత్వంలోఫైటర్ అనే మూవీ రూపొందు తోంది..ఇందులోదీపికా పడుకొనే హీరోయిన్‌గా నటిస్తున్నట్టు ఇప్పటికే ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే.. ఈమూవీలో హృతిక్ ఎలా కన్పించబోతున్నాడో ఈ ఫొటోలోని ఆయన 8ప్యాక్ బాడీ లుక్ చూస్తే అర్ధమైపోతుంది.. కాగా తన అభిమానులకు న్యూఇయర్‌కానుకగా ఈఫొటోను ఆయన పోస్ట్‌చేశారు. కాగా ఫైటర్ చిత్రంలో ఆయన బాడీ లాంగ్వేజ్ మరోస్థాయిలోఉంటుందని

# శ్రీసింహా 'భాగ్ సాలే' పాట



నేటితరం యువతను ఆకట్టుకునే సరికొత్త కథతోదర్శకుడు ప్రణీత్ సాయి నేతృత్వంలో యువ నటుడు శ్రీ సింహా హీరోగా రూపొందుతున్నచిత్రం భాగ్ సాలే.. ఫస్ట్‌లుక్ నుంచే ఈచిత్రం పై ఆసక్తి పెంచుతోంది సినిమా.. ఒక్కో లిరికల్ సాంగ్ రిలీజ్ చేస్తూ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుం టోంది.. ఈచిత్రం నుంచి తాజాగా ప్రేమకోసం.. అనే మాస్ నెంబర్‌ను విడుదల చేశారు.. సెన్సే షనల్ మ్యూజిక్ డైరెక్టర్ కాలభైరవ స్వర కల్పనలో కాసర్లశ్యామ్ సాహిత్యాన్ని అందించిన ఈ పాటను మంగ్లీ ఎనర్జిటిక్‌గా పాడింది.. నందినీ రాయ్ తన డ్యాన్సులతో పాటకుజోష్ తీసుకొచ్చింది.. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ సినిమా బ్యానర్లపై అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కళ్యాణ్ సింగనమల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. నేహాసోలంకి హీరోయిన్‌గా నటిసోత ంది.. జాన్ విజయ్, నందిని రాయ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఆద్యంతం థ్రిల్ చేసే ఈ కథలో రాజీవ్ కనకాల, వైవా హర్ష, సత్య, సుదర్శన్, వర్షిణి తదితరులు నటిస్తున్నారు. త్వరలో ఈచిత్రం రిలీజ్‌కు సిద్ధమవుతోంది.


# 'ఫలానా అబ్బాయి 'ఫలానా అమ్మాయి'

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్‌గుడ రొమాంటిక్ మూవీ 'ఫలానా అమ్మాయి' . శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్నారు. హిట్ పెయిర్ నాగశౌర్య, మాళవిక నాయర్ జోడీగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 2022లో ధమాకా, కార్తికేయ2 చిత్రాలతో భారీ హిట్స్ అందుకుంది... నటుడు నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస అవసరాల కలిసి గతంలో ఊహలు గుసగుసలాడే., జ్యోఅచ్యుతానంద అనే రెండు గుర్తుండిపోయే చిత్రాను అందించారు. ఈరెండూ వారిలోని ఉత్తమ ప్రతిభను బయటకు తీసుకొచ్చాయి... థియేటర్ల లో ఎంతగానో ఆకట్టుకున్న ఈచిత్రాలు బుల్లితెర, ఓటిటిలో ఇప్పటికీ ఆదరణ పొందుతున్నాయి.. ఇపుడు ఈ కొత్తచిత్రంతో హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ మూవీ



ఫస్ట్‌లుక్‌ను సోమవారం విడుదల చేశారు. నాగశౌర్య, మాళవిక నాయర్ ఇద్దరూ ఫార్మల్ వింటర్ వేర్ ధరించి , ప్రయాణంలో ఒకరిపై ఒకరు వాలిపోయి సంగీతం వింటూ కన్పించారు.. పోస్టర్‌లో అందమైన వస్త్రధారణతో, అంతకంటే అందంగా ఉన్న ఆ జంటను చూస్తుంటే ఈ ఫీల్ గుడ్‌ఫిల్మ్ ఎపుడు రిలీజ్ అవుతుందా అనే ఆసక్తి కలుగుతోంది.. ఈచిత్రం ఒక దశాబ్దం పాటు ఓ జంట మధ్య సాగే ప్రేమ ప్రయాణం , హెచ్చుతగ్గులతో కూడిన ఆ ప్రయాణం ఎంతో ఆసక్తికరంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం 18 సంవత్సరాల నుంచి 28 సంవత్సరాల వయసు వరకు సాగే వారి ప్రయాణంలోకి ప్రేక్షకులను తీసుకెళ్తుందన్నారు. ఇందులో ప్రేమసన్నివేశాలు చాలా సహజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉంటాయన్నారు. ఈచిత్రంలో ప్రేమను ఇంద్ర ధనుస్సు లాగా ఏడు విభిన్న రంగుల్లో ప్రదర్శించబోతున్నట్టు దర్శకుడు అవసరాల శ్రీనివాస్ తెలిపారు.. ఆయన సంభాషణలు ఈచిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి..కళ్యాణ్ మాలిక్ సంగీతం అందిస్తున్నారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'ప్రత్యర్థి' ఈనెల 6న విడుదల



తెలుగు సినీ ప్రేక్షకుల అభిరుచి మారుతోంది.. రొటీన్ మాస్ మసాలా చిత్రాల ను అంతంగా ఇష్టపడటం లేదు. కొత్త కథలను, ఎగ్జయిటింగ్ అన్పించే కథనంతో వచ్చే చిత్రాలను ఆదరిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యర్థి అంటూ ఓ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించబోతున్నారు.. రవి వర్మ, రోహిత్ బెహల్, అక్షత సోనవానె ప్రముఖ పాత్రల్లో నటించారు. యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ శంకర్ ముడావత్ దర్శకత్వం వహిస్తున్నారు.. గాలుపాలు డ్రీమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సంజయ్ సాహ నిర్మించారు. జవనరి 6న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈచిత్రానికి సంబంధించి ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సానా విడుదల చేసి యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. నగరంలో జరిగిన మిస్సింగ్ కేసును ఇన్వెస్టిగేట్ చేసే ఎస్ఐ చనిపోవటం, ఆ కేసును పరిష్కరించేందుకు పోలీసులు రంగంలోకి దిగటం వంటివిచూపించటం వల్ల మొదటల్లోనే కట్టిపడే సినట్టు అయింది ట్రైలర్.ట్విస్టులు ఉన్నాయని తెలుస్తోంది.. ట్రైలర్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది..

## పిహెచ్‌సి పనులు వేగంగా ప్రారంభించాలని జేసికి విన్నపం

**కొత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 1లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు త్వరితగతిన ప్రారంభించాలని బిట్1 సర్పంచ్ అదపాకల శంకరరావు సోమవారం జిల్లా కేంద్రంలోని స్పందనలో జేసీ నవీన్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ మేరకు మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావు జేసీతో మాట్లాడుతూ బిట్ 1 మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు వేగంగా ప్రారంభించాలని కోరారు. దీంతో పాటు పంచాయతీ పరిధిలోని కొన్ని రకాల సమస్యల గురించి రాతపూర్వకంగా ధరఖాస్తు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పనులు గురించి సర్పంచ్ ఇచ్చిన విన్నపం మేరకు జేసీ సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డికి కాల్ కనెక్ట్ చేసి విషయాన్ని తెలియజేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు తక్షణమే ప్రారంభించాలని సూచించినట్లు సర్పంచ్ శంకరరావు తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీకి చెందిన కొంత మంది గ్రామస్తులు కూడా ఉన్నారు.

## వైఎస్సార్ పెరటి కోళ్ళు పంపిణీ



**మందస, జనవరి 2 ప్రభాతవార్త**

మండలంలో వైఎస్సార్ క్రాంతిపథం వారు ఏర్పాటుచేసిన వైఎస్సార్ పెరటికోళ్ళ 53 యూనిట్లు, ఒక్క యూనిట్ 3950 రూపాయలు చొప్పున రూ.2,09,350లు ఖరీదు చేసే కోళ్ళ పంపిణీ, ఎంపిపి డొక్కరి దానయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికు జెడ్పీటిసి సవర చంద్రమ్మ, ఎంపిడిఓ వాయలపల్లి తిరుమలరావు, పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, వైస్ ఎంపిపిలు సీర ప్రసాద్, కొర్నాన ఆదినారాయణ, ఎపిఎం ప్రసాద్, వైకెపి మహిళా అధ్యక్షురాలు సవర కాంతమ్మ, ఎస్.బాలకృష్ణ, పులారి తవిటయ్య లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

**సోంపేట, జనవరి 2 ప్రభాతవార్త**



సోంపేట మండలం మామిడిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ట్యాబ్స్ ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే పేద విద్యార్థులకు ఉన్నత విద్య భారం కాకూడదని ఉద్దేశ్యంతో ప్రతి ఒక్క విద్యార్థికి ఉన్నత విద్య ఇవ్వాలనే లక్ష్యంతో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసుతో పాటు ఎంపిటిసి దున్న మాధవరావు, సర్పంచ్ పాతిన శేషగిరి, మత్స్యకార డైరెక్టర్ మద్దు రాజారావు, ఉపసర్పంచ్ దున్న దుర్యోధన, ప్రధానోపాధ్యాయులు రోణంకి అనంతరావు, విద్యాకమిటీ చైర్మన్ ఆనందరావు, నాని, అధ్యాపక సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫావేసియాను సొంతం చేసుకున్న టఫే

**అరసవిల్లి, జనవరి 2 ప్రభాతవార్త**

అంతర్జాతీయ ట్రాక్టర్ సంస్థ టఫే-(ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్, మోటిక్-కియూ, మోటిక్-హ్యూందాయ్, ఫోక్స్ వేగన్, ఎస్‌సిఏ టాటా సహా సుప్రసిద్ధ ఆటోమోటివ్ సంస్థలకు సేవలందించే ఫోర్జియా యొక్క భారతీయ ఇంటీరియర్ బిజినెస్ ఫావేసియాను సొంతం చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా మహారాష్ట్రలోని చకన్, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ తమిళనాడులో ఉన్న ఫావేసియా యొక్క కార్యకలాపాలు సైతం టఫే వశం అవుతాయని టఫే చైర్మన్ మల్లికా శ్రీనివాసన్ చెప్పారు. చకన్ అనంతపూర్‌లు సంబంధించిన లావాదేవీలు పూర్తి కాగా, తమిళనాడు కార్యకలాపాలకు సంబంధించిన అంశాలు త్వరలోనే ముగుస్తాయని అంచనా వేసామన్నారు. టఫె యొక్క ప్లాస్టిక్ వ్యాపారంలు ఫావేసియా యొక్క ఇంటీరియర్ సిస్టమ్స్ బిజినెస్‌తో మిళితం చేయడం వల్ల వినియోగదారులందరికీ ఈ ఇరు సంస్థల ప్రయోజనాలు కలుగుతాయన్నారు. టఫే యొక్క ప్రస్తుత వినియోగదారులలో టయోటా, టివిఎస్ మోటార్, హ్యూందాయ్, కియా, రెనాల్ట్ నిస్సాన్ మరియు జీఈ మెడికల్ సిస్టమ్స్ ఉన్నాయని చెప్పారు.

## గోవింద నామస్మరణలతో వైకుంఠ ఏకాదశి పూజలు

**మెళియాపుట్టి, జనవరి 2 ప్రభాతవార్త**



మెళియాపుట్టి మండల కేంద్రంలోని రాధాకాంత ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. మార్గశిర మాసం శుక్లపక్షంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి అని అంటారు. సమస్త కోర్కెలు తీర్చి పాపాలను హరించి మోక్షాన్ని ప్రసాదించే రోజు కావడంతో దీన్ని మోక్షద ఏకాదశి అని కూడా పిలుస్తారని ఆలయ అర్చకులు గోపీనాద్ రథో తెలిపారు. మహావిష్ణువు గరుడ వాహనుడై మూడు కోట్ల మంది దేవతలతో కలిసి భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనమిస్తారు గనుక ముక్కోటి ఏకాదశి అంటారని పురాణాలు చెబుతున్నాయన్నారు. మండలంలోని పలు దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. పుణ్యక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. గోవిందనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తెల్లవారుజామునుండే భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. అందులో భాగంగానే స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా పూజల్ని నిర్వహించి, గీతాపఠనం, విష్ణుసహస్రనామాలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తర ద్వారంలో స్వామివారి దర్శనం చేసుకుని పులకించారు. పూజలలో పలువురు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



## రంగస్థల కళాకారుడు మృతి

**బూర్జ, జనవరి 2 ప్రభాతవార్త**

మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన అదపా అప్పలనాయుడు (80) అనే రంగస్థల కళాకారుడు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన జానపద, పౌరాణిక రంగస్థలంలో మాయల ఫకీరు, విశ్వామిత్ర, కాల కౌశిక, వీరబాహు వంటి అనేక పాత్రలను పోషించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. ఆయన మరణంతో పలువురు వారికుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

## విద్యా విధానంలో పెనుమార్పులు : ఎంపీపీ దీప




**బూర్జ, జనవరి 2 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యారంగంలో పెనుమార్పులు తీసుకు వచ్చారని ఎంపిపి కర్నేన దీప అన్నారు. సోమవారం కొల్లివలస డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలు 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు చదువు నేర్పిస్తే తల్లిదండ్రులు పిల్లలకు సంస్కారం నేర్పించాలన్నారు. ఈ ట్యాబ్‌లను వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా తయారు చేయాలన్నారు. జెడ్పీటిసి సభ్యులు బెజ్జిపురం రామారావు మాట్లాడుతూ విద్య పేదరికానికి అడ్డు రాకూడదనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు జగనన్న ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలను కల్పించి అనేక పథకాలను అందించి కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మార్చారన్నారు. వైస్ ఎంపిపి బుడుమూరు సూర్యారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నూక రామకృష్ణ, సర్పంచులు జీవి వేణు, భూరి శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి



**హిరమండలం, జనవరి 2 ప్రభాతవార్త**

మండలంలో వైష్ణవ ఆలయాలు ముక్కోటి శోభను సంతరించుకున్నాయి. స్వామి వారిని ఉత్తర ముఖద్వారం నుంచి భక్తులు దర్శించుకున్నారు. స్థానిక రమా సత్యన్నారాయణ స్వామి ఆలయంలో తెల్లవారుజామున స్వామివారికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం గరుడ వాహనంపై స్వామి వారు స్టేట్‌బ్యాంకు నుంచి బస్టాండ్ వరకు విహరించారు. మేళతాళాలు నడుమ మహిళలు కోలాటాలు ఆడుతూ గోవింద నామస్మరణతో అంగరంగ వైభవంగా ఈ ఊరేగింపు జరిగింది. అలాగే సుభలయి శ్రీ వెంకటేశ్వరస్వామి, బ్యారేజీ సెంటర్ వద్ద కోదండరామాలయం, పాతబస్టాండ్ వద్ద శ్రీ జగన్నాధస్వామి ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగాయి.

## చౌక్కారవానిపేటలో ఘనంగా ముక్కోటి ఏకాదశి

**సంతబొమ్మాళి, జనవరి 2 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం, మరవాడ పంచాయతీ చౌక్కారవానిపేట రుక్మిణి సత్యభామ రాధా సమేత వేణుగోపాలస్వామి ఆలయం ప్రాంగణంలో సోమవారం గాయత్రీ యజ్ఞంతో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఘనంగా జరిగింది. ముక్కోటి ఏకాదశి కార్యక్రమంలో భాగంగా ఎంపిటిసి సూరాడ రాజారావు, సర్పంచ్ ్రతినిధి దాసురాజులు మెడికల్ క్యాంపు ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు చొక్కర గణపతిస్వామి ఆధ్వర్యంలో జరిగిన సత్సంగ సమావేశంలో రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు రావు మాట్లాడుతూ ధర్మాన్ని రక్షించుకోవడం కోసం మహా విష్ణువు 33 కోట్ల దేవతలతో భూలోకి దిగి వచ్చాయని శాస్త్రం చెబుతుందని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, భగవద్గీత గోవిందనామాలు, అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తేజారావు, ధనరాజు వెంకటరమణారెడ్డి, సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్, చత్రపతి శివాజీ, ఢిల్లేశ్వరరావు, విలక్షణానందస్వామి పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

**సారవకోట, జనవరి 2 ప్రభాతవార్త**

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని జరిపారు. ఈ సందర్భంగా విష్ణు ఆలయాలకు ఉత్తర ద్వారం ప్రవేశంతో స్వామి వారిని దర్శనం చేసుకుని పూజలు చేశారు. సారవకోట శివరాం పాత్రుని కోనేరు గట్టుపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం చీడిపూడి కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, తొగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం, వడ్డివలస త్రినాధస్వామి వారి ఆలయం, చిన్న కిట్టాలపాడు త్రినాధస్వామి ఆలయం, కూర్మనాధపురం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే భక్తులు విష్ణు ఆలయాలకు వెళ్లి బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పూజలు జరుపుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులచే పూజలు జరిపించారు.

## అభివృద్ధి పనులపై గ్రామసభ

**సంతబొమ్మాళి, జనవరి 2 ప్రభాతవార్త**



మండలంలోని చిన్న తుంగాం పంచాయతీ అభివృద్ధి పనుల కోసం సోమవారం గ్రామ సభ జరిగింది. పంచాయతీ సర్పంచ్ శిమ్మ గోవిందరావు ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది, గ్రామపెద్దలు రచ్చబండ వద్ద సమావేవమై పంచాయతీలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై సిబ్బంది వివరించారు. అలాగే సంక్షేమ పథకాలు అమలు తదితర విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, విజయకుమార్‌వర్మ, కెసిఎస్ శ్రీనివాస్, గ్రామపెద్దలు జగ్గారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి శత్రుచర్లను మర్యాదపూర్వకంగా కలిసిన 'సిరిపురం'

**కొత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త**

పాతపట్నం నియోజకవర్గం నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు సోమవారం మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు శత్రుచర్ల విజయరామరాజును కురుపాం మండలం చినమేరంగి గ్రామంలోని శుత్రచర్ల నివాసంలో ఆయనను తన అనుచరులతో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శత్రుచర్ల ఆరోగ్య క్షేమాల గురించి సిరిపురం అడిగి తెలుసుకున్నారు. శత్రుచర్లను కలిసిన వారిలో సిరిపురం తేజేశ్వరరావు వెంట పడాల షన్ముఖరావు, లింగాల కృష్ణారావు, పడాల తిరుపతిరావు, పైల భాస్కరరావు, కాసిన భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార ఉత్పత్తుల తయారీకి అధిక ప్రాధాన్యం

**ఆమదాలవలస, జనవరి 2 ప్రభాతవార్త**



మహిళా స్వయంశక్తి సంఘాలలో తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకుని జీవనోపాధులను మెరుగుపర్చుకుంటున్న ఫుడ్ ప్రాసెసింగ్ (ఆహార ఉత్పత్తుల తయారీ) యూనిట్‌లను చేస్తున్న వారికి సీడ్ క్యాపిటల్ కింద 40వేలు రుణం మంజూరు చేయబడినట్లు వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో గల అవకాశాల గురించి ట్రైనర్ మోహన్‌కుమార్ వివరించారు. ఇప్పటికే స్థాపించి ఉన్న యూనిట్లను అప్‌గ్రేడ్ చేయడానికి లేదా కొత్త ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ని స్థాపించడానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాల గురించి రాయితీల గురించి వివరించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ చేయడానికి గల అవకాశాలను సూచించారు. మీరు చేస్తున్న ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన పెట్టుబడి సహాయం కింద గ్రామ సంఘాల ద్వారా శ్రీనిధి మరియు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. జనవరి 3 నుంచి 9 వ తేదీ వరకు మీరు తయారు చేస్తున్న డ్వాక్రా ఉత్పత్తుల ఎగ్జిబిషన్ కం సేల్ శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నట్లు ఎపిఎం తెలిపారు. ఈ శిక్షణా కార్య క్రమంలో బూర్జ ఎపిఎం రాము, లక్ష్మీనరసింపేట ఎపిఎం రవిరాజుతో సహా మండల మహిళాసమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి, కోశాధికారి, రేణుక, కార్యదర్శి వేణమ్మ, అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లుతో పాటు లబ్ధిదారులు హాజరయ్యారు.

## మంత్రి ధర్మానకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన 'సిరిపురం'

**కొత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త**



ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గం నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆదివారం సాయంత్రం రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును మంత్రి క్యాంపు కార్యాలయంలో తన అనుచరులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి ధర్మానను కలిసిన వారిలో సిరిపురం తేజేశ్వరరావు వెంట పడాల షన్ముఖరావు కూడా ఉన్నారు.

## పెంచిన పింఛన్లను అందజేసిన కొత్తూరు వైస్ ఎంపిపి 'లోతుగెడ్డ'



**కొత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త**

వైఎస్సార్ పెన్షన్ కానుకలో భాగంగా కొత్తయేడాది నుంచి రూ.2750 గా పెంచిన పింఛన్లను కొత్తూరు వైస్ ఎంపిపి పాతపట్నం నియోజకవర్గ నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు పంపిణీ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తూరులో ఆయన చేతుల మీదుగా పలువురకి పెంచిన పింఛన్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పెన్షన్ కానుక ఎంతో మంది వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు భరోసాగా నిలిచిందన్నారు. గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జగన్మోహన్‌రెడ్డి పింఛన్లు పెంచారన్న సంగతిని గుర్తు చేశారు. కార్యక్రమంలో చల్ల ధర్మారావు, టోంపల గోపి, రామ్మోహన్, ఇసై ప్రశాంత్‌కుమార్, శేపాన విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకూర్మం క్షేత్ర సమీపంలో చండీ హోమం

**గారజనవరి 2 ప్రభాతవార్త**



మండలంలో గల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీకూర్మం క్షేత్రం సమీపంలో శ్రీవిద్యోపాసకులు ఆరవెల్లి భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో 18 మంది రుత్వికులుతో కలిసి ఇప్పిలి శ్రీనివాసశర్మ లోకకళ్యాణార్థం విశ్వశాంతి చేకూరాలని వైకుంఠ ఏకాదశి సందర్భంగా చండీహోమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా లోకకళ్యాణార్థం విశ్వశాంతి చేకూరాలని చండీ హోమం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మంగళవారం మహాపూర్ణాహుతి కార్యక్రమంతో ఈ చండీ హోమం పూర్తి అవుతుందని తెలిపారు. వందల సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




శ్రీకాకుళం వార్త 25 Glorious years


## శారదనగర్‌లో రోడ్డుకు శంకుస్థాపన



**పలాస, జనవరి 2 ప్రభాతవార్త**

21 వార్డు శారదనగర్‌లో రోడ్డుకు శంకుస్థాపన చేయడమైనది. గత 15 సంవత్సరాలుగా ఆ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 14లక్షల రూపాయలతో ఈ రోడ్డు శంకుస్థాపన చేయడం జరుగుతుంది. అక్కడ రోడ్డు లేకపోవడం వల్ల పడే బాధల్ని చూసి 21 వార్డు కౌన్సిలర్‌గా గుర్తించి అక్కడ రోడ్డుకి శంకుస్థాపన చేయడం జరుగుతుంది. రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రోద్బలంతో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మరియు పలాస నియోజకవర్గం డెవలప్‌మెంట్ విషయంలో ఎప్పుడూ ముందుంటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, 21వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్‌రెడ్డి మరియు వార్డు కౌన్సిలర్లు అంబటి ఆనంద్, సనపల సింహాచలం, జంగమ రవి, వార్డు ప్రజలు దున్న రమేష్‌బాబు, స్వామి మేస్త్రి, జలుమూరు వెంకటరమణ, తంగుడు రమేష్, బోయిన రాజేష్, కామేశ్వరరావు, వివేకానంద ఆశ్రమం సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కాపు గోదాయవలస గ్రామసభలో సమస్యలపై చర్చ

**సంతబొమ్మాళి, జనవరి 2 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం, కాపుగోదాయవలస గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్పంచ్ లక్ష్మి జనార్ధన్ అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పారావు, వైస్ ఎంపిపి ప్రతినిధి నక్క భీమారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో గ్రామ సమస్యలు చర్చించి డ్రైనేజ్, సీసీ రోడ్డు సమస్యలను గుర్తించి ఎంపిపి దృష్టికి తెచ్చారు. కొత్తగా మంజూరైన పింఛను లబ్ధిదారుల పేర్లు చదివి సభలో వినిపించారు. పెరిగిన పింఛన్లను ఈ సందర్భంగా ఎంపిపి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ గ్రామసభలో సచివాలయ కార్యదర్శి కె.బి.శ్రీను, రామదాసు, చిన్నతుంగం సచివాలయం కార్యదర్శి దుంపల శ్రీను, తాళ్ల వలస కార్యదర్శి జి.విజయ్‌కుమార్, సర్పంచ్ ప్రతినిధి అంగ జనార్ధన, వైసిపి కన్వీనర్ అంగ మల్లేసు, ఉపసర్పంచ్ ప్రతినిధి వాడ్రేపు దుర్గారావు, ఎంపిటిసి ప్రతినిధి వాడ్రేపు సింహాచలం, మాజీ సర్పంచ్ దున్న చంద్రయ్య, చిన్న తుంగాం వెల్ఫేర్ అసిస్టెంట్ కె.రేణుక, మోడీ భాస్కరరావు, మాలగాం సర్పంచ్, సూరాడ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పత్రాలు పంపిణీ



**కవిటి, జనవరి 2 ప్రభాతవార్త**

కవిటిపంచాయతీలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఉపాధిహామీ పత్రాలను పంపిణీ చేశారు. సిహెచ్‌వైజి.పుట్టుగ, మరియు బివైజిపుట్టుగ గ్రామాల్లో సుమారు వంద మందికి పత్రాలను అందజేసి ఉపాధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శంకర్ ప్రధాన్, దుర్యోధన, బెన్ను, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు

**ఇచ్ఛాపురం, జనవరి 2 ప్రభాతవార్త**

ధనుర్మాసం వైకుంఠ ఏకాదశి పూజలు వైభవంగా జరిగాయి. గిలాయివీధి వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఉత్తరద్వారదర్శనం కల్పించారు. వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తరద్వారం గుండా దర్శనం చేసుకుంటే పుణ్యం ప్రాప్తిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే దీన్ని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారు. వేకువజాము నుంచే పూజలు, అభిషేకాలు, అనంతరం తిరువీధి జరిగింది. బొడ్డఖాళి శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం దీపారాధన కార్యక్రమం జరిగింది. ఆనందేశ్వరి కళాకారులచే భజన కార్యక్రమం నిర్వహించారు. కోదండ రామస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా శ్రీరాముని దర్శనం కల్పించారు. జగన్నాధస్వామి ఆలయంలో ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి.

## పింఛన్ల పెంపుతో పేదవారి కళ్లల్లో ఆనందం

**ఇచ్ఛాపురం, జనవరి 2 ప్రభాతవార్త**




వైఎస్సార్ పెన్షన్ కానుక పింఛన్లు పెంచడం ద్వారా పేదవారి కళ్లల్లో ఆనందం కలిగిందని మున్సిపల్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. 12, 13 బెల్లుపడ వార్డుల్లో కొత్తగా మంజూరైన 11 పింఛన్లు 3వ వార్డు ఏఎస్‌పేటలో కొత్తగా మంజూరైన నాలుగు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్ పత్రి తవిటయ్య, కోఆప్షన్ సభ్యులు సాలిన ఢిల్లీ, కౌన్సిలర్ ప్రతినిధి బుడ్డెపు త్రినాథ్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. 21వ వార్డులో కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు.

## బూర్జపాడులో 5 నుంచి క్రికెట్ పోటీలు

**ఇచ్ఛాపురం, జనవరి 2 ప్రభాతవార్త**

మండలం బూర్జపాడు గ్రామంలో ఈ నెల 5 నుంచి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాధాకృష్ణ యువజన సంఘం తెలిపింది. జిల్లాస్థాయిలో టెన్నీస్‌బాల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని ఆసక్తి ఉన్నవారు 8790974089 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## 21వ వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**ఇచ్ఛాపురం, జనవరి 2 ప్రభాతవార్త**

మున్సిపల్ పరిధి 21 వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సీతాకాలం దోమల బెడద అధికంగా ఉండడంతో వార్డుల్లో గల కాలువల్లో రసాయనాలను పిచికారి చేశారు. శానిటేషన్ కార్యదర్శి బొడ్డేపల్లి ప్రియాంక పాల్గొన్నారు.

## కొళిగాంలో ట్యాబ్‌లు పంపిణీ

**ఇచ్ఛాపురం, జనవరి 2 ప్రభాతవార్త**

మండలం కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంపిపి బోర పుష్ప వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శేషగిరిరావు, నరేంద్రనాద్‌పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-1-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

### సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: మెస్సర్స్ ఎస్ఆర్ ఎంటర్‌ప్రైజెస్ పార్టనర్లు: శ్రీ వారణాసి నవీన్ కుమార్, శ్రీ ఉమామహేశ్వరరావు బూర్లె మరియు శ్రీమతి వారణాసి కృష్ణ వేణి** అకౌంట్ నెం. 4631008700000393 (తేది. 25.08.2022న నిరర్ధక ఖాతాగా పరిగణించబడింది) వారిని నోటీసులో ఉదహరించబడిన తేది. 31.08.2022 నాటికి చెల్లించవలసిన బకాయి **మొత్తం రూ. 25,47,769.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షల నలభై ఏడు వేల ఏడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** (ప్రిన్సిపల్+వడ్డీ) + తేది. 01.09.2022 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది / నోటీసు అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **05.09.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **29-12-2022 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి తేది. 31.08.2022 నాటికి చెల్లించవలసిన బకాయి **మొత్తం రూ. 25,47,769.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షల నలభై ఏడు వేల ఏడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** + తేది. 01.09.2022 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**తనఖాపెట్టిన ఆస్తి వివరములు:**

శ్రీకాకుళం జిల్లా, మండల వీధి, టౌన్ సర్వే నెం. 98, అసెస్‌మెంట్ నెం. 1085008915, డోర్ నెం. 11-1-11, శ్రీమతి వారణాసి కృష్ణవేణి పేరున గల **మొత్తం 74.66 చ॥గ॥ స్థలం మరియు అందులోని ప్రతి అంతస్తు 573 చ॥అ॥ ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ మరియు 1వ అంతస్తు కలిగిన ఆర్‌సిసి రూఫ్ టెర్రాస్ట్ బిల్డింగ్ యావత్తు ఆస్తి. ఆస్తికి హద్దులు:** తూర్పు: ఎస్. సరస్వతమ్మ యొక్క టెర్రాస్డ్ ఇల్లు, దక్షిణం: మండలవీధి మున్సిపల్ రోడ్డు, పడమర: బచ్చు రమణ మూర్తి టైల్డ్ ఇల్లు, ఉత్తరం: డి. వెంకటేశ్వర్లు టెర్రాస్డ్ ఇల్లు.

**తేది: 29-12-2022**
**ప్రదేశం: విశాఖపట్నం**

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

# నేటినుంచి భారత్ శ్రీలంక సిరీస్ షురూ




## వాంఖడే వేదికగా తొలి టి20 మ్యాచ్

**ముంబయి:** స్వదేశంలో శ్రీలంకతోజరిగే టి20 సిరీస్‌తో టీమిండియా కొత్త ఏడాదిలో బిజీ అవుతోంది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా మంగళవారం వాంఖడే వేదికగా తొలిమ్యాచ్ ప్రారంభం అవుతోంది. శ్రీలంకతో ఈ మ్యాచ్‌తోనే అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతోంది. సీనియర్ ఆటగాళ్లు రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్; విరాట్‌కోహ్లీ ఈసిరీస్‌కు దూరంగా ఉండగా హార్థిక్ పాండ్యా సారథ్యంలో యువజట్టు ఈమ్యాచ్‌బరిలోకి దిగనుంది. టి20 ప్రపంచకప్ 2024కోసం ఈ సిరీస్‌తోనే సన్నాహకాలు మొదలుపెట్టింది. సీనియర్ల గైర్హాజరీలో యువ ఆటగాళ్లకు ఛాన్స్‌లు వస్తున్నాయి.

పర్యటనలో శ్రీలంక భారత్‌తోమొత్తం మూడు టి20లు, మూడు వన్డేలు ఆడుతుంది. వన్డేసిరీస్‌తో రోహిత్,కోహ్లీ, కెఎల్‌రాహుల్‌లు రీఎంట్రీ ఇస్తారు. మూడు టి20ల సిరీస్ మంగళవారంనుంచి ఏడో తేదీవరకూ జరుగుతాయి. పూణెవేదికగా గురువారం ఒకటి, శనివారం రాజ్‌కోట్‌లో మూడోటి20 జరుగుతుంది. రాత్రి ఏడు గంటలకే ప్రారంభం అవుతాయి. ఆ తర్వాత జనవరి 10నుంచి 15 వరకూ మూడు వన్డేలసిరీస్ ఉంటుంది. పదిన గువాహతి, 12నకోల్‌కత్తా ఈడెన్‌గార్డెన్స్, తిరువనంతపురంలో 15న మూడో వన్డేలు జరుగతాయి. వన్డేలు మధ్యాహ్నం 1.30గంటలకే ప్రారంభం అవుతాయి. భారత్‌జట్టులో టి20కి కెప్టెన్‌గా హార్థిక్ పాండ్యా, సూర్యకుమార్‌యాదవ్ వైస్‌గా ఉంటారు. ఇషాన్ కిషన్, రుతురాజ్ గైక్వాడ్, గిల్, దీపక్‌హుడా, రాహుల్‌త్రిపాఠి, సంజుశాంసన్, వాషింగ్టన్‌సుందర్, యుజువేంద్ర చాహల్, లక్షర్‌పటేల్, అర్షదీప్‌సింగ్, హర్షల్‌పటేల్, ఉమ్రాన్‌మాలిక్, శివమ్‌మావి, ముకేష్‌కుమార్‌లుంటారు.

వన్డేటీమ్‌లో రోహిత్‌శర్మ హార్థిక్ పాండ్యా, శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్, రాహుల్ ఇషాన్‌కిషన్, సుందర్, చాహల్, కుల్దీప్ అక్షర్‌షమీ, సిరాజ్, ఉమ్రాన్, అర్షదీప్‌సింగ్‌లుంటారు. ఇక శ్రీంక జట్టులో కెప్టెన్‌గా దసున్‌షనక, పాతుమ్‌నిసాంక, అవిష్కఫెర్నాండో, సదీర సమరవిక్రమ, కుశాల్‌మెండిస్, చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వా, వనిందు హసరంగా, ఆషేన్ బండార, మహీశ్‌తీక్షణ, జెఫ్రీ వాండర్సే, చమికా కరుణరతేన, దిల్షాన్ మధుశంక, కసున్ రజిత, సువనీదు ఫెర్నాండో, దునిత్ వెల్లలగే, ప్రమోద్ మధుషన్, లాహిరుకుమార, నువాన్ తుషారలు ఉంటారు. వీరిలో కొందరు టి20లకు మరికొందరు వన్డేలకు ప్రాతినిధ్యం వహిస్తారు.




## వన్డే వరల్డ్‌కప్‌కోసం 20మందితో జాబితా

### ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభించిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** గతసిరీస్‌లలో ఆటగాళ్ల ఎంపికలో చోటుచేసుకున్న తప్పిదాలు, లోపాలు పునరావృతం కాకుండా ఈసారి రోజర్‌బిన్నీ నేతృత్వంలోని బిసిసిఐ ఖచ్చితమైన విధానాలను అవలంభిస్తోంది ఈ ఏడాది చివరిలోజరిగే వన్డే వరల్డ్ కప్‌కోసం ఇపుడే ఒక జట్టును ఎంపికచేసింది. మొత్తం 20 మంది ప్రాబబుల్స్‌ను ఎంపికచేసి వారిని వన్డే వరల్డ్‌కప్‌నాటికి సిద్ధంగా ఉంచాలనినిర్ణయించింది. ప్రపంచకప్ కోసం ప్రకటించే జట్టు వీరినుంచే ఉంటుందని దాదాపుగా నిర్ధారించింది. వీరికోసం ఐపిఎల్ ఫ్రాంచాయిజీలతో కూడా మాట్లాడి సదరు ఆటగాళ్లవర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పరంగా కలుగచేసుకోవాలని నిర్ణయించింది. ఇక బిసిసిఐ ఎంపికచేసిన ఆ 20 మందిగురించే ఇపుడు చర్చ జరుగుతోంది. కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్ హార్థిక్‌పాండ్యా ఈజట్టులో ఖరారయ్యారు. ఆలాగే ఓపెనర్లుగా ఇషాన్‌కిషన్, బ్యాటకప్‌గా శుభమన్‌గిల్ లేదా శిఖర్‌ధావన్‌ను తీసుకున్నట్లు చెపుతున్నారు. విరాట్‌కోహ్లీతోపాటు మిడిలార్డర్‌కోసం కెఎల్‌రాహుల్, సూర్యకుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్, సంజూశాంసన్, రిషబ్ పంత్ లున్నారు. ఆల్‌రౌండర్లకోటాలో రవీంద్రజడేజా, వాషింగ్టన్‌సుందర్‌లు ఎంపికయ్యారు. పేస్‌బౌలింగ్ యూనిట్‌లో జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, భువనేశ్వర్‌కుమార్, అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్‌పై ఫోకస్‌పెట్టారు. స్పిన్నర్లుగా కుల్దీప్‌యాదవ్, యుజ్వేంద్రచాహల్‌ను తీసుకున్నట్లు సమాచారం. వీరిని వన్డే వరల్డ్‌కోసం సిద్ధంచేయాలని, చివరిలో ఆటతీరును బట్టి జట్టునుప్రకటిస్తారని చెపుతున్నారు.

# టీమిండియా హెడ్‌కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్!



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి క్రికెట్ రంగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్‌స్థానంలో కొత్త కోచ్‌ను ఎంపికచేయనున్నది. చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మను కూడా తప్పించనున్నది. 2022లో చేదు అనుభవాల నేపథ్యంలో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. ద్రవిడ్‌స్థానంలో వివిఎస్ లక్ష్మణ్‌ను హెడ్‌కోచ్‌గా నియ మించే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబరులో వన్డేప్రపంచకప్ తర్వాత రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్టు ముగుస్తుంది. ద్రవిడ్ పదవీకాలాన్ని పొడిగించకూడ దని బిసిసిఐ భావిస్తే ఆయన స్థానంలో మాజీక్రికెటర్, ప్రస్తుత ఎన్‌సిఎ డైరెక్టర్ వివిఎస్ లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరిస్తారనిఅంచనా. గతంలో కూడా ద్రావిడ్ ఎన్‌సిఎ డైరెక్టర్‌గా ఉంటూనే హెడ్‌కోచ్‌గా వచ్చారు. అదేక్ర మంలో ఇపుడు లక్ష్మణ్‌పేరు పరిశీలనకు వచ్చినట్లు చెపుతున్నారు. ఒకటవ తేదీ జరిగిన సమీక్షకు హెడ్‌కోచ్ ద్రవిడ్, చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మలను పిలవలేదు. 2023 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని భారత క్రికెట్‌కు సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను ఈసమావేశంలో చర్చించారు. ద్రావిడ్ లేనిసమయంలో లక్ష్మణ్ ఇప్ప టికే టీమ్ ఇండియాతో పలుకోచింగ్ అసైన్‌మెంట్లు నిర్వహించారు. ఆసియాకప్ 2022 సమయంలో ద్రవిడ్‌కు కొవిడ్ పాజిటివ్‌గా రావడంతో వివిఎస్ లక్ష్మణ్ కోచ్ బాద్యతలునిర్వహించారు. ద్రావిడ్‌కోలుకుని జట్టుతో కలవడంతో తర్వాత తిరిగి ఇండియాకు వచ్చేసారు. జింబాబ్వేతోజరిగిన మూడు వన్డేలసిరీస్‌కు పూర్తిస్థాయికోచ్‌గా పనిచేసారు. ఐర్లాండ్‌లోని రెండుమ్యాచ్‌ల టి20 సిరీస్‌లో లక్ష్మణ్ తొలిసారిగా టీమిండియా కోచ్‌గా పనిచేసారు. తర్వాత ఇంగ్లండ్‌తోజరిగిన తొలి టి20కి కూడా ఇన్‌ఛార్జికోచ్‌గా వ్యవహరించారు.

# పంత్‌కు రెస్ట్ ముఖ్యం

## ప్లీజ్ అర్థంచేసుకోండి.. ఫ్యామిలీ విజ్ఞప్తి




**డెహ్రాడూన్:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన భారత క్రికెటర్ రిషబ్‌పంత్ మాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నసంగతి తెలిసిందే. పంత్‌ను పరామర్శించేందుకుభారీ సంఖ్యలో ఆసుపత్రికి సందర్శకులు వస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, అధికారులు, సినీయాక్టర్లు ఇలా ఒకరితర్వాత మరొకరు ఆసుపత్రికి వస్తున్నారు. సందర్శకుల సమయానికి మించి వస్తున్నారని, దీనివలన పంత్‌కు విశ్రాంతి ఉండటంలేదని కుటుంబసభ్యులు వాపోతున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకూ తిరిగి సాయంత్రం నాలుగునుంచి ఐదు గంటలవరకూ ఆసుపత్రి విజిటింగ్ అవర్స్‌లోనే రావాలని ఒక్కొక్కరుమాత్రమే పేషెంట్‌ను కలవాలని రిషబ్‌పంత్ హైప్రొఫైల్ వ్యక్తి కావడంతో మరిన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని, ప్రస్తుతం పంత్‌కు విశ్రాంతి అవసరమని అందుకు అందరూ సహకరించాలని కుటుంబసభ్యులు విజ్ఞప్తిచేసారు. ఇప్పటికే నటులు అనుపమ్‌ఖర్, అనిల్‌కపూర్, క్రికెటర్ నితీష్‌రాణా, ఖాన్పూర్ ఎమ్మెల్యే ఉమేష్‌ఖుమార్, స్థానిక అధికారులు ఐసియువార్డులో ఉన్న పంత్‌ను కలిసారు. ఢిల్లీడిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ శామ్‌శర్మ అధ్వర్యంలోని టీమ్ పంత్‌ఖను కలిసిందిజ. ఆదివారం రాత్రే పంత్‌నైసియునుంచి ప్రైవేటువార్డు తరలించినట్లు ఆసుపత్రి ప్రకటించింది.

# అక్తర్ రికార్డు బ్రేక్‌చేస్తా!

## కశ్మీర్ ఎక్స్‌ప్రెస్ పేసర్ ఉమ్రాన్ మాలిక్



**ముంబయి:** రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్‌పేరిట ఉన్న రికార్డును బ్రేక్‌చేస్తానని టీమిండియా యువపేసర్ ఉమ్రాన్‌మాలిక్ అన్నాడు. అత్యంత వేగంతో బంతిని విసిరి అక్తర్‌ను అధిగమిస్తానని ఈ కశ్మీర్‌ఎక్స్‌ప్రెస్ ధీమాగా ఉన్నాడు. వ్యక్తిగత రికార్డులకంటే జట్టుప్రయోజనాలే తనకు మరింత ముఖ్యమని చెప్పాడు. శ్రీలంకతో స్వదేశంలో సిరీస్‌ల నేపథ్యంలో ఉమ్రాన్‌మాలిక్ టి20, వన్డేజట్లకు ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో మాట్లాడిన 23 ఏళ్ల ఫాస్ట్ బైలర్‌కు అక్తర్ రికార్డుగురించి ఎదురయిన ప్రశ్నలపై స్పందించాడు. నాప్రదర్శన అంతా బాగుంటే షోయబ్ అక్తర్‌పేరిట ఉన్న రికార్డు బద్దలు కొడతాను. అయితే రికార్డుగురించి ఆలోచించడంలేదు. జట్టుప్రయోజనాలే నాకు మొదటి ప్రాధాన్యం. దేశం కోసం ఆడటమే. నిజానికి మ్యాచ్ జరుగుతున్న సమయంలో మనమెంతవేగంగా బంతిని విసిరామన్న సంగతి కూడా తెలియదన్నాడు. మ్యాచ్ తర్వాతనే ఈ విషయాలు తెలుస్తాయని సరైన ఏరియాలో బంతి పడుతుందాలేదా అంచనావేసి విసరడం మీదనే నాధ్యాస అంతా ఉంటుందని ఉమ్రాన్ చెప్పాడు. అత్యంత వేగంగా బంతిని విసిరిన రికార్డు పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్‌పేరిట ఉంది. 2003 ప్రపంచకప్ టోర్నీల్లో ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఆతడు గంటకు 161.3 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసాడు. ఇక ఉమ్రాన్‌సాధారణంగా సుమారుగంటకు 150 కిలోమీటర్లకుపైబడిన వేగంతో బంతిని విసరుగుతున్న సంగతి తెలిసిందే.

# భారత్‌లోనే ఆపిల్ మాక్ బుక్స్ తయారీ !

**న్యూఢిల్లీ, జనవరి 2:** ప్రపంచ ప్రఖ్యాత ఐఫోన్ తయారీ చైనా నుంచి ఇండియాకు మారిన విషయం విదితమే. తమిళనాడు కేంద్రంగా ఉత్పత్తికి కసరత్తు జరుగుతున్న వేళ త్వరలోనే మరిన్ని ఆపిల్ ఉత్పత్తులు ఇండియాలో తయారయ్యేలా చూడాలని కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఐటి హార్డ్‌వేర్ కోసం ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం పరిధిని పెంచాలని కేంద్రం యోచిస్తోంది. గతంలో ఉన్న ప్రోత్సహకాలను రూ.7,380 కోట్ల నుంచి దాదాపు రూ.20వేల కోట్లకు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఆపిల్ తన మాక్ బుక్స్, ఐప్యాడ్ తయారీని భారత్ కేంద్రంగా నిర్వహించవచ్చని తెలుస్తోంది.' చైనా ప్లస్ వన్ స్ట్రాటజీ'ని దృష్టిలో పెట్టుకుని భారత్‌లో ఆపిల్ తన తయారీ పర్యావరణ వ్యవస్థను పెంచాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఫాక్స్‌కాన్, విస్ట్రాన్, పెగాట్రాన్ కంపెనీలు ప్రస్తుతం దేశంలో బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఆపిల్‌కు చెందిన మాక్ బుక్స్, ఐప్యాడ్ వంటి ఇతర ఉత్పత్తులను రెండవ దశలో దేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం పిఎల్ఐ పథకాన్ని మెరుగుపరచాలని కేంద్ర ఐటి



మంత్రిత్వ శాఖ ఇప్పటికే ప్రతిపాదనను పంపింది. 2021లో స్మార్ట్‌ఫోన్ల కోసం పిఎల్ఐ పథకాన్ని నాలుగేళ్ల కాలానికి తీసుకొచ్చిన విషయంవిదితమే. చైనా ఇండియాకు సరిహద్దువివాదాలు ఉన్నాయి. అయితే ఈ క్రమంలో పూర్తిగా ఆపిల్ ఉత్పత్తుల తయారీని ఇండియాకు మార్చడానికి ఇబ్బందులు ఉన్నాయి. ఎందుకంటే తయారీకి అవసరమైన విడిభాగాల కోసం కంపెనీ ఎక్కువగా చైనాపై ఆధారపడి ఉండడమే కారణం. దీనికి తోడు ఆపిల్ ఉత్పత్తుల విక్రయానికి చైనా పెద్ద మార్కెట్లలో ఒకటి కావడంతో టెక్ దిగ్గజానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. పైగా భారత్‌లో చైనా పెట్టుబడులను అనుమతించడం కోసం తనిఖీలను సులభతరం చేయాలని టెక్ కంపెనీలు నిరంతరం ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నాయి.

# నోట్ల రద్దు తర్వాత పెరిగిన నగదు చలామణి

**న్యూఢిల్లీ, జనవరి 2:** దేశంలో చలామణిలో ఉన్న నగదుపై పెద్దనోట్ల దర్దు ఎలాంటి స్పష్టమైన ప్రభావం చూపలేదని ఆర్‌బిఐ గణాంకాల ద్వారా తెలుస్తోంది. 2016, నవంబరు 8న కేంద్ర ప్రభుత్వం అప్పటి రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసిన విషయం విదితమే.




అప్పటి నుంచి డిసెంబరు 23, 2022 నాటికి చలామణిలో ఉన్న నగదు విలువ 83శాతం పెరగడం విశేషం. నోట్ల రద్దు సమయానికి ప్రజల వద్ద చలామణిలో ఉన్న నగదు విలువ రూ.17.7 లక్షల కోట్లు. రద్దు ప్రభావంతో 2017 జనవరి 6 నాటికి అది గణనీయంగా తగ్గి రూ.9 లక్షల కోట్లకు చేరింది. తిరిగి 2022 డిసెంబరు 22 నాటికి ఆ విలువ రూ.32.42 లక్షల కోట్లకు పెరిగింది. 2017 జనవరి 6 నాటితో పోలిస్తే 260 శాతం, 2016 నవంబరు 4తో పోలిస్తే చలామణిలో ఉన్న నగదు విలువ 83శాతం పెరిగింది. రద్దు వెంటనే 2017 జనవరి 6 నాటికి చలామణిలో ఉన్న నగదు విలువ రూ.8,99,700 కోట్ల మేర తగ్గింది. దీంతో బ్యాంకుల్లో ద్రవ్య లభ్యత, 'క్యాష్ రిజర్వ్ రేషియో' 9శాతానికి తగ్గించడం వల్ల వచ్చే నగదుకు సమానంగా పెరిగింది. ఇది రిజర్వ్ డ్యాంకు ద్రవ్య నిర్వహణ కార్యలాపాలకు సవాల్‌గా నిలిచింది. బ్యాంకింగ్ వ్యవస్థలో ఉన్న మిగులు వల్ల తలెత్తే ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడం కోసం ఆర్‌బిఐ రివర్స్ రెపో ఆక్షన్స్ వంటి ద్రవ్య సర్దుబాటు సదుపాయాలను అమలుచేసింది. 2016 నుంచి ఒక్క నోట్లు రద్దయిన ఆ సంవత్సరం తప్ప చలామణిలో ఉన్న నగదు విలువ యేటా పెరుగుతూనే ఉంది. 2016లో సిఐసి 20.18 శాతం తగ్గి రూ.13.10 లక్షల కోట్లకు చేరింది. 2017లో 37.67 శాతం పెరిగి రూ.18.03 లక్షల కోట్లుగా నమోదైంది. అది 2019 చివరి నాటికి రూ.24.20 లక్షల కోట్లకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సుప్రీం కోర్టు సోమవారం సమర్థించిన విషయం విదితమే. ఐదుగురు సభ్యుల ధర్మాసనం 4:1 మెజార్టీతో ఈ తీర్పును వెలువరించింది.

# వాణిజ్యం

## 13 నెలల గరిష్టానికి తయారీ రంగం

**న్యూఢిల్లీ, జనవరి 2:** డిసెంబరులో తయారీ రంగ కార్యకలాపాలు 13నెలల గరిష్టానికి చేరాయి. అధిక గిరాకీ, కొత్త వ్యాపారాల రాక అందుకు దోహదం చేసినట్లు ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా నెలవారీ నివేదికలో తెలిపింది. తయారీ కార్యకలాపాలను సూచించే పిఎంఐ సూచి గత నెలలో 57.8గా నమోదైంది. క్రితం నెల ఇది 55.7 శాతంగా ఉంది. గత రెండేళ్ల వ్యాపార కార్యకలాపాలు గణనీయంగా పుంజు కున్నాయని తెలిపింది. పిఎంఐ సూచి 50 కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగా, అంతకంటే తక్కువగా నమో దైతే క్షీణత కింత పరిగణిస్తారు. 2022ని ఆశాజన కంగా ప్రారంభించిన తయారీ రంగం ఏడాదంతా బల మైన ఫలితాలను కనబర్చింది. 2021 నవంబరు నుంచి ప్రారంభమైన తయారీ కార్యకలాపాల విస్తరణ సంవత్సరం పొడవునా కొనసాగించి అంతే బలంగా యేడాదిని ముగించింది అని ఎస్‌అండ్‌పి ప్రతినిధి తెలిపారు. డిసెంబరులోనూ తయారీరంగంలో ఉద్యోగ నియామకాలు పెరిగాయని పేర్కొన్నారు. ఉత్పత్తిని పెంచిన కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. గిరాకీ పుంజకోవడంతో విక్రయాలు కూడా పెరిగాయని తెలిపారు.

## 11వేల కోట్ల ఎఫ్‌పిఐ పెట్టుబడులు

**ముంబై, జనవరి 2:** మరోసారి అంతర్జాతీయంగా కరోనా ఆందోళనలు మొదలవడంతో విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు సానుకూలంగా మారుతున్నారు. దీంతో గతేడాది డిసెంబరు నెలలో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు రూ.11,119కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. ఇది వరుసగా రెండవనెల ఎఫ్‌పిఐల సానుకూల పెట్టుబడులు నమోదయ్యాయని గణాంకాలు పేర్కొన్నాయి. స్టాక్ మార్కెట్లు ఒత్తిడిలో ఉండడం, అంతర్జాతీయ మరోసారి కరోనా భయాలు ఉన్నప్పటికీ ఎఫ్‌పిఐలు భారీ మార్కెట్లపైవిశ్వాసాన్ని కొనసాగించారని మార్నింగ్ స్టార్ ఇండియా రీ సెర్చ్ మేనేజర్ హిమాన్షు శ్రీవాస్తవ అన్నారు. ఇదే సమయంలో భారత మార్కెట్లు జీవితకాల గరిష్టాలను తాకడంతో చాలా మంది ఇన్వెస్టరులన లాభాల స్వీకరణకు మొగ్గుచూపారని, దాని వల్ల పెట్టుబడులు తగ్గాయని హిమాన్షు అభిప్రాయపడ్డారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, 2022 యేడాది మొత్తం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ముడి చమురు ధరలు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల వడ్డీరేట్ల పెంపు వంటి పరిణామాల మధ్య ఎఫ్‌పిఐలు భారత ఈక్విటీ మార్కెట్లలో రూ.1.21 లక్షల కోట్ల విలువైన నిధులను వెనక్కి తీసుకెళ్లారు.

# కొత్త యేడాదిలో లాభాల బోణి

**ముంబై, జనవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు కొత్త సంవత్సరంలో తొలి ట్రేడింగ్ సెషన్‌ను లాభాలతో ముగించాయి.




ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు ఇంట్రాడేలో గరిష్టానికి చేరుకున్నాయి. మెటల్, మౌలిక రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు జిఎస్‌టి వసూళ్ల పెరగడం, 2022లో వాహనవిక్రయాలు రికార్డుస్థాయికి చేరడం, అదేవిధంగా పిఎంఐ 13 నెలల గరిష్టానికి చేరడం వంటి అంశాలు కూడా మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 327.05 పాయింట్లు పెరిగి 61,167.79 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 92.15 పాయింట్లు పెరిగి 18,197.45 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకం రూపాయి విలువ రూ.82.75 వద్ద స్థిరపడింది. టాటాస్టీల్, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టైటాన్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నెస్లే ఇండియా, హిందుస్థాన్‌యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా స్టీల్ షేర్లు సోమారం 5.73శాతం పెరిగి 119.10 రూపాయల వద్ద నిలిచింది. వార్షిక ప్రాతిపదికన 2022లో టాటా మోటార్స్ విక్రయాల్లో 10 శాతం వృద్ధి నమోదైంది. ఈ నేపథ్యంలో సంస్థ షేర్లు లాభపడ్డాయి.

# పెరిగిన యుపిఐ లావాదేవీలు!


**న్యూఢిల్లీ, జనవరి 2:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ)లావాదేవీలు గత నెల రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. 2022 యేడాదికి చివరి డిసెంబర్ నెలలో మొత్తం 782 కోట్ల లావాదేవీలు జరిగాయని, వాటి విలువ రూ.12.82 లక్షల కోట్లుగా ఉన్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఒక ప్రకటనలో వెల్లడించింది. అంతకుముందు నవంబర్ కంటే గత నెల లావాదేవీలు 7.12 శాతం, విలువపరంగా 7.73శాతం పెరిగాయని ఎన్‌పిసిఐ తెలిపింది. వార్షిక ప్రాతిపదికన లావాదేవీల సంఖ్యలో 71శాతం, విలువ 55శాతం పెరిగింది. గతరెండేళ్ల నుంచి యుపిఐ లావాదేవీలు గణనీయంగా పెరుగుతున్నాయి. కరోనా మహమ్మారి కారణంగా మధ్యలో కొన్ని నెలలు మినహాయిస్తే




ప్రతినెలా వృద్ధి నమోదవుతూనే ఉంది. 2022 కేలండర్ యేడాదిలో మొత్తం 7,400 కోట్ల యుపిఐ లావాదేవీలు జరగ్గా, వాటి విలువ రూ.125.94 లక్షల కోట్లని ఎన్‌పిసిఐ పేర్కొంది. అంతకుముందు 2021లో 3800 కోట్ల లావాదేవీలు నమోదవగా, విలువపరంగా రూ.71.54 లక్షల కోట్లు. అంటే ఒక యేడాది యుపిఐ లావాదేవీలు 90శాతానికిపైగా పెరిగాయి. విలువపరంగా 76శాతం పెరగడం విశేషం.

# ఝున్‌ఝున్‌వాలా షేర్లు రికార్డుల మోత

**ముంబై, జనవరి 2:** దివంగత ప్రఖ్యాత ఇన్వెస్టర్ల రాకేష్ ఝున్‌ఝున్‌వాలా షేర్లు ఆయన లేకున్నా సంచలనాలను సృష్టిస్తూనే ఉన్నాయి. గడచిన కొన్ని త్రైమాసికాలుగా దేశంలోని ప్రభుత్వ బ్యాంకులు మంచి లాభాలను ఆర్జించాయి దీంతో వాటా షేర్లు విలువ పెరిగి ఇన్వెస్టర్లకు సంపదను అందించాయి. ఈ క్రమంలోనే కెనరా బ్యాంకు కూడా మంచి రాబడులను అందించింది. 6 నెలలుగా 80శాతం పెరిగిన స్టాక్ సోమవారం సరికొత్త గరిష్టానికి చేరి దాదాపు 2శాతం పెరిగి రూ.340.40కి చేరింది. కెనరా బ్యాంకు షేర్లు దాదాపు 5యేళ్ల గరిష్టానికి చేరింది. ప్రస్తుతం బ్యాంకు



బ్యాంకు షేర్లు రానున్న కాలంలో రూ.380 వరకు పెరగవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. యేడాది కనిష్ట ధర రూ.171.75వద్ద ఉంది. కెనరా రూ.315 స్థాయి షేర్ల కొనుగోలుకు ఉత్తమమైనదని వారు అభిప్రాయపడుతున్నారు. స్టాక్ ధర రూ.370-380 స్థాయికి వెల్లడవచ్చని జిసిఎల్ సెక్యూరిటీస్‌కు చెందిన రవిసింఘాల్ తెలిపారు. ఇది మార్చి 2023 చివరి నాటికి ఇన్వెస్టర్లకు రెండంకెల రాబడిని అందించగలదని ఆయన అన్నారు. పైగా రూ.297ను స్టాప్ లాస్‌గా ఉంచుకోవాలని సూచించారు. జులై-సెప్టెంబరు 2022 త్రైమాసికానికి సంబంధించిన షేర్‌హోల్డింగ్ సరళి ప్రకారం, వెటరన్ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా కెనరా బ్యాంకులో 2,68,47,400 షేర్లు లేదా 1.48శాతం వాటాను కలిగి ఉన్నారు. అక్టోబరు-డిసెంబరు 2022 త్రైమాసికానికి సంబంధించి కెనరా బ్యాంకు షేర్ హోల్డింగ్ విధానం ఇంకా రాలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.